Vol. II
No. 2

5th February, 1975.
(Wednesday)
16 Magh, 1896 S. E.

ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

	Pages.
Oral Answers to Questions. ..	85
Short Notice Questions (Postponed)	
Announcement :	
re: Time for receipt of amendments to A. P. Commerial Crops (Special Assessment) Bill, 1975 ..	113
Business of the House. ..	113
Calling attention to matters of urgent public importance :	
re : Indiscriminate Levy of paddy on the ryots ..	115
re : Increased mosquito menace in the State (Postponed to 7-2-75) .	123
re: Abolition of Cotton Marketing Yard at Guntur ..	123
Papers laid on the Table :	
A.P. Land Reforms (Ceiling on Agricultural Holdings) Rules, 1974. ..	127
Amendment to A.P. Public Service Commission Regulations, 1963	128
Amendment to A.P. Hindu Marriages Registration Rules, 1955. ..	128
Report of the Commission of enquiry on Nagarjunasagar Right Canal (Perubhotlapalem Deep Cut Contract) ..	128
A.P. Land Revenue (Additional Wet Assessment) Rules, 1974 ..	132
A.P. Commercial Crops (Special Assessment) Rules, 1974.	132
Government Motion:	
re: Constitution of the Committee on Public Undertakings ..	132
Statutory Resolutions and the A. P. Land Revenue (Additional Wet Assessment) Bill, 1975. ..	133
Discussion—(Contd).	

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1976

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : Sri R. Dasaratharama Reddy

Deputy Speaker : Sri Syed Rahmat Ali

Panel of Chairmen:
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Sri M. Yellappa
4. Dr. (Mrs.) Fathimunnisa Begum

Secretary : Sri G. Ramachandra Naidu.

Assistant Secretaries:
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri Poornananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Eighth Day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 5th February, 1975.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker, Sri R. Dasaratharama Reddy, in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Declaration of Srikakulam, Warangal and Khammam Distiricts as disturbed areas

61—

* 4703 Q.-Sri C.V.K. Rao (Kakinada):—Will the Chief Minister be pleased to state:

(a) whether Government has declared the areas of Srikakulam, Warangal and Khammam districts as disturbed areas and police camps were set up there; and

(b) if so, for how long and the annual expenditure involved?

The Chief Minister (Sri J. Vengal Rao):—(a) Yes, Sir. The Government have declared certain areas of Srikakulam, Warangal, Khammam and Karimnagar Districts as disturbed areas and temporary police camps were set up wherever necessary.

(b) The duration of each camp at a particular place depended on the need for such camps with reference to the activities of Extremists in the area and differed from place to place. The annual average expenditure was Rs. 29,00,390/-

Sri C. V. K. Rao :—I consider this is a sheer waste of public fund. What is the purpose of the Government in creating such emergent situations with an objective of suppressing attitude ? It is a shame for the democratic Government prevailling in this Country. So, will the Chief Minister take steps to decamp all these police camps ?

---

* An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, తమకు తెలియనటువంటిది కాదు— చట్టబద్ధంగా, శాంతియుతంగా వారు ఏమి చేస్తున్నా ఫర్వాలేదు. కాని అడవుల్లో వుండి, రాత్రుల్లు బయలుదేరి ఆస్థులు దోపిడిచేసి, డికాయిటీ చేస్తూవుంటే ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుంది.

శ్రీ సి. వి. కె. రావు :—అడవులలో వుండి చేస్తున్నారు అంటున్నారు; అయితే పట్టణాలలో వుండి ప్రజలను దోచుకుంటూ యిష్టం వచ్చినంతగా సంపదను పోగుచేసుకుంటూ వున్న వారిని రక్షింపడాని యీ విధంగా చేస్తున్నారా?

శ్రీ జె. వెంగళరావు :—అదేమీ కాదు.

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట) :—నేను కల్లోలిత ప్రాంతం నుంచి వచ్చిన వాడిని, ప్రత్యక్షంగా అక్కడి అనుభవాలు తెలిసిన వాడిని. '69 లో దీనిని ప్రొమల్‌గేట్ చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు అక్కడ జరిగిన సంఘటనలు ఎన్ని? అక్కడికంటే అనేకరెట్లు ఎక్కువగా కడప జిల్లాలో జరుగుతున్నవి. దానిని కల్లోలిత ప్రాంతంగా యీ ప్రభుత్వం ప్రకటించలేదు. అక్కడ జరుగుతున్నాయని చెబుతున్న వాటిని అదుపులో పెట్టడానికి యిప్పుడువున్న చట్టాలు సరిపోవా? వీటిని కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించడం అనవసరం కాదా?

రెండవది—యీ కల్లోలిత ప్రాంతాలలో నివసిస్తున్న సామాన్య ప్రజలను అందరినీ కూడా విపరీతమైన చిత్రహింసలకు, అనేక నిర్బంధాలకు గురిచేయడం నిజం కాదా? కనీసం ఒక ఊరి నుంచి మరొక వూరుకు పోవాలంటే కూడా అక్కడి పోలీసుపటేల్, యితర గ్రామాధికారుల నుంచి చీటీ వుంటేనె తప్ప వెళ్లడానికి వీలులేని పరిస్థితి ఎందుకు కల్పించబడింది? పైగా ఎవరినిబడితే వారిని ఉత్తినే కాల్చివేసి ఎన్‌కౌంటర్‌లో చచ్చిపోయారని ప్రకటన చేస్తున్నారు. విచక్షణారహితంగా క్యాంప్స్‌లో పెట్టి కాల్చి వేస్తున్నారు. ఇవన్నీ వుపసంహరించుకుంటారా, లేదా?

శ్రీ జె. వెంగళరావు :—ఓంకార్ గారు వచ్చినట్లుగానే నేను కూడా కల్లోలిత ప్రాంతం నుంచి వచ్చిన వాడినే.

శ్రీ సి. వి. కె. రావు :-ఇప్పుడు కూడా కల్లోలిత ప్రాంతంలోనే వున్నారు.

శ్రీ జె. వెంగళరావు :—కల్లోలం చేసే వారిని అణచడానికి వున్నాను. తరువాత, కడప జిల్లాకు, ఇప్పుడు వారు చెప్పిన కల్లోలిత ప్రాంతాలకు సంబంధం లేదు. ఇక్కడ నక్సలైట్ యాక్టివిటీవుంది. ప్రజలకు రక్షణ యివ్వడానికి ప్రభుత్వం యీ చర్యలు తీసుకుంటున్నది.

శ్రీ యం. ఓంకార్ :—కడప జిల్లాలో భూస్వాములు చేస్తున్నారు కాబట్టి అక్కడ ప్రకటించడం లేదన్నమాట.

శ్రీ ఎ. శ్రీరాములు (పలూరు) :— సర్, వారు అణిచి వేయడం అన్నదానికి నేను అబ్జక్టు చేస్తున్నాను. అణచివేయడమని వారనడం చాలా ప్రొవొకేటివ్‌గా వున్నది.

శ్రీ జె. వెంగళరావు :—అణచివేయడం కాకపోతే అదుపులో పెట్టడం అనుకోండి.

శ్రీ ఎ. శ్రీరాములు :—మనం యీ హౌస్‌లో మాట్లాడే పద్ధతి సంస్కారవంతంగా వుండాలి అణచివేయడం అంటే సప్రెస్ చేయడమన్నమాట అథారిటీతో. అదుపులో పెట్టడమంటే కంట్రోల్ చేయడమన్నమాట. అణచివేస్తామంటే అప్పుడది డెమొక్రటిక్ గవర్నమెంటు కాదు, ఆటోక్రటిక్ గవర్నమెంటు అవుతుంది.

శ్రీ జె. వెంగళరావు :—అట్లా ఏమీ కాదు.

Sri A. Sreeramulu :—He is now for suppression of the peoples rights.

Sri J. Vengal Rao :—Not people's rights.

Sri A: Sreeramulu :— I want to know what exactly is this distrurbance ? When this started ? How long this will continue ? What is the provision under which these areas were declared as disturbed areas ?

Sri J. Vengala Rao :— There is an Act of 1948. i. e., The Suppression of Disturbances Act, 1948. దాని క్రింద యాక్షన్ తీసుకోవడం జరుగుతున్నది.

Sri A. Sreeramulu :—I did not have the full answer. What is the nature of disturbance ? When did this start ? What is the provision ? How long it is likely to continue ? He has answered about the provision.

శ్రీ జె. వెంగళరావు :—ఆర్మ్స్ తీసుకుని రాత్రిపూట దోపిడీ చేసి, అమాయకులను చంపి, ప్రజలలో భీతావహాన్ని కలగజేయడాన్ని ఆపడానికి యీ చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—1969 నుంచి ఇది అమల్లో పెట్టారు. ఇప్పుడు ఉద్యమం ఏ పరిస్థితులలో వున్నదో ముఖ్యమంత్రిగారికి తెలుసు. ఆ ఏరియాస్‌లో పోలీసు కాంప్స్ పెట్టి, వారిని పట్టించమని ప్రజలను బాధపెడితే పట్టించకపోతే వీరితో బాధ, పట్టిస్తే వారితో బాధ అని వీరి మధ్య జనం నలిగిపోతున్నారు. వారు తన్నడం మొదలుపెడితే, తప్పనిసరై, ఇన్‌విటబుల్ అయి, వారి ప్రాణాలు పోలీసులనుంచి తప్పించుకోవడానికి అడవుల్లోకి పోతున్న విషయం కూడా వుంది. అలాగే లంచాలు తినడానికి పోలీసు కాంప్స్ ఉపయోగపడుతున్నాయి. ఇవన్నీ గమనించి, ఇప్పటికైనా యీ పరిస్థితిని సరిచేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :— ఇదేమీ సంతోషం కాదు. గవర్నమెంటు గత్యంతరం లేక చేస్తున్నది. ఎందుకంటే అక్కడ ప్రజానీకం ప్రశాంతంగా బ్రతకడానికి అవకాశం లేదు. ఎవరో నలుగురైదుగురు ఆయుధాలు చేతబుచ్చుకొని ఐడియాలజీ కూడ మరచిపోయి డబ్బులు వసూలు చేసుకోవడానికి పబ్లిక్‌ను థ్రెటెన్ చేసి, ధనవంతుల దగ్గర, ఫారెస్టు కాంట్రాక్టర్సు దగ్గర డబ్బు తీసుకుని పేదవారిని, అమాయకులను చంపుతున్నారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) :—అధ్యక్షా, 46లో ఈ సప్రెషన్ యాక్టు చేసినప్పుడు సిట్యుయేషన్ ఎట్లా వుండెనో ఇప్పుడు మాత్రం ఎక్కడా అటువంటి సిట్యుయేషన్ లేదు. మన ఆంధ్ర ప్రదేశ్‌లో అటువంటి సిట్యుయేషన్ ఇప్పుడు ఎక్కడా లేనేలేదు. ఇంకొంటి-వారు అరణ్య ప్రాంతంలో చేస్తున్నారు-అన్నారు. ఇంజనీరింగు కాలేజీలో రోజూ పోలీసు ప్రొటెక్షన్ కావాలి. ఇంజనీరింగు కాలేజీలో కూడా పోలీసు రాజ్యం చేసిపారేశారు. అలాగే కడపలో జరిగిన మర్డర్సు-లిస్టు చూస్తే-ఖమ్మంలో అన్ని జరగలేదు, వరంగల్లులో లేదు, కాబట్టి అవి కల్లోలిత ప్రాంతాలుగా డిక్లేర్ చేయవలసిన అవసరంలేదు. కావలసిన డబ్బు పోలీసు వారికి యిస్తున్నారు ఆ డబ్బు కాజెయ్యడానికి కల్లోలిత ప్రాంతంగా వుంచవలసిన అవసరమున్నదని వీరికి వారు రిపోర్టు పంపించడం జరుగుతున్నది. అందువలన, ఇది సరియైన పద్ధతి కాదు......

శ్రీ జె. వెంగళరావు :— రెండు, మూడు ప్రశ్నలు వేశారు. ఇంజనీరింగు కాలేజి అన్నారు. ఇంజనీరింగు కాలేజీలో ప్రిన్సిపాల్‌ను లెక్చరర్సు తలకాయ పగలగొట్టారు, నక్సలైట్ యాక్టివిటీ చేస్తున్నారు ; ఆ ప్రిన్సిపాల్ రిపోర్టు చేస్తేనే ప్రిన్సిపాల్ కొరకే అక్కడికి పంపించడం జరిగింది. గవర్నమెంటు యిందులో చేసినదేమీ లేదు. ఇంక, కడప జిల్లాకు, దీనికి ఏమీ సంబంధంలేదు. అవి ఫాక్షనల్ మర్డర్సు, తమకు తెలుసు, అందుకనే రాష్ట్రమంతటా యిది అమలుజరపలేదు. రాష్ట్రంలో యీ యాక్టివిటీ జరుగుతున్న ప్రాంతాలలో తప్ప ఎక్కడా యిది పెట్టలేదు. ఎక్కడయితే యీ పరిస్థితులు వున్నవో అక్కడ పెట్టారు. శ్రీకాకుళం జిల్లాలలో, తమకు తెలియనిదికాదు, అక్కడ కొన్ని వందలమందిని చంపారు, శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చిన పెద్దలకు అక్కడ జరిగినదేమిటో తెలుసు, ఇప్పుడు యీ చర్యలు తీసుకున్న తరువాత ప్రశాంతి వాతావరణం వచ్చింది. వరంగల్లు, ఖమ్మం ఫారెస్టు ఏరియాస్‌లోకూడ ప్రశాంత వాతావరణం వస్తున్నదని మనవిజేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—నేను చెప్పేదేమంటే-యీ పోలీసు క్యాంపుస్, అసలు వీరి పర్‌ఫార్‌మెన్స్ రెవ్యూ చేస్తే ఫారెస్టు బోర్డరు దాటి లోపలకు పోవడం లేదు. బయటవున్న జనాన్ని కోళ్ళు తెమ్మని, అది తెమ్మని యిది తెమ్మని చాలా అవస్థ పెడుతున్నారు. రెవ్యూ చేసి ఆ రకంగా జరుగుతుంటే విత్‌డ్రా చేసుకుంటారా ?

శ్రీ జె. వెంగళరావు :—శ్రీకృష్ణగారు చెప్పింది ఆలోచిస్తాను. అందరికీ కూడా నేను రిక్వెస్టు చేస్తున్నాను-ఇటువంటి పనులు చేయవద్దు, శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తించమని. తమకందరికీ కూడా ఆ మాట చెప్పవలసిందిగా రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మా పత్రికలు చూస్తే తెలుస్తుంది, మేము చెబుతూనే వున్నాం.

శ్రీ మహమ్మద్ రజబలి (ఖమ్మం) :—సుమారు ఆరేడు సంవత్సరాలైంది. ఈ ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకుని కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించిన విషయం

అందరికి తెలిసినదే. అయితే మొత్తం ఉద్యమంకూడా నిర్వీర్యమైపోయింది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా, ఖమ్మం జిల్లాలో వున్న ఏడు తాలూకాలలో, అయిదు తాలూకాలు కల్లోలిత ప్రాంతంగా వున్నమాట యదార్థం. తరువాత, ఖమ్మంలోకూడ ఒక పార్ట్ కల్లోలిత ప్రాంతంలో కలిపేశారు. ఇప్పుడు యిది నిర్వీర్యమైపోయిన విషయం ముఖ్యమంత్రిగారికి తెలుసు. ఆ సాకుతో పైశాచిక చర్యలు చేస్తున్నారు. అందువలన, యిప్పుడు అక్కడ వాటిని ఉపసంహరించుకోవడంలో తప్పేమిటి? కావాలని యింకా అక్కడ అట్టేపెట్టవలసిన అవసరం లేదు. దానిగురించి ఏమైనా చెబితే మంచిదని అడుగుతున్నాను.

కోయలనూ, పేదవారిని—ఎవరిని రక్షించాలనుకంటున్నామో వారిని తోళ్ళూడగొట్టి, వసూళ్ళు చేయడం జరుగుతున్నది. కోళ్ళు, కుక్కలు—దోచుకొని తింటున్నారు వారు. వీరికి లాభాలున్నాయి అందులో. కల్లోలిత ప్రాంతమని—ఎక్స్‌టెండు చేయము అని—దానిమీద ఆధారపడవలసిన అవసరం ఏమి వచ్చింది? 8-40 a.m.

శ్రీ జె. వెంగళరావు :—ఉద్యమం నిర్వీర్యం అయినమాట నిజం. ప్రభుత్వపరంగా, స్ట్రాంగ్‌గా యాక్షను తీసుకోవడంవల్ల నిర్వీర్యం అయింది. శ్రీకృష్ణగారు చెప్పినట్లు దీనిని రెవ్యూచేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుంది. పోలీసులు ఏమైనా చేస్తే ప్రభుత్వ దృష్టికి వస్తే తప్పకుండా చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం-2) :—ప్రభుత్వం కల్లోలిత ప్రాంతంగా ప్రకటించి—కల్లోలాలు తీసుకువస్తున్న వారిని పట్టుకోవడంలేదు. అమాయక ప్రజలను పిలిచి దోపిడీ చేయడం, చిత్రహింసలు చేయడమే కాదు, మానభంగాలుకూడా చేస్తున్నారు. ముఖ్యమంత్రి వెంగళరావుగారికి తెలుసు, వారికి సి. ఐ. డి. రిపోర్ట్సు వస్తుంటాయి. 5-6 మంది సాయుధులు అల్లకల్లోలాలు చేస్తున్నారు అంటున్నారు. అయితే యిన్ని సంవత్సరాలనుంచీ వారిని పట్టుకోలేని ప్రభుత్వ సాయుధ దళాలు ఎందుకూ పనికిరానివని ముఖ్యమంత్రిగారు అంగీకరిస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—ఇది విశాఖపట్టణం జిల్లాలో మొదలు అయింది. ఇప్పుడక్కడ ప్రశాంతమైన పరిస్థితి వున్నది అంతా సర్దుబాటయింది. విశాఖపట్టణం జిల్లాలో సాయుధ దళాలను పెట్టలేదు. ఇప్పుడు యింకా కొద్దిమంది మిగిలారు, ప్రభుత్వం వారినికూడా పట్టుకొని దేశంలో—రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితులు తేవాలని ప్రయత్నం చేస్తున్నది. శ్రీకృష్ణగారు చెప్పినట్లుగా ఎక్కడెక్కడ వీరిని తీసేయడానికి వీలయితే అక్కడక్కడ తీసేయడానికి నేనుకూడ ఆలోచిస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—కల్లోలిత ప్రాంతాలుగా పరిగణింపబడినచోట్ల ఆ కోయల ఆర్థిక పరిస్థితి బాగుచేయడానికి, వారి ఎక్స్‌ప్లాయిటేషను తగ్గించాలనీ ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలు చేపట్టింది. దానిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఆ ప్రాంతాలలో ఆర్థికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి రావడానికి ప్రభుత్వం డబ్బు ఖర్చుచేసిందా? ఆ ఖర్చు సక్రమంగా జరుగుతోందా? వారు యితరుల సపోర్టు తీసుకొని—ఇంజనీర్సునూ వారినీ బెదిరించి రోడ్సు వేయడంలో లంచాలు తీసుకోవడం, నక్సలైట్లను చూపించు అని కోరడం—ఆ కార్యక్రమం ఎంతవరకు నెరవేరింది? పోలీసువారంతాకూడా కోయల కోళ్లు

ఎత్తుకుపోతున్నారు. కంప్లయింటు వస్తే నేను ఎస్. పి. కి కూడా చెప్పాను. కోయలను వీరు ఆర్థికంగా—బాగా దోచుకొంటున్నారు. అటువంటి ఘటనలు ప్రభుత్వదృష్టికి వచ్చినప్పుడు యాక్షను తీసుకొంటున్నారా ?

శ్రీ జె. వెంగళరావు :—ఇందులో రెండు భాగాలున్నాయి. అమాయకులైన కోయలను చూచి ఎక్స్‌ప్లాయిటర్సుగా తయారైనవారు డబ్బు సంపాదించు కొంటున్నారు. వారిని అణచడానికి పోలీసులు తప్ప-దా ప్రభుత్వంలో బాధపడే అమాయకులకు ఎమిలియొరేటివ్ మెజర్సు ప్రారంభించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడం, వారికి జ్ఞానోదయం కలిగించడం చేసినట్లయితే ఎక్స్‌ప్లాయిట్ చేసేవారికి అవకాశం ఉండదని ప్రయత్నం చేస్తున్నాము. శ్రీకాకుళం జిల్లాలో నక్సలైటు ఉద్యమం వున్న ప్రాంతాలను నేను స్వయంగా చూచి కేంద్ర ప్రభుత్వం ద్వారా అక్కడ ట్రయిబల్ డెవలప్‌మెంటు బ్లాకు తీసుకవచ్చి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మంచి కార్యక్రమాలు—ఆశ్రమ పాఠశాలలు పెట్టించి, వారి పిల్లలకు చదువులు చెప్పించి, వారికి భూములిచ్చి సౌకర్యాలు చేస్తున్నాము. గవర్నరుగారి ప్రసంగంపై జరిగిన చర్చకు సమాధానం యిచ్చేటప్పుడు కూడా నేను చెప్పాను. నాలుగు డెవలప్‌మెంటు బ్లాకులకు కేంద్ర ప్రభుత్వంనుంచి శాంక్షను తెప్పించాము. వాటిని విశాఖపట్టణం, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాదులలో పెట్టి ట్రయిబల్సు కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని సౌకర్యాలు కలుగచేసి, మాటలుచెప్పి మోసగించేవారినుంచి బయటకు తీసుకురావాలనే కార్యక్రమం చేస్తున్నాము. ఇందులో ప్రభుత్వం చాలా విజయవంతమైంది. ఇప్పుడు ఏ ట్రైబు కూడా అటువంటి వారివెంట వెళ్ళడం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు-2) :—దరిద్రులను బాగుచేసే ప్రయత్నం చేస్తున్నాము అన్నారు. ఫారెస్టు పరియాలలోని కాంట్రాక్టర్సు, అక్కడి ప్రజల దారిద్ర్యాన్ని అవకాశంగా తీసుకొని, వారిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. అసలు వారికి వ్యతిరేకంగా యీ ఉద్యమం ప్రారంభమైంది. ఫారెస్టు కాంట్రాక్టర్సుమీద ప్రభుత్వం చర్య తీసుకొంటున్నట్లు కనిపించడం లేదు. ప్రభుత్వానికి ఈ విషయంలో వినతిపత్రాలు కూడా వచ్చాయి. కల్లోలిత ప్రాంతంలో తీసుకొనే చర్యలు ఒక్క నక్సలైట్లకే వర్తిస్తాయా లేక ఫారెస్టు కాంట్రాక్టర్సుకు కూడా వర్తిస్తాయా ?

శ్రీ జె. వెంగళరావు :—ఫారెస్టు కాంట్రాక్టర్సు కూడా యిది సాకుగా తీసుకొని నక్సలైట్లకు డబ్బు యిచ్చి రిజర్వు ఫారెస్టులు కొట్టుకుపోతున్నారు. ఇకముందు ప్రభుత్వ డిపార్టుమెంటువారే ఫెల్లింగ్ చేయాలి కానీ, కూపులను అతను చేయడానికి వీలులేదని ఆర్డరు వేశాము, మూడు జిల్లాలతో ముందు ప్రారంభిస్తున్నాము. అన్ని జిల్లాలలో కూడా డిపార్టుమెంటువారే ఫెల్లింగ్ చేయాలి తప్ప కాంట్రాక్టర్సు యివ్వడానికి వీలులేదని ప్రభుత్వ ఉద్దేశం.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (గూడూరు) :— పోలీసు ఎన్‌కౌంటరులో యీ నక్సలైట్లు చనిపోతున్నట్లుగా పత్రికలలో చదువుతున్నాము. వారిని పట్టుకొని న్యాయస్థానాలకు తీసుకువచ్చి, శిక్షలు విధిస్తే బాగుంటుందని కానీ పోలీసు ఎన్‌కౌంటరు అనే సాకుతో మనుషులను చంపేయడం ప్రజాస్వామిక ప్రభుత్వం చేయవలసిన పని కాదుకదా. ఇంకా కొద్దిమందే వున్నారు, వారిని కూడా పట్టి

కొనేవరకూ యిది వుంటుంది అంటే ఆ కొద్దిమంది హతమార్చబడడానికి వున్నారా లేక పట్టుబడడానికా ?

శ్రీ జె. వెంగళరావు :—పట్టుబడితే పట్టుకొంటారు...

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—దొరకకపోతే కాల్చేస్తారన్నమాటేనా?

శ్రీ జె.వెంగళరావు :—కొన్ని వేలమంది పట్టుబడినవారు కూడా ఉన్నారు. వారందరిమీదా కేసులు పెట్టాము, ఎవ్వరినీ ఏమీ చేయలేదు. కానీ వారే పోలీసుల మీద ఫైరింగ్ మొదలుపెట్టినప్పుడు ఎన్‌కౌంటరులో చనిపోతే చనిపోతారు తప్ప ప్రత్యేకం చంపేయడానికి ప్రభుత్వానికే కాదు. ఎవరికీ అధికారం లేదు. ఆ పని మేము చేయడం లేదు.

శ్రీ ఎం ఓంకార్ :—నక్సలైట్లు, ఎక్స్‌ట్రిమిస్టులు అనబడేవారు చంపినది ఎంతమందిని ? తరువాత పోలీసువారు చంపినది ఎంతమందిని ? మాకు ఆ లిస్టు యిస్తారా ? ప్రతిసారీ ముఖ్యమంత్రిగారు వారిని పట్టించండి, వీరిని పట్టించండి, మీరు సలహా యివ్వండి అని మాకు చెప్పే బదులు ప్రభుత్వంవారే మేము జనరల్ ఏమ్నెస్టీ ప్రకటిస్తున్నాము. మీ చర్యలు మానుకోండి అని ఎందుకు చెప్పకూడదు ?

శ్రీ జె. వెంగళరావు :—ఎంతమంది చనిపోయారు అనేదానికి నాలుగు పండ్లనుంచీ లెక్క కావాలి. వారు కావాలంటే టేబిల్‌మీద పెడతాను. వారంతా సరెండర్ అవుతారని వారి తరఫున హామీ యిస్తే అప్పుడు మేము ఆలోచిస్తాము.

Sri C.V.K. Rao :– Now. I request the Chief Minister to see that this Government will be a civilised Government.

Mr. Speaker :—Don't make any request. You please put the question.

Sri C.V.K. Rao :—I demand that the Chief Minister has got to see that this State has got a civilised Government and not a brutal Government. He says that 4 to 5 fellows are responsible. If 4 to 5 fellows are responsible what is it that they are responsible? Who are they? Is the Government such an incompetent Government, bankrupt Government, not able to catch hold of them and then declare 4 areas as disturbed areas and why should they oppress and suppress the innocent people. Therefore, I want that the Chief Minister should not possess that kind of police psychology and get away from it.

శ్రీ జె. వెంగళరావు :—సివిలైజ్డుగానే ఉన్నాము. కానీ ఇండ్లు తగలబెట్టే వారిని ఏమి చేస్తాము ? ఇండ్లు కట్టాలంటే కొన్ని వేల మంది కావాలి కానీ ఇండ్లు తగలబెట్టడానికి ఒక్కరే సరిపోతారు. ఆ ఒక్కరి కోసమే మనం జాగ్రత్తగా ఉండాలి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—నక్సలైటు పార్టీ నాయకులు, అన్ని గ్రూపులకు 8-50 a.m.
సంబంధించిన వారు బైటకు వచ్చి కేసులు డిఫెండ్ చేసుకుంటున్నారు. అంటే లీగల్ పద్ధతులలోనికి వస్తున్నారన్నమాట. ప్రభుత్వం ఇంకా కాంపులు పెట్టడం వల్ల కనబడితే కాలుస్తారనే భయంతో ఉంటున్నారు. అటువంటిది లేకుండా

ప్రభుత్వమే యామ్నెస్టీ ప్రకటిస్తే తప్పనిసరిగా బైటకు వచ్చి రిహాబిలిటేట్ అవడానికి వీలుంటుంది. అటువంటిది చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :— అటువంటి అవకాశం ఉంటే తప్పకుండా ఆలోచిస్తారు. పోలీసులను పెట్టి అడవులు ఖర్చు చేయిడం ఎవరికి సంతోషకరమైనది కాదు.

Sri P. Jaipal Reddy .—It is said that this menace is extended in Kurnool District also. Has the Government taken note of it ? If so what are the steps taken.

శ్రీ జె. వెంగళరావు :—ప్రభుత్వం వద్ద ఏమీ లేదు. గౌరవ సభ్యులు ఎక్కడెక్కడ అట్లా ఉన్నదో వ్రాస్తే చర్య తీసుకుంటాను.

శ్రీ ఎస్. పాపిరెడ్డి (కనిగిరి) :— పోలీసు ఎన్‌కౌంటర్సులో నక్సలైట్లు చచ్చిపోయారు అంటున్నారు. ఎన్‌కౌంటరు జరిగినప్పుడు రెండు పక్షాల వారు కాల్పులు జరుపుతారు కదా. పోలీసులలో ఎవరైనా గాయపడినట్లు కాని చచ్చిపోయినట్లు కాని రిపోర్టు ఉందా ?

శ్రీ జె. వెంగళరావు :—ఉంది. ఒకరిద్దరు పోలీసులు చచ్చిపోయారు. ఒకరు శ్రీకాకుళంలోను ఒకరు మహాదేవ పట్నంలోను చనిపోయారు. మన నక్సలైట్లు పోలీసులను చంపే కెపాసిటీ ఉన్నవారు కాదు. నిద్రపోయే వారిని మాత్రం చంపే కెపాసిటీ వున్నవారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఆ పోలీసులు ఇద్దరు ఏ జబ్బుతో చచ్చిపోయారు ?

(No Answer)

HIGH-HANDED BEHAVIOUR OF PUBLIC SERVANTS IN CUDDAPAH

62—

* 4557 Q.—Sri V. Srikrishna:—Will the Chief Minister be pleased to state :

(a) whether any representation date 19-4-1974 was received by the Collector, Cuddapah from Sri Kokatam Venkata Reddy of Kopparti Village, Cuddapah district against the Inspector of Police Cuddapah (Urban) and Munsiff Magistrate about the high-handed behaviour of the two public servants on 1-4-1974; and

(b) if so, whether any enquiry was conducted and the results of the same?

Sri J. Vengal Rao:—(a) Yes Sir.

(b) An enquiry into the allegations contained in the petition was conducted by the Deputy Superintendent of Police, Cuddapah and the allegations were not held proved.

PERMISSION FOR DOUBLE RIDING ON BICYCLE IN ALL THE TOWNS IN THE STATE

63—

* 5271 Q.—Sri M. Nagi Reddy (put by Sri V. Sri Krishna):—Will the Chief Minister be pleased to state:

(a) whether the Government have issued orders that two persons should be allowed to ride on a single bicycle in twin cities considering that it is the common mans means of transport;

(b) if so, whether there is any proposal with the Government o apply this order to other cities also in our state;

(c) if so, when the orders will be issued; and

(d) if not, the reasons therefor ?

Sri J. Vengal Rao:-Yes,Sir. Orders were issued that Prosecutions of persons by Police for double riding on bicycles may be suspended with effect from 22-8-1974. This exemption applies to the entire State and not merely to twin cities.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ముఖ్య మంత్రిగారు తమ సమాధానంలో కేసులు ఉపసంహరించుకోవాలని ఉత్తరువు వేసినట్లు చెప్పారు. ఇకముందుకూడా ఇటువంటి వారిపై కేసులు పెట్టకుండా ఉండాలి. ఈ సభలో క్రితంసారి ముఖ్య మంత్రిగారు చెప్పారు. సైకిళ్ళకు లైట్లు లేకుండా వెళ్ళనిచ్చే విషయమైకూడా ఆలోచిస్తామని చెప్పారు. లైట్లు లేకుండా సైకిళ్ళపై వెళ్ళే వారిని పోలీసులు హింస పెడుతున్నారు. ఆ విషయం ఆలోచించారా ?

శ్రీ జె. వెంగళరావు :—ఉన్న కేసులు ఉపసంహరించుకోడమే కాదు. ఇకముందుకూడా పెట్టరు. అన్ని మునిసిపల్ ఏరియాలలోను జంట నగరాలలోను కూడా అటువంటి కేసులు పెట్టరు. లైట్లు లేకుండా ప్రయాణంచేసే విషయం పరిశీలనలో ఉంది. తీసివేస్తే రాత్రి పూట యాక్సిడెంట్స్ వచ్చే అవకాశం ఉందేమో అని ఆలోచనలో ఉంది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—లైట్లు లేనందువల్ల ఎక్కడా యాక్సిడెంట్లు జరగలేదు.

శ్రీ సి. వి. కె. రావు :—డబుల్ రైడింగ్ అంటే మాన్ అండ్ వుమన్ కూడా వస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—మాన్ అండ్ ఎనిమల్, మాన్ అండ్ మాన్, మాన్ అండ్ వుమన్—అన్నీ వస్తాయి.

శ్రీ సి. పీటర్ పాల్ (ప్రత్తిపాడు) :— చాలా మంది పోలీసులే లైట్లు లేకుండా సైకిలుమీద పోతూంటారు. అటువంటివి జరుగకుండా పోలీసులకు ఆర్డర్లు ఇస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—అందరికి తీసివేయాలని కదా ఆలోచన. సాధ్యమైనంత తొందరగానే ఆలోచిస్తాం. అందరూ ఆత్రపడుతూంటే తొలగించడానికి అభ్యంతరం ఏమి ఉంటుంది ?

*Sri Syed Hasan :—In addition to this, minor offences such as line crossing of cyclists' may be done away with.

Sri J. Vengala Rao :—All these are under consideration.

శ్రీ వంకా సత్యనారాయణ :— ముఖ్యమంత్రిగారు కన్సిడర్ చేస్తున్నాం అంటున్నారు. ఏ కన్సిడరేషన్ అక్కరలేకుండా చెప్పగలిగింది ఒకటి ఉంది. వెన్నెలలో లైటు ఎందుకు? వెన్నెల సమయంలోనైనా లైట్లు లేకుండా వెళ్లే సైకిళ్ళను పట్టుకోవద్దని చెప్పవచ్చును కదా.

శ్రీ జె. వెంగళరావు :— మొత్తం తీసివేయడానికే ఆలోచిస్తున్నాం.

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) : – వీధులలో లైట్లు వేయరు. ప్రజలు ఏమి చేయాలి? కార్ల లైట్లలో నడవాలి సైకిళ్ళకు లైట్లు పెట్టాలంటే కిరసనాయిలు దొరకదు. ప్రతి సమావేశంలోను వస్తున్న విషయం. పైగా పోలీసు వారు ఒక టార్గెటు పెట్టుకుని కేసులు పట్టుకుంటారు. పోలీసువాడు చీకటిలో నిలబడతాడు. ఎవరైనా వస్తుంటే పట్టుకుంటాడు. ఒక రసీదుపైన రూ. 2 లు వ్రాస్తాడు. కోర్టుకు తీసుకుపోతాను అంటాడు. ఇటువంటివి లేకుండా ఉత్తరువు ఇస్తారా?

శ్రీ జె. వెంగళరావు :— గత సమావేశంలో చెప్పారు. డబుల్ రైడింగ్‌కు అనుమతి ఇచ్చాం. ఇంతమంది చెబుతుంటే ఈ విషయం కూడా తప్పక ఆలోచిస్తాం.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :— ఇన్ని కేసులు తప్పకుండా పెట్టాలనే నిబంధన తీసివేస్తారా? లేకపోతే ఏవో కేసులు కొన్ని పట్టుకుని వారు ఫైలు చేయవలసి వస్తున్నది

శ్రీ జె. వెంగళరావు :— అసలే తీసివేస్తే ఇన్ని కేసులు పెట్టాలనే నిబంధన కూడా ఉండదు.

*Sri Syed Hasan (Charminar) :—Will it be considered before the close of this Session?

Sri J. Vengala Rao :—As soon as possible.

శ్రీ సి. పీటర్‌పాల్ :— ఎక్కువ ట్రాఫిక్ ఉన్నప్పుడు పోలీసులు సరిగా సిగ్నల్స్ ఇవ్వలేకపోతున్నారు. వారికి ఏదైనా శిక్షణ ఇప్పిస్తారా?

(జవాబు లేదు)

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (గురజాల) :— ప్రతి విషయంపై అప్పటికప్పుడు నిర్ణయం తీసుకునే ముఖ్యమంత్రిగారు ఇంత చిన్న విషయమై ఇంత కాలం ఆలోచన ఎందుకు?

శ్రీ జె. వెంగళరావు :— తొందర ఎందుకు? ఆలోచించి ఎప్పుడో ఎనౌన్స్ చేస్తాం.

INTERNATIONAL CROPS RESEARCH INSTITUTE AT PATANCHERU

64—

* 4897 Q.—Sri D. Krishna Reddy (put by Sri N. Srinivasulu Reddy) :—Will the Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that International Crops Research Institute has been set up at Patancheru, Hyderabad;

(b) if so, the number of employees in all categories in that institute; and

(c) the number of employees belonging to the Andhra Pradesh and other States category-wise in that Institute?

The Minister for Roads and Buildings (Sri Ch. Venkata Rao) deputized for the Minister for Agriculture) :—(a) Yes, Sir.

(b) The Institute is purely a research organisation and it employes research staff and support staff according to special needs which vary from time to time in accordance with the charter of the organisation.

(c) There are only two categories of staff, international Reserach staff and support staff. The recruitment for the International staff is on world wide basis including India depending on the merits of the Scientist. So far as the support staff is concerned, at present, all of it is Indian and most of it from Andhra Pradesh.

Sri A. Sriramulu :—Sir, is there any change regarding portfolios?

Mr. Speaker :—This is with the permission of the Chair,

Sri C. V. K. Rao ;—The Chief Minister took Mrs Indira Gandhi Prime Minister to Patancheru where crops and poultry are in existence. He would have advised her to go to Bihar.

Mr. Speaker :—I could not follow the question.

Sri C. V. K. Rao :—Does the Minister know English or....

శ్రీ జె. వెంగళరావు :—ప్రశ్న ఒకటి, వారు అడిగింది మరొకటి.

శ్రీ పి రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :—సెలక్షన్ కమిటీలో మన రాష్ట్ర ప్రభుత్వం తమ ప్రతి ధులను కూడ పెడితే బాగుంటుంది. అందుకు ప్రయత్నంచేస్తారా?

శ్రీ సిహెచ్ వెంకటరావు :—ఇంటర్నేషనల్ బేసిస్ మీద రిక్రూట్ చేస్తున్నారు. మన ఇంటర్ ఫియరెన్స్ ఏమీ లేదు. డైరక్టర్ల బోర్డులో మన రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఉన్నారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—ఈ సైంటిస్టుల రిక్రూట్‌మెంటు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజెస్ ద్వారా చేస్తున్నారా? 9-00 a m

శ్రీ సిహెచ్. వెంకటరావు :—దీనికి చార్టరు ఉంది రూల్స్ అండ్ రెగ్యులేషన్సు ఉన్నవి.

Partial Decontrol of Chemical Fertilizers

65—

*5571—Q.—Sri Nallapareddi Sreenivasul Reddi :—Will the Minister for Agriculture be pleased to state :

(a) whether there is any proposal to decontrol thirty per cent of the stocks of chemical fertilisers allotted to the state ; and

(b) if so, when will the proposal come into effect ?

Sri Ch. Venkat Rao Clause (a) :—No, Sir:—

Clause (b) : Does not arise.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి : —పూర్తిగా కంట్రోలు వచ్చినందువల్ల కార్డ్సు యివ్వలేదు. రైతులకు అందుబాటులో లేకుండాపోయింది ఎరువు. డెమానిస్ట్రేటర్సు మధ్యలో గోల్మాల్ చేస్తున్నారు. అవన్నీ జరిగిపోతున్నాయి. 60% గాని 30% గాని డీ-కంట్రోలు చేసి కార్డ్సు తయారు అయేలోపల నేరుగానే ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందా ?

శ్రీ సిహెచ్. వెంకటరావు : —అధ్యక్షా, డీ-కంట్రోలు చేసే ఆలోచన లేదు. స్టాక్సు బాగా ఉన్నాయి. ఫ్రీగా దొరికేటట్లు రిలాక్సు చేయడం జరిగింది. ఫెర్టిలైజరు కమిటీలు కార్డ్సు పెట్టాము. ఎలిజిబిలిటి ప్రకారం దొరకుతుంది. Dealers are asked to supply fertilisers to farmers.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అధ్యక్షా, మొన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, వ్యవసాయ మంత్రిగారు ఆలోచిస్తున్నారు డీ-కంట్రోలు చేసి రైతుకు అందుబాటులోకి తెచ్చే విషయం ఆలోచనలో ఉందని చెప్పారు. ఈ రోజున మంత్రిగారు విభిన్నమైన ప్రకటన చేస్తున్నారు. అది ఎంతవరకు సబబుగా ఉంది.

శ్రీ జె. వెంగళరావు :—నేను చెప్పింది రాబోయే పంట కాలానికి. వారు యిప్పటి విషయం చెబుతున్నారు. రాబోయే పంట కాలానికి కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల టన్నులు కేటాయించారు. అందువల్ల రిజిడ్‌గా లేకుండా కొంత భాగం ఫ్రీ చేస్తే బాగుంటుందనే సలహా గురించి అగ్రికల్చరు మినిస్టరుగారు అందరితో డిస్కసు చేద్దామని చెప్పాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి (నాగరికటకం) :—తాలూకా కమిటీలు విలేజి కమిటీలు చేసేటప్పుడు ఫెర్టిలైజర్సు స్టాక్సు ఎక్కువ లభించే అవకాశం లేకుండా ఉంది. స్టాక్సు రిలీజ్ చేయడం కార్డు హోల్డరుకు డైరెక్టుగా డీలరుమంచి యిచ్చేటట్లు ఏర్పాటు చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—అట్లాంటి డిలేస్ దగ్గర జిల్లా కలెక్టర్సుకి ఆర్డర్సు యివ్వడ జరిగింది. కమిటీస్ యొక్క డెసిషను కోసము ఆలస్యం చేయకుండా వెంటనే ప్రొసీడ్ కావలసినదని ఆర్డర్సు యిచ్చాము.

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు :—రేపు ప్రొద్దున డీ-కంట్రోలు చేసినతరువాత కూడా కార్డు సిస్టం కంటిన్యూ చేస్తారా ? తీసివేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :— దానిమీద డెసిషను చెప్పలేదు. దానిమీద సలహా చెబితే ఎట్లా చేయమంటే అట్లా చేస్తాం.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—కార్డు సిస్టం సక్రమంగా పనిచేస్తున్నది. కంప్లయింట్సు చాలా తక్కువగా ఉన్నవి. దానిని దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తారా ?

(జవాబు లేదు)

శ్రీ సి. పీటర్‌పాల్ :-విలేజి కమిటీస్ వేశాము కాని ఎక్కడా వాటిద్వారా ఎరువు అందడం లేదు. ఒకవేళ ఎక్కడైనా జరిగితే అన్యాయం జరగడానికి అవకాశాలున్నాయి. సమితులలోను జరిగే ఎరువుల పంపిణీ అవకతవకల మీద చర్య తీసుకుంటారా ?

శ్రీ జె. వెంగళరావు :—ప్రభుత్వ దృష్టికి వచ్చిన వాటిమీద చర్యతీసుకున్నాం. వరంగల్లు, ఖమ్మం జిల్లాలలో నలుగురు సర్‌పంచెస్‌ను అరెస్టు చేయడం జరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—కార్డు సిస్టం వల్ల చాలా బాగుపడిందని అనుభవం కనుక దాని మీద గవర్నమెంటు రిస్ట్రిక్ట్ కాదనుకుంటాను. డీలర్సు దగ్గరనున్న స్టాకు మూడు నాలుగు నెలలవరకు రిలీజ్ కాకపోతే ఇంటరెస్టు మార్జిన్‌లో దెబ్బ తింటున్నారు నష్ట పడుతున్నారు. డిపార్టుమెంట్సు యొక్క స్టాక్సు రిలీజ్ కాక డిపార్టుమెంటుయొక్క నెగ్లిజెన్సు లెథర్జీ కారణంగా నష్టపడుతున్నారు. 15 రోజుల టైములో స్టాక్సు రిలీజ్ అయ్యేటట్లు చూస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :— రాబోయే సీజన్‌కి ఈ అభిప్రాయాలన్ని పరిగణలోకి తీసుకుంటాము. వారు చెప్పినట్లు తొందరగా క్లియరు చేయాలని చెప్పాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—పల్లెటూరులనుంచి సమితులకు రావాలంటే 10 మైళ్ళుకూడా ఉంటుంది. కష్టం. ఎల్లారెడ్డిలో బహిరంగ సభలో దీనిగురించి ముఖ్య మంత్రిగారు, అగ్రికల్చరు మినిస్టరుగారు హామీ యిచ్చారు. ఏమైనది.

శ్రీ జె. వెంగళరావు :—అదికూడా ఆర్డర్సు యిచ్చినాము. డీలర్సు ట్రాన్స్ పోర్టు చేసి ఆన్ ది స్పాట్ డిస్ట్రిబ్యూషను చేసి ట్రాన్స్‌పోర్టు చార్జెస్ కలెక్టు చేసుకొన డానికి కలెక్టరును అథరైజు చేశాము.

*శ్రీ ఎన్. వెంకటయ్య (కొడంగల్) :—అధ్యక్షా, డీ-కంట్రోలు అంటున్నారు అంతకు ముందు డీలర్సు బ్లాకుమార్కెట్ చేసినందువల్లనే కార్డు సిస్టం ప్రవేశపెట్టినారు కదా. సంవత్సరంనుంచి ప్రయివేటు డీలర్సు ఆంధ్ర దేశంలో కోటి రూపాయలు వేయి రూపాయలు రెండు వేల రూపాయలు చొప్పున చందాలు వసూలు చేసి ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి పూనుకుంటున్నారని వింటున్నాం. కొంత భాగమైనా కనీసం 25% అయినా డీ-కంట్రోలు చేయడానికి ఒత్తిడి చేస్తున్నారని ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? కోటి రూపాయలు వసూలు విషయం ఎ.సి.బి. ద్వారా ఎంక్వయిరీ చేయించి ఒత్తిడులకు లొంగకుండా ఉంటారని హామీ యివ్వవలసిన అవసరం ఉంది. చొక్కారావుగారు ఈసభలోనే ప్రభుత్వం లొంగదని రిజిడ్‌గా వైఖరి తీసుకున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా దానిని పూర్తిగా సమర్థిస్తూ డీ-కంట్రోలు చేయము అనే టటువంటిది స్పష్టంగా హామీ యిస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—నేను చెప్పానుకదా. డీ-కంట్రోలు చేస్తానని ఎక్కడ చెప్పాను ? ప్రయివేటు డీలరుకేకాదు అతని తాతకు కూడా ప్రభుత్వం లొంగదని మనవిచేస్తున్నాను.

9.10 a. m. డా. వి. చక్రధరరావు (నిజామాబాద్) :—అధ్యక్షా, ఇప్పుడున్న పద్ధతిలో చాల అవకతవకలున్నవి. చాల మార్పులు తీసుకురావలసిన అవసరమువుంది. సభ్యులు సలహాలు యివ్వడానికి వీలుగా దీనిపైన రెండు గంటలు చర్చను అలౌ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :— డిస్కషన్ కావాలంటున్నారు. దానిని తమరు నిర్ణయించాలి.

Mr Speaker :—I shall consider.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : —కార్డు సిస్టమ్‌ని చాలమంది సభ్యులు కోరారని అంటున్నారు. కాని ఈ కార్డులు యిప్పటికి సప్లయి చేయని జిల్లాలు చాల వున్నాయి. ఎందుకు చేయించలేదు ? ప్రైమరీ సొసైటీలకు యిచ్చే 15: 15: 15 లాంటి ఎరువులు కొన్ని అమ్ముడుపోవడము లేదు. ఇదంతా ప్రైమరీ సొసైటీల వద్ద నిలువ పడి వుంది. ఇతర రకాల సరుకును కూడ రైతులు సకాలములో తీసుకొనని పరిస్థితులలో వారు యితర రైతులకు అమ్ముకొనడానికి అవకాశము లేకపోతే ఈ సొసైటీలు దివాలా తీసే పరిస్థితి వస్తున్నది. దీనిపైన ఏమి చర్య తీసుకున్నారు ? కార్డులు యివ్వడములో ఏమి చర్య తీసుకొంటున్నారు ? కేంద్రము అలాట్ చేసిన కోటా అంతా మనము తెచ్చుకొంటున్నామా ? తెచ్చినది అంతా జిల్లాలకు యిచ్చామా ? తెచ్చుకొనకపోతే ఎందుకు తెచ్చుకొనలేదు ?

శ్రీ జె. వెంగళరావు :—సెంటరు అలాట్ చేసిన దానికంటె ఎక్కువే తెచ్చుకొన్నాము. గుజరాతులో ఖర్చు కాకపోతే అక్కడనుంచి కూడ తెచ్చుకొన్నాము. వచ్చే సంవత్సారానికి ఎక్కువ అలాట్ చేశారు. ప్రైమరీ సొసైటీలలో నిలువ వుంటున్న విషయాన్ని పరిశీలన చేయాలని డిపార్టుమెంటుకు చెబుతాను. కార్డులు పంపిణీ కాకపోతే పంపిణీ చేయాలని చెబుతాను.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—దీనిపైన అందరిని కూర్చోబెట్టి మాట్లాడి నిర్ణయిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎప్పుడు పిలుస్తారని అడుగుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—తొందరలోనే మీటింగ్‌ని పిలువాలని వ్యవసాయశాఖ మంత్రిగారికి చెబుతాము.

Sri Syed Hasan :--While issuing Distribution Cards, money is being collected. Under what head it is credited and what is the total amount collected ?

Sri J. Vengal Rao:—It is not correct.

Sri Syed Hasan :—It is a common compliant in Andhra.

Sri J. Vengal Rao;—There is no distinction as to Andhra or Telangana.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—నత్రజని ఎరువులు రైతులకు దొరకడము లేదు. దానికి సంబంధించి కంట్రోల్ చేయాలి. జిల్లా లెవెల్ నుండి స్టేటు లెవెల్ వరకు కమిటీలను పెట్టి రైతులను యిబ్బంది పరుస్తున్నారు. ఎరువులకు అనవసరముగా

ధరలు పెంచారు. తక్కువ చేయాలి. కాశయ్యగారు చెప్పినట్లు కోట్లరూ.లు జమ చేశారనే చార్జెస్ వున్నాయి. అటువంటిది లేకుండా చూడాలి.

శ్రీ జె. వెంగళరావు :—వేగ్‌గా మాట్లాడవద్దు. స్పెసిఫిక్‌గా మాట్లాడాలి.

WATER SUPPLY TO CUMBHUM TANK IN GIDDALUR TALUK

67—

*4802-M Q.—Sarvasri M. Nasir Baig (Markapur) and G. V. Anjaneyasarma (Sathenapalli) :—Will the Minister for Medium Irrigation be pleased to state :

(a) whether there is any proposal pending with the Government for augmenting water supply to cumbhum tank in Giddaloor taluk in Prakasham district ; and

(b) if so, the stage of the proposal ?

The Minister for Medium Irrigation (Sri V. Krishnamurthy Naidu).

(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ నాసర్ బేగ్ :—అధ్యక్షా, ఆంధ్రదేశములోని పెద్ద చెరువులలో కంభం చెరువు రెండవది. కృష్ణదేవరాయల సతీమణి వరద రాజమ్మగారు 500 సం.లకు పూర్వ త్రవ్వించినది ఈ చెరువు. 15 వేల ఎకరాల ఆయకట్టు కలిగిన ఎ క్లాస్ టాంక్. కృష్ణానది నీరు ఈ చెరువుకు రావాలని అనేక రిప్రజెంటేషన్స్ చేయబడినవి. దాన్ని గురించి ప్రభుత్వ పరిశీలిస్తున్నదా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—ఈ చెరువు క్రింద వున్న రిజిష్టర్డ్ ఆయకట్టు 6265 ఎకరాలు మాత్రమే. 1972 వరకు 10,000 ఎకరాల వరకు ఇర్రిగేట్ చేసినది. 1972-73 లో మాన్‌సూన్ ఫెయిల్ అయినందువల్ల ఆ 6000 ఎకరాల కంటె తక్కువ జరిగింది. ఏవరేజి ఈల్డ్ 25000 మిలియన్ క్యూబిక్ ఫీట్ వుంది. It is more than sufficient than the registered ayacut. శ్రీశైలం నుంచి డైవర్టు చేయటము గురించి అడిగారు. అది సాధ్యము కాదు. అది ఖరీదుతో కూడిన పని. 24,000 అడుగుల టన్నెల్ పెట్టాలి.

This is Srisailam. It is a costly affair. We cannot say about diversion to Srisailam, unless Krishna Water Award is finalised.

URBAN AREA (PROHIBITION ON ALIENATION) ACT, 1972.

68—

*4145-Q.—Sri Nissankara Rao Venkataratnam :—Will the Minister for Revenue be pleased to refer to the statement made on 1-2-74 in reply to the call attention motion regarding exemptions from the A.P. Vacant Lands in Urban Area (Prohibition on Alienation) Act, 1972 and state :

(a) whether the rules for exemptions and relaxations under the said Act were communicated to the District Collectors ;

(b) if so, when and what are these exemptions and relaxations; and

(c) whether the Government is contemplating to repeal the Act?

*The Minister for Revenue (Sri P. Narsa Reddi) :—(a) Rules relating to the grant of exemptions by the Collectors have been communicated to them. No rules regarding relaxations have been issued.

(b) The rules regarding exemptions were communicated to the Collectors on 22-8-1972. The rules deal with the conditions and procedure relating to grant of exemptions upto certain limits by the Collectors in respect of the urban lands required for educational, scientific, Industrial, Commercial and other purposes.

(c) No Sir.

శ్రీ యన్. వెంకటరత్నం :—అధ్యక్షా, 1–2–74 నాడు శ్రీ. శే. రామచంద్రా రెడ్డిగారు సమాధానము చెబుతూ ప్రామిస్ చేసిన విషయము మాట ఏమిటి? మినహాయింపులు ఏమిటనేవి బి. ప్రశ్నలో అడిగాము. అవి ఏమిటో తెలియ చేస్తారా? ఇప్పటివరకు వున్నవాటికంటే ఇప్పుడు యిచ్చినవి ఏమిటి?

*శ్రీ పి. నరసారెడ్డి :—అదనముగా ఎగ్జంప్షన్స్ యిచ్చినవి యివి Under proviso of the aforesaid Rules, the following may be added namely :

General Exemption (1) under proviso (2) of sub-Sec. 7 of the Act :

"The Collector may exercise the power delegated therein, subject to the following conditions :

The land proposed for exemption is not required for any public purposes. The value of the total urban immoveable property of the vendor does not exceed Rs. 3 lakhs, the vendor will be put to hardship, if exemption is not granted.

The Collector can exercise this power in the Urban Area in the State other than the limits of Municipal Corporation of Hyderabad Vishakhapatnam, and Vijayawada in vicinity exceeding 5 kilometers in the local limits of those Municipalities.

శ్రీ యన్. వెంకటరత్నం :—ఎగ్జంప్షన్స్ గ్రాంటు చేయడానికి కలెక్టరకు అధికారము యిచ్చారు. రూలు 7లో District Collector's discretion is limited to Education, Scientific, Industrial and Commercial purposes and for such other purposes. InRule 2 (d), it is for trade & commerce. సచ్ అదర్ పర్పసెస్ కూడ రూలు 2 (డి) లో డిఫైన్ అవి డిస్క్రిషన్ యిచ్చారు. చేశారు. ఈ డెఫినిషన్ ప్రకారము అమ్ముకొంటేనే కలెక్టరు ఎగ్జమ్షన్ యిచ్చారు. ఇబ్బందిగా అది చాల వుంది. డిస్క్రిషన్ కలెక్టరకు యిస్తారా అంటే ఆలోచిస్తాము అన్నారు ఎగ్జమ్షన్స్ గ్రాంట్ చేయడము గురించి ప్రభుత్వము ఆలోచి_ుందా?

*శ్రీ పి. నరసారెడ్డి :-ఏ పర్పస్ కోసము ఎగ్జమ్షన్స్ యివ్వాలనేది చెప్పాము. There will be speculative business right through. Our purpose of imposing urban ceiling is where there is necessity then cnly exemption should be given not for speculative purposes.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఈ బిల్లును పాస్ చేసినపుడు ఏదైనా కన్‌స్ట్రక్షను వుంటే అమ్ముకోవచ్చుననేది వుండడమువల్ల ఈ బిల్లు పర్పస్ పోతుందని చెప్పి వున్నాము. ప్రభుత్వము వినకుండా చేసినది. విజయవాడకు 10 కిలోమీటర్లు, గుంటూరుకు 8 కిలోమీటర్ల దూరము అనేటప్పటికి మొక్కజొన్న పండించే భూమి కూడ ఆఫీసర్ల నుంచి ఏదో విధంగా అసెస్ నంబరు తెచ్చి అమ్ముకొనడానికి ఏమీ అడ్డు లేకపోయింది. దీనిపైన ప్రభుత్వము పూర్తిగా పరిశీలన చేసి ఎన్ని రోజుల నుంచి కన్‌స్ట్రక్షను వున్నదో తెలుసుకోవచ్చు. అట్టు పర్పస్ నెరవేరకుండా చేసిన దానిపైన ఎంక్వయిరీ చేయిస్తారా ?

*Sri P. Narsa Reddy:— Ordinarly under Act the Registration Authority is responsible for any lapse. వేకెంట్ ల్యాండ్ వున్నప్పుడు. కాంపౌండ్ వాల్ వున్నప్పుడు this Urban Ceiling would not apply. There were certain cases brought to the notice of the Government. Government issued instructions to the Registration Authorities not to register them, because they did not come to the Government for exemption taking into view the facilities given under the Act, ప్రత్యేకంగా గౌరవసభ్యులు మాకు వ్రాస్తే We will make enquiries. 9-20 a.m.

శ్రీ వి. శ్రీకృష్ణ:- రిజిస్ట్రేషన్ అథారిటీస్ ఏమీ చేయలేదు. చిన్న ఇల్లు వున్నట్లు ఎసెస్‌మెంట్ మున్సిపాలిటిలో తీసుకొంటాడు 400,500రూపాయలు ఇస్తే మునిసిపాలిటిలో తేలిగ్గా దొరుకుతుంది. మునిసిపల్ అథారిటిస్‌లోనే లాంగ ఎసెస్‌మెంట్ ఇచ్చినవారిని పట్టుకోవాలి, దీనిపై ప్రత్యేకంగా ఎంక్వయిరి చేయిస్తే అన్ని బయట పడతాయి. అటువంటిది చేయిస్తారా?

*Sri P. Narasa Reddy:—Sir, we can insist filing of the declaration by the person who wants to sell as to when this house was constructed and the assessment has been levied. Then only, we will do that.

Sri S. Jaipal Reddy (Kalwakurthi):— In this passing prohibitive legislation I would like to know as to what are the specific purposes that can be served by this legislation. The Government is not so far eager to explain as to how the purpose of ultimate ceiling of urban property can be served by this piecemeal legislation ?

*Sri P. Narasa Reddy:— In the hope that the Central Government would bring in a comprehensive legislation in the entire country, both the Assembly and the Council had passed resolutions empowering the Central Government to pass this legislation 2½ years back. Now the purpose of this legislation is quite evident. We want to restrict alienations at a large scale so as to curb greater amassing of immoveable properties and see that there are certain limitations imposed so that the land in areas where it is very much in scarcity to be equitably distributed to those who are in greater need.

శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి:—సెంట్రల్‌లో లెజిస్లేషన్ చేయబోతున్నారు. అటువంటి పరిస్థితిలో ఈ రాష్ట్రంలో మాత్రం ప్రొహిబిషన్ ఆఫ్ ఎలియనేషన్ చేయడం వల్ల అర్బన్ డెవలప్‌మెంట్‌కు అడ్డంగా వుంది, పట్టణాల అభివృద్ధి నిలచి పోయింది. సెంటర్ లెజిస్లేషన్ చేసేటప్పుడు కంట్రీవైడ్‌గా యూనిఫారమ్ పాలసీ పెట్టండి. పట్టణాలలో ఖాళీ స్థలాలు కొనుక్కొని డెవలప్ కావలసివుండగా మన రాష్ట్రంలో లేకుండా ఎందుకు చేయాలి. ఆ యాక్టును రిపీల్ చేస్తారా ?

శ్రీ పి. నరసారెడ్డి:— రిపీల్ చేసే ఆలోచన లేదు.

Sri S. Jaipal Reddy:— The Government should think of legislating prohibition in regard to total property in the urban areas. What is the point in imposing prohibition only on vacant lands? This will only stand in the way of development of the cities, extenuating the problem of housing which is already assuming alarming proportions.

*Sri P. Narasa Reddy:-Ceiling on total properties to an individual in the urban areas is under contemplation of the Government. That would be brought sooner. But we cannot just waive this very important piece of legislation where vacant lands, as the Hon'ble Speaker and the Members are aware, are subject to much speculative business, depriving the very poor and the needy to get certain square yards for their use. Government is always looking in getting sufficient space for construction. It would serve many purposes. It would not only benefit the poor and the needy but it would also serve the purpose of other development purposes to be carried on by the Government.

Sri S. Jaipal Reddy:— Will the Government come forwardwith the legislation in regard to the total property in the city during the present Session? Secondly, why not the Government notify such urban areas which the Government can use and release the remaining lands from the scope of this legislation?

*Sri P. Narasa Reddy:— To bring in such a legislation is desirable. But whether it is practicable to bring it within this Session is a thing to be thought of. To demarcate the lands which are sefficient for the weaker sections and allow the other lands to be sold, there cannot be a yardstick as such, because the number of the needy persons are more than the number of the persons who are all right.

Sri C.V.K. Rao:— The Government has brought about this piece of legislation with a good intention to provide house-sites to the weaker sections. Can the Government tell me, this legislation being in the Statute Book for some time how much vacant land is there? Whether the vacant land in the hands of the speculators and monopolists is there and whether the Government is taking any steps in that regard?

*Sri P. Narasa Reddy :—The object of that legislation is only for that. If there can be a few cases where monopolies might have got away by selling them and getting exemptions, as Mr. Srikrishna has said, the object of this legislation is to give adequate property. i. e., make avilable lands in urban areas which are aery much needed

for a greater number of people. Regarding the land can it be possible for me to tell in all urban areas ? We are making surveys in all these places.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:— పేదల కొరకు తెచ్చిన లెజిస్లేషన్ అంటారు. మధ్య తరగతి వారు క్రిష్ అవుతున్నారు. పది, పదహారు మైళ్లలోపు ఎగ్రికల్చరిస్ట్స్ అప్పు తీసుకోలేకుండా వున్నారు. అమ్ముకోలేకుండా వున్నారు. వ్యవసాయ భూములు కూడా దానిలోకి వచ్చాయి. పేద వారికి సహాయం చేయాలంటే ఎక్వైర్ చేసి ప్లాట్స్ చేసి ఇవ్వవచ్చుకదా. ఇది దొంగ లెజిస్లేషన్. నిజాయితి వుంటే గవర్నమెంటు ఎక్వైర్ చేసి ప్లాట్స్ చేసి ఇవ్వవచ్చు. అది చేయబోతున్నారా?

Sri P. Narasa Reddy:- I am sorry. మెంబర్ గారికి కోపం వస్తే మేము ఏమీ చేయలేము. అందరకూ ఇప్పుడు లాండ్ ఎక్వైర్ చేసి ఇవ్వడం సాధ్యం కాదు. The imposition of a ban not to sell lands with in 12 or 15 Kms. with in the urban area is for the purpose of a scheme for industrialisation in our State. Once we allow such sales, there can be speculative business. When we want it for individual purposes and other purposes like the Central University or Colleges, it is not possible for the Government or for any Institution to get these lands.

Sri P. Ramachadra Reddy:— Sir, by passing this Act some small towns having 15 to 20 thousand populatioon are also covered. Specially in Medak district there are such towns. Whether the Government would consider giving exemption to such of the towns havings population of less than 25,000 under the provisions of this Act ? 9-30 a. m.

Sri P. Narsa Reddy:— Sir, it is not a question of population of any particular village. It is a question to what extent the Government has prohibited for the purpose of industrialisation around urban areas. Because as the Hon. Members are also aware industries are prone to be set up in all the urbon areas. They won't go to the villages. Wherever there are hard cases within the belts, the Collectors have been empowered to give exemption to the villagers and landholders to the extent of properties worth Rs. 3 lakhs. What more they want.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి;— అధ్యక్షా, ఏదో హౌస్ సైట్స్ అంటే బీదవారికి మిడిల్ క్లాసు ఫ్యామిలీస్ యిండ్లు కట్టుకుంటారని తీసుకువచ్చారు. రూరల్ ఏరియాస్ కు సంబంధించి గవర్నరుగారి స్పీచ్ పైన మాట్లాడుతూ కూడా చెప్పాను. A landlord in Nalgonda district had managed to sell 300 acres of land as surplus land recently under the Nagarjunasagar ayacut with the connivance of a Minister. అర్బన్ ఏరియాస్ లో చూస్తున్నారు. అటువంటి ల్యాండ్స్ అమ్మకూడదని లెజిస్లేషన్ తీసుకువస్తున్నారు. మినిస్టరుగారు సహాయపడి అమ్మకోడానికి అవకాశం యిస్తే అటువంటి వారిపైన ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ పి. నర్సారెడ్డి :— వారు ఆ యిన్ఫర్మేషన్ ఎక్కడి నుండి తెచ్చారో నాకు తెలియదు. ప్రభుత్వం తరఫున మినిస్టర్లు సహాయపడి చేసింది ఏమీ లేదు. తమరు చెప్పినప్పుడు జవాబుదారీగా వుంటాము. ఎవరో మినిస్టరుగారు చేశారు అంటే చెప్పడం కష్టం.

శ్రీమతి కె. ఈశ్వరీబాయి :—ఇంకా స్పెసిఫిక్‌గా ఎట్లా చెప్పాలి ? నల్గొండలో ఏ మినిష్టరు వున్నాడు?

శ్రీ జె. వెంగళరావు:— దాని గురించి 341 క్రింద వుంది.

Mr. Speaker:— There is a seperate question coming under 341. It will be discussed,

Sri S. Jaipal Reddy:-- Sir. the Government appears to be confilcting with this legislation which is prohibitive and temporary. It has been in force for the last two years and we do not know how long it will be in force. As yet the Government does not know as to the total area of the land that is available and as to the total area the Government needs. I understand the difficulty involved in this. Has the Government made any attempt in this direction ? The second question is, the Hon. Minister said that he did not have the particulars to bring forward the legisltion in regard to comprehensive property during the present session. I only propose prohibitive legislation. I did not propose comprehensive legislation. Therefore, there should not be any difficulty whatsoever. It is a matter of few hours.

Sri P. Narasa Reddy:—Sir it is not that the Government is not aware as to how much urban area land is available. For all big cities, the information is there. I only said that it is not possible for me to give the information just now. On the contrary we have set up survey parties, to survey all the areas in big urban towns so that we can have specific idea as to the manner in which we have to deal with this land.

Mr. Speaker:—That legislation, he said he is considering.

Sri S. Jaipal Reddy :—The Government has not so far been able to assess its needs in regard to the areas and he has not explained the real difficulty in bringing forward a comprehensive prohibition in regard to the properties in the urban areas. That way the problem of urban ceilings will be solved.

శ్రీ పి. నర్సారెడ్డి :—ఈ వేకంట్ ల్యాండ్సుకు యింత ఆందోళన వ్యక్త పరుస్తున్నారు. టోటల్‌గా నిషేధిస్తే ఎంత ఆందోళన వుంటుందో ఆలోచించండి.

(Sri S. Jaipal Reddy rose to speak)

Mr. Speaker :—I am sory. I have already given you many opportunities. Kindly sit down.

Sri S. Jaipal Reddy :—Sir, my honour is involved in this. Kindly permit me. The Minister has said as to why the Members are getting excited so much over the imposition of prohibition of alienation in regard to the vacant lands and wondered how much we would be excited if there were to be total prohibition. On the contrary we are pleading for it . It is the Government which is hesitating to do it, Sir.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, మున్సిపల్ ఏరియాస్‌లో పాడీ ఫీల్డ్స వున్నవి. ఈ రిస్ట్రిక్షన్స్‌వల్ల చిన్న చిన్న భూములు వున్నవారికి అమ్ముకోడానికి యిబ్బందిగా వుంది.

It is nowhere useful for dwelling purposes. They are low-lying paddy fields. Will the Government consider to exempt them ?

Sri P. Narsa Reddy :—The paddy fields in urban areas if they are within the limits of Rs. 3 lakhs and if it is for housing purposes and all that, as we visualided there would be no difficulty. But if that property is cumulatively..if that landholder has got more than the proposed ceiling, then there is difficulty for giving permission.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఈ యాక్టువల్ల ప్రొహిబిట్ అయి మిగిలేది ఏమీ లేదు. ఇండ్లు లేకుండానే ఎలియనేషన్ సర్టిఫికెట్స్ తీసుకుంటున్నారు. ఈ లెజిస్లేషన్‌ను 72 లో పెట్టారు అది పెట్టినప్పుడు అప్పుడు వున్న ముఖ్యమంత్రిగారికి ఒక ప్రశ్న వేశాము. ఎలియనేషన్ ప్రొహిబిట్ చేస్తున్నారు సరేగాని యాక్టు ఎప్పుడు చేస్తున్నారని. By the month of December, the Central Government is going to bring in legislation, అని పాజిటివ్ ఆన్సర్ on the floor of the House, he has given. డిశంబరు వరకు సెంటరు చేస్తుందని హామీ యిచ్చారు. డిశంబరులో కాంప్రెహెన్సివ్ లేజిస్లేషన్ తీసుకువస్తున్నారని చెప్పారు. రెండున్నర సంవత్సరములు అయింది. వారు ఆ లెజిస్లేషన్ చేయనప్పుడు స్టేటు గవర్నమెంటు ఎందుకు అలాంటి లెజిస్లేషన్ చేయలేదని అడుగుతున్నాను. అర్బన్ ప్రాపర్టీస్‌కు సంబంధించి కనస్ట్రక్షన్‌లో వున్నవి ఎందుకు యింక్లూడ్ చేయలేదు. అసలు యీ విషయానికి సంబంధించి స్టేటు గవర్నమెంటు సెంట్రల్ గవర్నమెంటుతో టేకప్ చేసిందా ?

Sri P. Narasa Reddy :—We have impressed upon the Central Government to bring this legislation very soon. Hon. Members are probably aware that even last time we proposed in the Agenda this Urban Ceiling Bill as one of the bills to be brought. Now, we can try to impress upon the Central government the matter of urgency so that a comprehensive legislation may be brought.

శ్రీ వి. శ్రీకృష్ణ :—వారు ప్రతి సంవత్సరము పార్లమెంటు సెషన్‌లో చెబుతున్నారు. కాంగ్రెస్ పార్లమెంటరీ మీటింగులో కూడా చేస్తున్నామని చెప్పినట్లు పేపర్సులో హెడ్ లైన్స్ వస్తున్నాయి. కాని మూడు సంవత్సరాల నుండి కాంప్రెహెన్సివ్ లెజిస్లేషన్ తీసుకురాలేదు. తెస్తున్నామని చెప్పి దండోరా వేయిస్తూ అమ్ముకోవాలని చెబుతున్నట్లుగా కనబడుతున్నది. అంతా అయిన తరువాత చేసేది ఏముంది ? అది తొందరగా వచ్చే పరిస్థితి లేదు. ఈ ఆలస్యంవల్లే నష్టం జరుగుతున్నదని స్టేటు గవర్నమెంటు సెంట్రల్ గవర్నమెంటును యింప్రెస్ చేసిందా? సెంట్రల్ గవర్నమెంటు ఎందుకు చేయలేదు, మీరు చేయకపోతే మేమే చేస్తామని చెప్పారా ?

శ్రీ పి. నర్సారెడ్డి :—సెంట్రల్ గవర్నమెంటు ఎందుకు చేయలేదని మమ్ములను సమాధానము చెప్పమంటే ఎట్లా ? We have tried to impress upon the Central Government.

Mr. Speaker:—I thing some time back the Chief Minister stated that if the Central Government brings forward the Legislation or not, the State government itself would undertake it.

శ్రీ జె. వెంగళరావు :—సెంట్రల్ గవర్నమెంటు యిప్పుడు చేస్తుందని చెప్పారు. బిల్లు ప్రిపేరు చేశాము పార్లమెంటులో పెడుతున్నామన్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ : - అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంటువారు చేస్తున్నారని చెప్పారు గాబట్టి మేము చేయలేదు అన్నారు, ఎప్పుడు చేస్తున్నారో వివరాలు చెప్పలేదు. వారు చేసేవరకు మీరు చేయరా? టైము లిమిట్ పెట్టి సెంట్రల్ గవర్నమెంటు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పండి. ఎలియనేషన్స్ జరిగిపోతున్నాయి. మంత్రిగారివద్ద ఇన్ఫర్మేషన్ వుంది.
5-40 a.m. ఏ పట్టణములో ఎంత అర్బన్ ల్యాండు వుంది అనేది. ఇప్పుడు అది చెప్పకపోతే కష్టం ప్రభుత్వం దగ్గర వున్న వివరాలు టేబులు మీద పెట్టడం ద్వారా ఎలినేషన్ జరగకుండా సభ్యులు తోడ్పడుతారు. ఆ వివరాలు టేబుల్ మీద పెడతారా?

శ్రీ పి. నర్సారెడ్డి :—కావాలంటే పెట్టిస్తాను. We would write to the Central Government to expedite. Otherwiso we will think over the matter.

శ్రీ వంకా సత్యనారాయణ :—కావలిస్తే ఇన్ఫర్మేషను ఇస్తామంటారేమిటి? కావాలనే అడిగాము.

Mr. Speaker.—That information will be given as far as the first thing is concerned. Then they will consult the Central Goverment.

శ్రీ సిహెచ్. వరశురామనాయుడు :—శ్రీ పి. వి. నరసింహారావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా వారు ఒక స్టేటుమెంటుచేశారు. ఈ సెషను టైములో కేంద్రం కనుక చేయకపోతే రాష్ట్రప్రభుత్వం టేకప్ చేస్తుందన్నారు. మునిసిపల్ ఏరియాకు పది మైళ్ల వరకూ ఉన్న అగ్రికల్చరల్ లాండు కూడా అర్బన్ లాండుగా చేశారు. ప్రజలకు కష్టంగా ఉంది. ఇప్పటి ముఖ్యమంత్రిగారు తొందరగా చేసేవారు కాబట్టి వారు త్వరలో చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—చెప్పారుకదా, వారికి వ్రాస్తారు. కేంద్రం చేయకపోతే రాష్ట్రప్రభుత్వం అప్పుడుచూస్తారు

శ్రీ యన్. వెంకటరత్నం :—ప్రభుత్వంవారు డిఫినిట్‌గా ప్రామిస్ చేశారు. డిసెంబరులో కేంద్రంకనుక చేయకపోతే మేము చేస్తామన్నారు. 1974 లో కూడా ఇది వచ్చింది. 1972 లో అట్టు ఇది. రిలాక్సేషనుకు మూడు లక్షలు ఉంటె కలక్టరుకు డిస్క్రిషను ఇచ్చారు. వారు ఇవ్వడంలేదు, కాబట్టి My question is about the relaxation of Rs. 3 lakhs worth of property- That purpose is now being served. The main purpose యీ మూడు లక్షల లిమిట్ వలన పర్పస్ సెర్వ్ అవుతుంది కాబట్టి ఆ పీస్‌మీల్ లెజిస్లేషనువలన ప్రయోజనంలేదు. ఇది తీసెయ్యాలి.

Sri P. Narsa Reddy :—Under this Act we have all owed them

SUIT FILED BY VIJAYAWADA MUNICIPALITY AGAINST A.P. ELECTRICITY BOARD.

69—

*4803-(G)-Q.—Sri D. Rama Rao (Vijayawada East) ;—Will the Minister for Power be pleased to state :

(a) whether it is a fact that Vijayawada Municipality has filed a suit against the Government of Andhra Pradesh and A. P. S. Electricity Board for recovery of compensation payable on account of take over of VijayawadaMunicipal Electricity Undertaking;

(b) if so, the stage of the suit ;

(c) what is the stamp duty and Advocates fees paid so far;

(d) whether it is a fact that the original Account nature of the suit is converted and consequently stamp duty is to be paid one half crores of rupees, which will entitle the Advocates claim fee on that basis ; and

(e) whether there are any compromise proposals pending for settlement of the dispute between the Municipality and the Government with a view to avoid loss of huge amount of public funds?

The Minister for Power, (Sri G. Raja Ram) :—(a) Yes Sir. For fixing compensation for its electrical undertaking acquired by the Government.

(b) The suit filed by Vijayawada Municipality has been transferred to the High Court as there are several constitutional points to be decided. The High Court passed an order on 8-3-1972 upholding the contention of the Board regarding the Court fee and directed the Vijayawada Municipality to pay the deficit court fee of Rs. 1,04,915/. Against this order of the High Court, the Vijayawada Municipality has gone in an appeal to the Supreme Court. The Supreme Court has stated the further proceedings by the High Court. The question relating to the payment of Court fee is pending in the Supreme Court.

(c) No stamp duty has been paid by the Board, as the suit was filed by the Vijayawada Municipality.

(d) No Sir, As the Vijayawada Municipality has not paid the stamp duty as required under section 24 (d) of the Court Fees Act the Board while bringing the fact to the notice of the Court has requested that the suit be dismissed.

(e) Yes Sir.

శ్రీ డి. రామారావు :—యీ తగాదా సెటిల్ చేయడానికి మునిసిపాలిటి మంత్రిగారు ఎందుకని ప్రయత్నం చేయలేదు? కోర్టుకు పోకుండా ఎందుకని సెటిల్ చేయలేదు?

శ్రీ జి. రాజారాం :—వారు మునిసిపల్ మంత్రిగారిని అడుగుతున్నారు. ఇది మునిసిపల్ మంత్రిగారికి వేసిన ప్రశ్న. పవరు మంత్రికి వచ్చింది. మునిసిపల్ మంత్రిగారు సమాధానం ఇవ్వాలి.

శ్రీ డి. రామారావు :—కాంపెన్సేషను ఎందుకని పే చేయలేదు?

శ్రీ జి. రాజారాం:—అది కోర్టులో డిస్ప్యూట్‌లో ఉంది. పే చేయడానికి వీలు కాదు.

Sri A. Sreeramulu :—The Minister for Power says that he has nothing to do with the Minister for Municipal Administration. Is it not the collective responsibility of the Ministers. How can one Minister say that he has nothing to do with the other? Is it not the joint responsibility?

Mr. Speaker :-Joint responsibility is when decisions are taken. Ultimate responsibility is that of the Cabinet.

Sri A. Sreeramulu :—The question is when it is placed on the Order paper, it is the duty of the entire Cabinet to get information and give concrete answers. He says that it does not belong to him. When a supplementary question is put, why he says about the Municipal Minister?

Sri C.V.K. Rao :—Whether the Ministers are fighting each other just like cocks.

Sri V. Srikrishna :-The Minister for Municipal Administration and the Minister for Power can sit together.

డిస్ప్యూట్ మునిసిపాలిటీకి ఎలక్ట్రిసిటీబోర్డుకుమధ్య ఉంది. ప్రయివేటు పార్టీ లేదు. మునిసిపల్ మంత్రిగారు పవరు మంత్రిగారు ఇద్దరూ కూర్చుని పరిష్కారం చేయవలసి ఉంది. అలాగ కూర్చుని డిస్కస్ చేసి కోర్టుకి పోకుండా ఎందుకని కాంప్రమైజు చేయలేదు? ఎందుకని సెటిల్ కాకుండాచేశారు?

శ్రీ డి. రాజారాం:—సెటిల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. మునిసిపల్ మంత్రిగారితో మాట్లాడుతున్నాను. జాయింటు మీటింగువేసి చర్చిస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—కోర్టుకు ఎందుకని పోయినారు? ఇద్దరు మంత్రులు కూర్చుని పరిష్కరించడానికి అసలు ప్రయత్నం చేశారా లేక లిటిగేషనుకు వదిలేశారా?

Sri G. Rajaram :—On two occasions attempts were made to settle the issue after the matter went to court.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ప్రభుత్వమునకు తెలియకుండా యీ రెండు డిపార్టుమెంటులమధ్య తగాదాలువచ్చాయి విజయవాడ మునిసిపాలిటి ప్రభుత్వ అనుమతిలేకుండా తీసుకున్నాలా లేదా?

శ్రీ జి. రాజారాం :—ప్రభుత్వం ఫిక్సు చేసినది న్యాయంగా లేదని కోర్టుకు వెళ్లారు. పర్మిషను తీసుకున్నారా లేదా అనేది ప్రూవ్ కాలేదు.

శ్రీ పి. సన్యాసిరావు :—ఇద్దరు మంత్రులు కూర్చునిసెటిల్ చేయలేదు. కాబట్టి ఈ రెండు డిపార్టుమెంటులు ఖర్చుచేసిన డబ్బు ఇద్దరి నుంచి వసూలు చేయడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేసారా ?

శ్రీ జె. వెంగళరావు : – ఇది పది సంవత్సరాల క్రితం వేసిన దావా. ఇప్పుడు సెటిల్ చేసారు.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఇద్దరు మంత్రులు సెటిల్ చేయడానికి ఫెయిల్ అయినారు. ముఖ్యమంత్రిగారు మధ్యవర్తిగా ఉండి ఆ ఇద్దరు మంత్రులు సెటిల్ చేయకపోతే వారు సెటిల్ చేసారా ?

శ్రీ జె. వెంగళరావు :– ఎందుకు చేయరు. తప్పకుండా వారు సెటిల్ చేసారు.

Mr. Speaker :– The Chief Minister is confident that a settlement would soon be arrived at.

శ్రీ టి. నాగిరెడ్డి (జమ్మలమడుగ) :—విజయవాడ మునిసిపాలిటీకి డబ్బులేదు. ప్రభుత్వం డబ్బు ఇస్తే బాగుంటుంది. ఆవిధంగా చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—లాయరుకు ఎందుకు డబ్బు తగలెయ్యడము. స్టాంపు డ్యూటీకి లాయర్సుకు ఎందుకు డబ్బు ఖర్చుచేయడము.

Sri A. Sreeramulu :—According to my information, for all this confusion and this crisis, one Special Officer is said to be responsible. The Minister for Municipal Administration is present here and whether he will see who is responsible for this issue and creating confusion.

Sri Challa Subbarayudu: - This is an issue pending for the last 10 years before the constitution of the Electricity Board. Now the suit is in between the Board and the Municipality. Recently after taking charge, Mr. Rajaram and myself had preliminary discussions with the Chairman of the Electricity Board. We will see that the issue is settled amicably.

GOLD MINES AT BHADRAMPALLI

70—

* 5641 Q.—Sri B. Basappa (Uravakonda) :—Will the Minister for Excise be pleased to state :

(a) whether the Government will undertake research work and examine the gold mines which were excavated and discarded during the British Regime at Bhadramapalli near Uravakonda in Anantapur district ; and

(b) if so, when the same will be taken up?

The Minister for Excise (Sri V. Purushothama Reddy) : —

(a) No Sir.

(b) Does not arise.

9-50 a.m. శ్రీ బి. బసప్ప :—అధ్యక్షా, ఇదివరలో 30 సంవత్సరాలకు ముందు-మనకు స్వాతంత్ర్యం రాకపూర్వం బ్రిటీష్ కంపెనీవారు అక్కడ బంగారు గనులు త్రవ్వి కొన్ని వందల మంది పని చేసేవారు. అది మాకు తెలుసు. మేము విద్యార్థి దశలో ఉండగా చూసాము. అక్కడ బంగారం విరివిగా దొరుకుతుందనేవారు. వారికి తగాదాలు వచ్చి క్లోజ్ చేసి వెళ్లారు. అక్కడ బంగారం దొరకలేదని అనేదానికి కారణాలు లేవు, అక్కడ విరివిగా దొరుకుతుంది కనుక బంగారానికి ఉన్న విలువను గుర్తించి కొత్తగా ఇన్వెస్టిగేట్ చేసి బంగారం తీసేదానికి సర్వే చేయిస్తారా ?

శ్రీ పి. పురుషోత్తమరెడ్డి :—ఇప్పుడు రామగిరిలో ధాతు గోల్డ్ మైన్సువారు మైనింగు చేస్తున్నారు. అక్కడ పరిశోధన జరుపమని వారిని రిక్వెస్టు చేస్తాము

(Postponed Question)

IMMUNITY TO PRESS REPORTERS

21—

* 3588 Q.– Sri Vanka Satyanarayana :—Will the Chief Minister be pleased to state :

Whether the Government decided to bring in legislation to provide immunity to the press reporters in the State in the matter of reporting the proceedings of the State Legislature as in Lok Sabha and Rajya Sabha?

Sri J. Vengal Rao :—It is under active consideration of the Government.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE WITH REFERENCE TO L.A.Q NO. 3588 (STARRED) GIVEN BY

SRI VANKA SATYANARAYANA, M.L.A. POSTED FOR 5-2-1975 FOR FURTHER SUPPLIMENTRIES

IMMUNITY IN RESPECT OF PRESS-REPORTING OF PROCEEDING OF THE STATE LEGISLATURE

Parliament has enacted the Parliamentary Proceedings (Protection of Publication) Act, 1956 for the purpose of conferring immunity from Civil or criminal liability in respect of publication in the Press of substantially true reports of proceedin. of either House of Parliament. A copy of this enactment is appended.

There is no similar enactment conferring immunity in respect of Press reporting of proceedings of the State Legislature. Thus, while the publication of a substantially true and faithful report of proceedings in the House of Legislature in the press, does not constitute contempt of the House, the fact that the words "complained against" were privileged when they were uttered in the Legislature will not confer any privilege in respect of publication of these words so far as the criminal law of the land is concerned

The Government of India have requested the State Governments to consider the question of enacting State Legislation similar to the Parliamentary Proceedings (Protection of Publication) Act, 1956 for the purpose of conferring immunity from civil or criminal

liability in respect of Press-reporting of the proceedings of the State Legislature. This matter is now under active consideration of the State Government and details of similar laws if any passed in other States, are being obtained.

THE PARLIAMENTARY PROCEEDINGS (PROTECTION OF PUBLICATION) ACT, 1956 ACT NO. 24 OF 1956

AN ACT TO PROTECT THE PUBLICATION OF REPORTS OF PROCEEDING OF PARLIAMENT

(26th May, 1956

Be it enacted by Parliament in the Seventh year of Republic o India as follows:—

1. SHORT TITLE AND EXTENT (1) This Act may be called the Parliamentary Proceeding (Protection of Publication) Act, 1956.

(2) It extends to the whole of India except the State of Jammus and Kashmir.

2. DEFINITION In this Act "newspapers" means any printed periodical work containing public news or comments on public news, and includes a newsagency supplying material for publication in a newspaper.

3. PUBLICATION OF REPORTS OF PARLIAMENTARY PROCEEDINGS PRIVILEGE. (1) Save as otherwise provided in sub-section (2) no person shall be liable to any proceedings, civi or criminal, in any court in repect of the publication in a newspaper of a substantially true report of any proceedings of either House of Parliament, unless the publication is proved to have been made with malice.

(2) Nothing in sub-section (1) shall be construed as protecting the publication of any matter, the publication of which is not for the public good.

4. ACT ALSO TO APPLY TO PARLIAMENTARY PROCEEDINGS BROADCAST BY WIRELESS TELEGRAPHY. The Act shall apply in relation to reports or matters broadcast by means of wireless telegraphy as part of any programme or service provided by means of a broadcasting station situated within the territories to which this Act extends as it applies in relation to reports of matters publised in a newspaper.

శ్రీ వంకా సత్యనారాయణ :—సెంట్రల్ ఎనాక్టుమెంటు ఇక్కడ పెట్టారు. ఇది చాలా చిన్న యాక్టు. సెంట్రల్ గవర్నమెంటు రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగింది— దీనిని దృష్టిలో పెట్టుకొని ఎనాక్టుమెంటు చేయమని. మేము యాక్టివ్ కన్సిడరేషనులో ఉన్నామని అన్నారు. దీనిని ఎప్పుడు చేస్తారు ?

శ్రీ జె. వెంగళరావు :—ఇతర రాష్ట్రాలవారు ఏమేమి చేసారో ఆ ఇన్ఫర్మేషన్ కొరకు మేము వ్రాసాము. ఆ రాష్ట్రాలనుంచి ఇన్ఫర్మేషను వచ్చిన తరువాత చేస్తాము.

Sri A. Sreeramulu :—This issue is pending since 1956 eversince the State was formed. Mr. Vavilala Gopalakrishnaiah also brought a non-official Bill on that subject. It is time the Chief Minister should expedite and see at least that a small Bill can be introduced before the end of the session, so that some amenities can be given to Press Reporters.

శ్రీ జె. వెంగళరావు :—నేను ప్రయత్నం చేస్తాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—20 సంవత్సరాలనాడు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు ఇచ్చింది 1956 లో సెంట్రల్ గవర్నమెంటు లెజిస్లేషను చేసిన తరువాత రాష్ట్రాలను కూడా ఇటువంటి బిల్లులను శాసన సభలలో తీసుకొని వచ్చి చట్టాలను తయారు చేయమని సలహాలు ఇవ్వడం జరిగింది. 20 సంవత్సరాలు అయినా ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోకపోవడానికి గల కారణం ఏమిటి? తరువాత ప్రెస్ రిపోర్టర్సు కేవలం మన ఉపన్యాసాలు పబ్లిష్ చేయడమే కాకుండా బ్యాడ్ మోటివ్‌తో కాకుండా మంచి కామెంట్సుతో పబ్లిష్ చేయడానికి అవకాశం కల్పించడానికి ఆ బిల్లులో పొందుపరుస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—తొందరలో తేవడానికి ప్రయత్నం చేస్తాము. అది వచ్చినప్పుడు మీరు సలహాలు ఇవ్వండి. మీరు ఏమి చేయమన్నా నాకు అభ్యంతరం లేదు.

Sri C.V.K. Rao:— Regarding immunity, it is stated that they were not conferred any privilage in respect of the publication so far as the criminal law of the land is concerned. అంటే గవర్నమెంటు ఇంకా ఈ ప్రెస్ రిపోర్టర్సును తమ క్రింద ఉంచుకొని చేయాలని అనుకొంటున్నదా? మీరు సదుద్దేశాన్ని స్పష్టంగా ప్రకటించాలని, కొన్ని సాంప్రదాయాల రీత్యా కూడా వారి విషయంలో చాలా జాగ్రత్త గావ్యవహరించాలని నేను చెబుతున్నాను. దానికి మీరు ఏమంటారు?

శ్రీ జె. వెంగళరావు:— నేను ఏమీ అనలేదు కదా. బిల్లు తీసుకొని రమ్మన్నారు తీసుకొని వస్తాము. తీసుకొనివచ్చి మీ ముందు పెడతాము. మీరంతా ఎట్లాగ చెబితే అట్లాగే చేద్దామని అంటున్నాను.

శ్రీ సి.వి.కె. రావు:— ఈ సెషనులోనే తెస్తారా?

శ్రీ జె. వెంగళరావు:— ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ సి.వి.కె. రావు:— ప్రెస్ రిపోర్టర్సుకు ఎటువంటి రిపోర్టులు వెళ్ళడం లేదు. బిల్లులమీద కాపీలు ఉంటే అవి సంపాదించుకొంటున్నారు. వారికి సీటింగు ఎరేంజిమెంటు కూడా బాగుండలేదు. వారికి ఆ సదుపాయాలు కలుగజేస్తారా?

శ్రీ జె. వెంగళ రావు:—మేము ప్రస్తుతం ఇస్తున్నవి. (1) Room with telephone is provided in the Assemblp build-ing for the use of the accredited correspondents of the press during the meetings of the Assembly.

(2) Passes for the admission to the Press Gallery are issued to each Press Correspondent to cover the Proceedings of the House.

(3) One set of papers laid on the Table each day, is supplied to the Correspondents.

(4) A set of answers to starred question etc. is supplied to them after question hour is over.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— అవి ఇమ్యూనిటీసు కాదు ఫెసిలిటీసు.

శ్రీ జె వెంగళ రావు:— ఇప్పుడు ఏమి ఇస్తున్నారంటే—ఇస్తున్నవి చెప్పాను.

Sri A. Sreeramulu;–I am glad because that was the question put by me. This question came up the other day about their facilities. I want to know who is giving these press Gallery passes. Whether there is any Accredition Committee? I think it is the Hon. Speaker that will have to do that. Who is giving those passes to press reporters?

Sri J. Vengal Rao: – The Assembly Secretariat and Secretary will give. We have nothing to do with it.

Mr. Speaker:— They apply to the Speaker. There is a Short Notice Question circulated. It is postponed to 7-2-1975.

ANNOUNCEMENT

re · Time for receipt of amendment to A.P. Commercial Crops (Special Assinment) Bill, 1975

Mr. Speaker:— I have to announce to the House that the amendments to the Andhra Pradesh Commercial Crops (Special Assesment) Bill, 1975 (as reported by the Select Committee) will be recived upto 9 A.M: tomorrow, the 6h February, 1975.

BUSINESS OF THE HOUSE

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, నిన్న ఒక క్వశ్చన్ నేను తీసుకొని వచ్చాను అది పంచాయతీల, జిల్లా పరిషత్తుల చట్టానికి సవరణ గురించి. ఎన్నికల విషయంలో చూస్తాము అని ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. సాయంత్రం ప్రాంతీయ వార్తలలో ఈ ప్రశ్నకు సప్లమెంటరీలు వేసిన వారి పేరులు వచ్చాయి. కాని ప్రశ్న వేసిన నా పేరు రాలేదు. ఇక్కడ కొంత ఇగ్నోర్ చేస్తున్నారు. కొన్ని పేపర్లలో సరిగా రావడం లేదు. ఎవరైతే క్వశ్చన్సు వేస్తారో, ఎవరైతే మాట్లాడుతారో ఆ పేర్లనీ వచ్చేట్లుగా చూడాలని కోరుతున్నాను.

శ్రీ సి.వి కె. రావు :—అధ్యక్షా, నేను మూడవ తేదీన 341 ఇచ్చాను. 10·00 a. m.

Mr. Speaker ;—That has been disallowed. I will discuss later on.

Sri C·V.K.Rao:— The liberty of the people is being affected in this indiscriminate manner. Such things are happening. What is the purpose we serve as legislators. There must be purpose. · Men are

being vindictively treated. This is an august body sitting here and when I give 341 notice it is disallowed. In zero hour we are free and I have the right 341 is not intended to give a handle to the executive to throw it out. When a person who is bringing particular justified matter before the public and the legislator is being hauled up and harassed and searches are being made behind our legislators' quarters, I don't know how yow are being directed. Let not the office interfere with 341.

Mr, Speaker:— I will look into the matter.

Sr. M. Omker;— what about my 341 notice, Sir.

Mr. Sepaker:— I will look into it.

Sri A. Sriramlu:—341 is a substitute for the zero hour where there will be an oppotunity for ever member to raise a matter of urgent public importance. Since it has become difficult for Ministers to answer Rule 341 has been introduced. I request you to be a little more liberal in dealing with the notice of 341. They are intended to elicit information urgently on a matter of public importance.

Mr, Speaker ;— I will try to be as liberal as possible.

శ్రీ వంకా సత్యనారాయణ:- సిటీలో జరిగిన ఘటన రెజిలింగ్‌లో స్టాబింగ్ గురించి.

Mr. Speaker: - With regard to tho wrestling I have not allowed. I said the Police have taken immediate action. lathi-charge was complained.

Sri Vanka.Satyanarayana: After stabbing incident, there was lathi-charge. We should be informed of it.

Mr. Speaker:— I will inform you.

శ్రీ వంకా సత్యనారాయణ:— అధ్యక్షా, జీరో-అవర్‌కు చాలా ఇంపార్టెన్స్ ఉంది. మంత్రిగారికి అవకాశం ఇవ్వటానికి– దాని స్థానంలో 341 పెట్టాను. 341 పది రోజులదాకా రాకపోతే ఎట్లా? what is the use of 341, Sir.

Mr. Speaker:—I shall discuss on that and try to be as liberal as possible.

శ్రీ బి. ఎల్లారెడ్డి (ఇందుర్తి):—అధ్యక్షా, జీరో అవర్ స్థానంలో 341 వచ్చింది. అందరికి 341 నోటీసులు డిస్‌ఎలౌ చేస్తే ఎట్లా? మీరు డిస్‌ఎలౌ చేయకూడదు మీరు ఎలా చేస్తూ ఉండాలి.

Mr. Speaker:—I said that I shall be very liberal. I shall try to do it.

Sri N. Venkataratnam:— Before I get into this Call Attention, I want to say about 341. This hon. Chair knows' that in order to help the members the zero hour had been removed and in its place 341 was introduced. We are giving 341s and it is being disallowed in the office. When 341 was given, the member may be given an opportunity to explain it. Afterwords that can be decided whether to allow it or disallow it.

Mr. Speaker:—I will examine this matter and try to be as liberal as possible, so that the members may be effective in these matters in the House.

CALLING ATTENTION TO MATTERS OF PUBLIC IMPORTANCE

re : Indiscriminate Levy of Paddy on the Ryots

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, ఈ లెవీ విషయం రైతులందరిని చాలా కలవర పరుస్తున్న సమస్యగా ఉంది. ప్రభుత్వం లెవీ విధించే విధానంలో ఒక ఫిక్సెడ్ ప్రొసీజర్‌గాని పద్ధతిగాని లేకుండా ఉంది. మాగాణి భూములలో పాత మాగాణి భూములున్నవి కొత్త మాగాణి భూములు ఉన్నవి. టెయిలెండ్ లాండ్స్ ఉన్నవి. అందరికీ యూనిఫారమ్ లెవీ విధించడం జరుగుతున్నది. టెయిలెండ్ లాండ్స్‌లో పంట పండకపోతే వారికి లెవీ తీసివేస్తామని అంటున్నారు కాని, అది రెవిన్యూ ఇన్స్పెక్టర్, కరణము, తహశీల్దార్ దయాదాక్షిణ్యాలమీద కరప్షన్‌మీద ఆధారపడి ఉంది. కొంతమంది రైతులకు పండకపోయినా—వారు బయటినుండి అయినా కొని యీ లెవీ ఇవ్వకతప్పదు అని రైతులను చాలా బాధపెడుతున్నారు. మన ప్రభుత్వం ఏమి చెబుతున్నది? యీ లెవీ ఎందుకు విధిస్తున్నామంటే, లీన్ పీరియడ్‌లో తక్కువ ధరలకు సామాన్యరైతులకు ఆహారధాన్యాలు అందజేయాటానికి లెవీ విధిస్తున్నామని మన ప్రభుత్వం అంటున్నది. అయితే అది యీనాడు జరుగుతున్నదా? లేదు ఈనాడు ఎక్సెస్ ధాన్యం మార్కెట్‌లోకి వచ్చే యీ పీరియడ్‌లో బియ్యం ధర కిలో 3 రూ. 3న్నర దాకా పెరిగిపోయింది. ఈ లెవీ ద్వారాగాని, ప్రొక్యూర్‌మెంట్ ద్వారా గాని ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని యీనాడు పంపిణీ చేయటానికి—యీ పంపిణీ విధానాన్ని ప్రభుత్వం చేపట్టటం లేదు. పంచదారకు జరిగినట్లు దీనికీ జరుగుతున్నది. పంచదారకు డబుల్‌స్టాండర్డ్ సిస్టమ్ అనుసరించారు. ఈ పేడీ విషయంలో కూడ అదే జరుగుతున్నది. ఫెయిర్ ప్రైజస్ షాప్‌లో బియ్యం కిలో 1.65. 1.75. పై, అమ్ముతుంటే. బయట బజారులో కిలో మూడు మూడున్నర రూపాయాల దాకా ఉంది. అయినా, దానిని ప్రభుత్వం చూస్తూనే ఊరుకొంది. ఈ విషయంలో ప్రభుత్వం ఫెయిల్ అయినప్పుడు ప్రజలకు ప్రొక్యూర్‌మెంట్ ధరకు కొద్దిగా లాభం వేసుకొని ఇవ్వలేనప్పుడు యీ లెవీగాని, యీ ప్రొక్యూర్‌మెంట్‌గాని ప్రభుత్వం ఎందుకు చేస్తున్నట్లు? ప్రభుత్వం ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ధాన్యం తీసుకొని, అది కన్‌జూమర్ దగ్గరకు చేరేటప్పటికి రెండు, మూడు చేతులు మారుతున్నది. మొదలు, మిల్లర్స్‌కు ఇవ్వాలి. వారు అనవసరమైన మధ్యదళారీలు. మొదలు మిల్లర్సుకు ఇవ్వాలి అన్నారు. మిల్లర్సు ప్రభుత్వానికి ఇవ్వాలి అన్నారు. ప్రభుత్వం వారు మన ప్రజలకు ఇవ్వాలి. మనం ఫుడ్ కార్పొరేషన్‌కు ఇచ్చేటప్పటికి—వారు క్వింటాల్‌కు 40, 42 రూ. లు అడ్మినిస్ట్రేటివ్ చార్జెస్ హేండలింగ్ చార్జెస్‌వేసి ఇవ్వటంవల్ల—మనం కిలో 1.80 పై. లకుగాని ప్రజలకు ఇవ్వలేకపోతున్నాము. ఓపెన్ మార్కెట్‌లో ఇవాళ కిలో బియ్యం 3 రు; 3న్నర రూపాయలు అమ్ముతున్నది. పేడీ ఒక్కొక్క క్వింటాల్‌కు—బస్తామీది—ప్రభుత్వముకు ఇచ్చే రేటుకు మార్కెట్‌లో ఉన్న రేటుకు 30, 40 రూపాయలు తేడా ఉన్నది. ఒక ఎకరానికి 20 బస్తాలు పండించే రైతు అందులో 6 బస్తాలు ప్రభుత్వానికి ఇవ్వవలసి ఉన్నది. 20 బస్తాలు పండనటువంటి రైతు ఈ ప్రభుత్వానికి లెవీ ఇచ్చినతరువాత అతడికి ఏమీ మిగులకుండా పోతుంది. అతడు ప్రభుత్వానికిఇచ్చే 6 బస్తాలు మార్కెట్‌లో అమ్ముకుంటే 6 బస్తాలకు 30 రూ. చొప్పున 180 రూ. లు అదనంగా అతనికి వస్తుంది. అంటే—ఆ 6 బస్తాలు ప్రభుత్వానికి ఇవ్వటంవల్ల రైతు ఆ విధంగా నష్టపడుతున్నాడు. ఎకరానికి 20 బస్తాలు పండే మాగాణి ప్రతి ప్రాంతంలో లేదు. అయినప్పటికీ ప్రతిచోట

యూనిఫారమ్‌గా లెవీ విధిస్తున్నారు. అది ప్రభుత్వం మానాలి. ఆ భూమిలో పండే ధాన్యం పంట బట్టి లెవీ విధించాలి. లెవీ విధించిన తరువాత ప్రొక్యూర్‌మెంట్ చేయాలి. లెవీ ఇచ్చిన తర్వాతకూడ వీరు హోర్డు చేస్తున్నారు. దానిని బయటకు తీసి ప్రజలకు సప్లయి చేయాలనే ఉద్దేశ్యంలో ప్రభుత్వం తీసుకొంటున్నదని ప్రభుత్వం చెబుతున్నది. అది కూడా నిజంగా జరుగుతున్నదా? ప్రొక్యూర్‌మెంట్ మాత్రం జరుగుతున్నది. ప్రొక్యూర్‌మెంట్‌లో రైతులకు కావలసిన అవసరాలను మించి ఉన్నట్లయితే అది ప్రభుత్వం తీసుకొంటాము అంటున్నారు. రైతులకు కావలసిన అవసరాలు ఏమిటి-అన్నది ఇంతవరకు ప్రభుత్వం నిర్ణయం చేయలేదు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ ఇచ్చిన కరపత్రము చదివి వినిపించాను. ఒక్కొక్క రైతుకు ఉన్న అవసరం ఏమిటి? ఎంత అయితే రైతుకు సరిపోతుంది అన్నది ప్రభుత్వానికి తెలియదు ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, కలెక్టర్ ఇష్టం వచ్చినట్లు-వారు ఎంత ఇవ్వమంటే అంత రైతు-తనకు ఉన్నా లేకపోయినాసరే - ఇవ్వాలి.
10-10 a.m. వాళ్ల దగ్గర ఉన్నాసరే లేకపోయినా సరే ఆ విధంగా హోర్డు చేయడం జరుగుతోంది. ఇది హోర్డర్‌ను ఎంకరేజ్ చేస్తున్నట్లుగా భావించవద్దని మనవి చేస్తున్నాను. ఈనాడు రైతుల పరిస్థితి తమకు తెలుసు. పండించడానికి ఎంత కష్టపడుతున్నారో తమకు తెలుసు. వారి దగ్గర ఉన్న నిలవ ధాన్యాన్ని బలవంతంగా గోళ్లాడగొట్టి వసూలు చేస్తున్నది. రైతుల దగ్గర నుంచి కొని నిలవ చేసే కమీషన్ ఏజెంట్స్, రైతుల దగ్గర నుంచి కొని ప్రభుత్వానికి యివ్వకుండా ఎక్సెస్‌గా నిలవ చేసే మిల్ ఓనర్ వీళ్లు దరు హోర్డర్స్. వీరిద్దరి మీద ప్రభుత్వం చర్య తీసుకోకుండా రైతుల దగ్గర నుంచి బలవంతంగా వసూలు చేసి రైతులకు చాల ఆందోళన కలుగ చేస్తున్నది. మిల్లర్స్ అనేవి పెద్ద బిజినెస్‌గా తయారైంది. ప్రభుత్వానికి ఒక రేట్‌లో సప్లయి చేస్తున్నారు. ఓపెన్ మార్కెట్‌లో వారి యిష్టం వచ్చినట్లుగా రేట్స్ పెంచేస్తున్నారు. ఈ నాటికి ప్యాడీ ధర రూ. 135, 140 దాకా పెరిగిపోయింది. ఇది కేవలం మిల్లర్స్ డిక్టేట్ చేస్తున్నారు. మార్కెట్‌ను ఈ పీరియడ్‌లో యిట్లా పెట్టేటట్లయితే యింక రెండు మూడు మాసాలు పోయిన తరువాత ప్యాడి ధర రూ. 170 దాకా పోయే ప్రమాదం యున్నది. మార్కెట్‌నంతా మిల్ ఓనర్స్ చేతులలోకి ప్రభుత్వం రావాలని యిస్తున్నట్లుగా మనం భావించవచ్చు. మిల్ ఓనర్స్ అనేది డబుల్ సిస్టం ఈ డబుల్ సిస్టమ్‌ను తీసి వేయవలసిన అవసరం యున్నది. పల్లెటూళ్లలో అనేక రకాలైన కంప్లయింట్స్ వస్తున్నాయి. పంట పోయినా కూడ వసూలు చేస్తున్నారు. అక్కడ యిది పట్టించుకొనే అధికారులు ఎవరూ లేరు. దీనికి జిల్లాలో ఒకటి, తాలుకాకు ఒకటి సెల్స్ వేసి యిందులో ఎంత నిజం ఉన్నదనే విచారణ చేసి వసూలు చేస్తే సరిపోతుంది. ఏ రైతులు అయితే ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారో ఆ రైతుల దగ్గర నుంచి బలవంతం చేసి వసూలు చేయడం మంచిది కాదని నేను ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను.

శ్రీ ఎస్. పాపిరెడ్డి:— ప్రభుత్వం లెవీ వసూలు చేసే విధానంలో యిన్ని ఎకరాలు దాటితే ఎకరాకు యింత యివ్వాలని నిర్ణయం చేశారు. మా ప్రకాశం జిల్లాలో మెట్ట ప్రాంతాలలో వర్షాలు చాల ఆలస్యంగా పడినందువల్ల జులై ఆగస్టు నెలలో వేయవలసిన నాట్లు అక్టోబరు నెలలో వేయబడినాయి అందువల్ల యిప్పుడు కోసే రోజులు వచ్చినాయి. అనుకూల వాతావరణంలో నాట్లు పడినందువల్ల తెగుళ్లు విపరీతంగా

వచ్చి ఎకరాకు నాలుగు బస్తాలు 5 బస్తాలు, 6 బస్తాలు, కొన్ని ఎకారాలు అసలు పండనటువంటి పరిస్థితి ఏర్పడింది. మాకు ముఖ్యమైన ప్రాజెక్టు, మోపాడు ప్రాజెక్టు యున్నది. దానిక్రింద 15 వేల ఎకరాలు ఉంటే 15 వేల ఎకరాలలో అదే పరిస్థితి యున్నది. కలెక్టరుగారితో రైతులు వచ్చి చెప్పుకున్నారు. కలెక్టరుగారు చెప్పినది ఏమంటే – మీరు వెనుకబడిన జిల్లా కాబట్టి ధాన్యం చౌకడిపోలకు ఎక్కువగా కావాలని కోరుతూ ఉంటారు. పూర్తిగా పండినప్పుడు ప్రొక్యూర్‌మెంట్ లెవి కూడ సక్రమంగా యివ్వకపోయినట్లయితే చౌకడిపోలకు ఎక్కువ ధాన్యం కావాలని ప్రభుత్వాన్ని అడగడం కూడ కష్టంగా యున్నది. ప్రభుత్వం మా మీద నిర్బంధం చేస్తున్నారు. మీ జిల్లాలో ఎంత లెవి వసూలు చేశారు, వసూలు చేసిన దానిమీదనే మీకు ధాన్యం యివ్వడం జరుగుతుందని చెపుతున్నారు. అందుచేత ఖచ్చితంగా వసూలు చేయవలసిందే రూలు ప్రకారం అని చెపుతున్నారు. దానిమీద తాసిల్దారుకు అప్పీల్ చేసుకోడానికి అవకాశం యున్నది. తాసిల్దారు వచ్చి ప్రతి సర్వే నంబరు చూసి-ఎంత పండిందనే దానిమీద రిపోర్టు యిస్తారు. సర్వసాధారణంగా వెనుకబడిన ప్రాంతాలలో చాల ఆలస్యంగా వర్షాలు కురసినాయనే యదార్థం ప్రభుత్వానికి తెలుసు. సకాలంలో నాట్లు పడకపోయినట్లయితే తెగుళ్లు వస్తాయి. ఆ తెగుళ్లు సక్రమంగా నివారణ చేసుకోడానికి విపరీతమైన ఖర్చులు అవుతాయి. ఒకవేళ పండినా, 20 బస్తాలు పండే భూములలో ఎకరాకు 5,6 బస్తాలు మాత్రం పండుతున్నాయి. ఆ 5,6 బస్తాలు గవర్నమెంటుకు ప్రొక్యూర్‌మెంట్ లెవి ద్వారా యిచ్చినట్లయితే ఆ రైతు తినడానికి బ్లాక్‌మార్కెట్‌లో కొనాల్సిన పరిస్థితి తప్ప వేరే ఏమి లేదు. అందుచేత వెనుకబడిన ప్రాంతాలు వర్షాలు పడని ప్రాంతాలు, తెగుళ్లు పడినప్రాంతాలు దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాంతాన్ని లెవి నుంచి మినహా యించాలని కోరుతున్నాను. రెండవ విషయం, రైతులు 10, 12 సంవత్సరాల నాడు అమ్ముకొన్న భూములు, ఆ గ్రామాధికారులకు గిట్టనప్పుడు వాటిని అకౌంట్స్‌లో చేర్చినందువల్ల ఆ భూమి కూడ ఈ రైతు పేరితే ఉంటుంది. ఆ భూమిని కలుపుకొని నీకు యింత భూమి ఉన్నది కాబట్టి యింత లెవి చెల్లించాలని చాలమంది రైతులకు అక్రమం జరుగుతున్నది. ఇది తాసిల్దారుకు రిపోర్టు పంపించినా కూడ అమ్ముకొన్న భూమిని అతని ఎక్‌స్టెంట్ నుంచి మినహాయించడం జరుగలేదు. దానివల్ల చాలమంది రైతులు నష్టపడుతున్నారు. కరణాలు చేసే ఈ అన్యాయాలను సకాలంలో నివర్తించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా ప్రకాశం జిల్లాలో మెట్ట ప్రాంతాలలో చాల అలస్యంగా వర్షాలు పడినాయి కాబట్టి అటువంటి ప్రాంతానికి ఎగ్జంప్షన్ యివ్వాలని కోరుతున్నాను.

Sri A. Sriramulu :— Sir, I am opposing this levy system. I am opposing only the way in which it is levied. It is irrational and unscientific. For example, a cultivator who cultivates 2 1/2 acres of land need not give any levy. But if the cultivator cultivates 2 acres and 58 cents, he has to give levy at the rate of 3 bags per acre. I want to know what is the rational in fixing this rate of 3 bags per acre. My second Point is on what basis 3 bags per acre has been fixed? Is it taking into consideration the cultivator's expenses, his consumption

or the possible market surplus? After collection of this leavy, is it not the duty of the Government to see that local requirements are met first? There is no point in simply taking the levy and dump it in the Food Corporation of India godowns for export There are people depending upon the local production We do not know ultimately where this stock is going from the Food Corporation of India godowns I want to know (1) What is the rationale in prescribing 3 bags per acre? (2) what are the principles applied in collection of this levy from every cultivator who owns more than 2 1/2 acres? These are the two points on which the Hon'ble Minister may give clarification.

Sri Challa Subbarayudu: — Sir, there is a fixed procedure for fixation of demand and collection of levy. It is not correct that levy is imposed indiscriminately. Cultivators cultivating less than 2 1/2 acres with paddy are exempted from levy Cultivators cultivating 2 1/2 acres and more under paddy will be attracted by producers levy. The rate of paddy levy fixed for kharif 1974-75 season is as below.

	Under major irrigation source	Under other sources
2 1/2 acres to 5 acres.	3 qts. per acre	1 qt. per acre.
Above 5 acres upto and inclusive of 10 acres.	4 qts per acre	3 qts. per acre
Above 10 acres	5 qtls. per acre.	4 qts. per acre.

The Andhra Pradesh paddy Levy Order provides for exemption in case yield of Paddy in any whole survey number of recognised sub-division is less than 3 quintals per acre Besides owing to seasonal conditions or other natural calamities or due to any circumstances beyond the cultivators if the Collector is satisfied that it would not be reasonable to require the cultivators in any area to sell to Government the specified quantity of paddy, he may suo moto or on an application made by the cultivators reduce the quantity of paddy or totally exempt frm levy In view of these provisions the Collectors will exempt the cultivators from the levy or reduce the levy to be collected Even after harvest of the crop sufficient stocks of paddy are not arriving into the market and big cultivators are hoarding the stocks with the result the open market prices have gone up. According to the Andhra Pradesh Paddy and Rice Requisitioning of Stocks Order, the Collectors have powers to requisition the stocks if they are in excess of the requirments of the cultivators The Collectors are using the powers sparingly and judiciously. శ్రీరాములు గారు ఏ బేసిస్ పైన 2½ ఎకరాలకు యింత అని వసూలు చేస్తున్నారని అడిగారు ఓపెన్ మార్కెట్‌కు అంతా వదలి పెట్టినట్లయితే డిమాండ్ అండ్ సప్లయి బట్టి అడ్జస్ట్ అవుతాయి. వీకర్ సెక్షన్స్‌కు, లేక డెఫిసిట్ స్టేట్స్‌కు మనం హెల్పింగ్ హాండ్ యివ్వాలంటే we will have to procure some quantity either from the Millers or from the cultivators. రెండు పద్ధతులు అవలంభించడం జరిగింది ఇక్కడే కాదు, మిగతా రాష్ట్రాలలో కూడ మిల్ లెవి ఒకటి,

ప్రొడ్యూసర్ లెవి ఒకటి కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ యివన్నీ ఎకనమిక్స్ తీసుకొనే వ్యవహారం చేశారా అంటే-యివన్నీ ప్రొక్యూర్ మెంట్ ప్రైస్ ఫిక్స్ చేసేటప్పుడు వారు కన్సిడర్ చేస్తారు. అగ్రికల్చర్ ప్రైసెస్ కమిషన్ వారు, కోర్స్ రైస్‌కు మన స్టేట్‌కు సంబంధించినంతవరకు క్వింటాల్‌కు 74 రూపాయలు చేశారు. 10.20 a.m. వీకర్ సెక్షన్స్‌కు ధరలు తగ్గించాలన్నప్పుడు ప్రొడ్యూస్ చేసిన ఎంప్టెక్ స్టాక్స్, సర్‌ప్లస్‌ను ఒక ఏజెన్సీ ద్వారా, ప్రాపర్‌గా డిస్ట్రిబ్యూట్ చేయాలి. లెవీ కొంత అయినా చేసి, వీకర్ సెక్షన్స్‌కు ఆయా ఏరియాస్‌లో సప్లయ్ చేయవలసిన అవసరమున్నది. అటువంటప్పుడు ప్రొడ్యూసర్స్ లెవీ, మిల్ లెవీ పద్ధతి మన రాష్ట్రంలోనే కాదు, యితర రాష్ట్రాలలో కూడా చేశారు. ప్రైసెస్ హెచ్చుగా వున్నవని ప్రొడ్యూసర్స్ లెవీ ఫిక్స్ చేసినది మాత్రం-యిది ప్రస్తుతం మార్కెట్ రేటు కంటే తక్కువగా వున్నది. నిజమే, ఫెయిర్ ప్రైస్ షాప్స్ ఎక్కువ కావాలి. ఇట్లా కలెక్టు చేసి, డిస్ట్రిబ్యూట్ చేయాలన్నప్పుడు రైతులు కొంత శాక్రిఫైస్ చేయకతప్పంది కాదు. అందుచేత రెండున్నర ఎకరాలకు మించిన వారిని-ఎవరి రిక్వైయిర్‌మెంటు అయినా రెండున్నర ఎకరాలవరకు వుంటుంది కాబట్టి, మూడు నాలుగు క్వింటాల్స్ అని చెప్పడం జరిగింది. ఇంక దీ-కి సంబంధించిన డిస్క్రిషనరీ పవర్సు కలెక్టర్సుకు యివ్వడం జరిగింది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, ఈ ప్రభుత్వ విధానానికి మేము వ్యతిరేకం కాదు. ఇది యింకా గట్టిగా ప్రభుత్వం చేయాలని చెబుతూ, రైతుల నుంచి ప్రొక్యూర్ చేసేటప్పుడు మాత్రం రైతు అవసరాలకు మించి ఎక్కువగా వుంటే తీసుకుంటామని అన్నారు; దానికి ఎవరూ అభ్యంతరం చెప్పడంలేదు. అయితే రైతు అవసరాలు ఏ బేసిస్‌పైన నిర్ణయించారు? రైతు కుటుంబంలో వున్న మెంబర్సు సంఖ్యను బట్టా? వారికివున్న ఖర్చులను బట్టా? ఏ బేసిస్‌పైన యిది నిర్ణయించారు? రైతులకు మనలాగా జీతాలు లేవు. వ్యాపారాలు లేవు. ఈ ధాన్యమే వారి ఆస్థి. సంవత్సరమంతా వారు దీనిపైనే జీవనం చెయ్యాలి. మరి, ఏ బేసిస్‌పైన ప్రభుత్వం నిర్ణయం చేస్తున్నది?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—లెవీకి సంబంధించినంత వరకు రెండున్నర ఎకరాలకు మించిన వారంతా కూడా యివ్వవలసిందే. ఇంకొక మాట కూడా చెప్పారు. ప్రొడ్యూసర్స్ లెవీ తీసుకున్న తరువాత కూడా వారు ఇంకా కొంత అదనంగా తీసుకున్నారు అన్నారు, అది వాస్తవం కాదు. ప్రొడ్యూసర్స్ లెవీ తీసుకోవడానికి మించి యితర విధాలుగా చేయడంలేదు. కాకపోతే, ఎక్కడయితే స్టాక్సు హోర్డు చేశారు అన్నప్పుడు-అటువంటిది మిల్లర్సువద్ద కావచ్చు, కల్టివేటర్ వద్ద కావచ్చు-రిక్విజిషన్ చేయడానికి అవసరం వచ్చినప్పుడు ప్రభుత్వం చేయవచ్చు. అటువంటి చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నది. ఇకమీదట కూడా తీసుకోవచ్చు. రైతులు జీవితమంతా దీనిపైనే ఆధారపడి బ్రతకాలి అన్నారు. వీకర్ సెక్షన్‌కు సప్లయ్ చేయాలన్నప్పుడు, యీ విధంగా చేయకపోతే సఫిషియెంట్ క్వాంటిటీని

ప్రొక్యూర్ చేసి డిస్ట్రిబ్యూట్ చేయడానికి వీలు వుండదు. అందుచేత యీ బేసిస్ పెట్టడం జరిగింది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :-ఇప్పుడు ప్రభుత్వం వారు చెప్పినదాని ప్రకారం 25 పర్సెంట్ కంటే ఎక్కువ కవర్ చేయలేకపోయినాం అనేది ప్రభుత్వంవారే ఒప్పుకుంటున్నారు. 3, 4 రూ.లు అమ్ముతున్నప్పుడు ఫెయిర్ ప్రైస్ షాప్స్ ఇంక్రీజ్ చేశారా? ఎందుకు చేయలేదు? ముందు ప్రభుత్వంవారు డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను సక్రమంగా ఏర్పాటు చేయాలి. ఇక్కడ నుంచి తీసుకుని ఇతర రాష్ట్రాలకు యిస్తున్నాం, ముందు ముందు ప్రజలు చచ్చిపోకుండా చేస్తాం అంటే-ప్రజలు యిప్పుడు చచ్చిపోతున్నారు. అందుకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :- ముందు సేకరణ జరిగితే తరువాత డిస్ట్రిబ్యూషన్ జరుగుతుంది. సేకరణ విషయంలోనే యింత ఆందోళన జరిగితే డిస్ట్రిబ్యూషన్ యింక ఎట్లా చేయగలం? ఇతర రాష్ట్రాలకు, డెఫిసిట్ స్టేట్స్‌కు సంబంధించి సెంట్రల్ పూల్‌కు మనం యివ్వవలసి ఉంటుంది. పోయిన సంవత్సరం మూడు లక్షలు వారు టార్గెట్ ఫిక్స్ చేశారు. అదేవిధంగా యిస్తున్నాం ఇతర రాష్ట్రాలలో వున్న పరిస్థితులనుబట్టి వారిని కష్టసమయంలో ఆదుకోవలసిన ధర్మం మనకు వున్నది అందువలన, అవకాశం వున్నంతవరకు, యీ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వ్యవహరిస్తున్నది.

శ్రీ యస్ పాపిరెడ్డి :- అధ్యక్షా నేను స్పష్టంగా అడిగినదానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. ప్రకాశం జిల్లా మెట్ట ప్రాంతాలలో అకాలంలో వర్షాలు పడి తెగుళ్ళు వచ్చి ఎకరానికి నాలుగైదు బస్తాల కంటే పండలేదు, అక్కడ ఎగ్జంప్టు చేస్తారా? గ్రామాధికారులు ఎక్‌స్టెంట్ నిర్ణయించడంలో పది సంవత్సరాల క్రిందట అమ్ముకున్నవాటిని కూడా-10-1 లిస్టు ఛేంజ్ కాకపోవడంవల్ల వేస్తున్నారు. ఇటువంటి కేసులు స్పెసిఫిక్‌గా తీసుకువస్తే మినహాయిస్తారా?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :- మినహాయింపుల విషయంలో The Collector is fully competent and fully empowered. అందువల్ల వారు ట్రాన్స్‌ఫర్ చేయకపోతే ఆయనకే సంబంధం వుంటుంది.

శ్రీ ఎ. శ్రీరాములు :-మంత్రిగారు మా అభిప్రాయాలు సరిగా అవగాహన చేసుకోవడంలేదు. మేము అడిగింది - ఎకరానికి మూడు బస్తాలు ఫిక్స్ చేశారు; ఇది ఏ బేసిస్‌పైన ఫిక్స్ చేశారు? దీనిని స్టడీ చేశారా? లేక అర్‌బిట్రరీగా చేశారా? దీని బేసిస్ ఏమిటి? సమాధానం చెప్పాలి.

రెండవది రెండున్నర ఎకరాలవరకు ఎగ్జంప్షన్ వుంది. కాని రెండెకరాల అరపై సెంట్లు వుంటే ఆ రైతు ఆ పైన పది సెంట్లకు యివ్వవలసి వుంటుందితప్ప, మొత్తం ఎక్‌స్టెంట్‌పై లెవీ కలెక్టు చేస్తున్నారు; దీనిలో వున్న రేషనల్ ఏమిటి?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—రెండున్నర ఎకరాలకు మించి వున్నది పది సెంట్లు కావచ్చు, 30 సెంట్లు కావచ్చు, మొత్తం పై వేస్తున్నారు అంటే హి కెన్ ఎఫక్ట్ టు కంట్రిబ్యూట్ అన్నది వున్నది. మినహాయింపు రెండున్నర ఎకరాల లోపల వున్నవారికే.

మిస్టర్ స్పీకర్:—అదనంగా వుంటే ఇవ్వాలిగదా.

శ్రీ చల్లాసుబ్బారాయుడు :—అదనంగా అని కాదు.

Mr. Speaker :- If it is 2 acres 60 cents ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—నిజమే, ఎగ్జంప్టుచేస్తే ప్రొక్యూర్‌మెంటు యింకేమి వుంటుంది ?

Mr. Speaker :-The question asked is why not exempt for 2 1/2 acres?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, దీనిపై వన్అవర్ డిస్కషన్ ఎలౌ చేయండి, ఇది రాష్ట్రంలో బర్నింగ్ టాపిక్, చాలా ముఖ్యమైన విషయం.

Mr. Speaker:—I will invite your attentions to the Rules that there is no provision for discussion on a Call Attention Motion. 10-20 a.m.

Rule 73 says:—

"A member may, with the previous permission of the Speaker, call the attetion of a minister to any matter of urgent public importance and the Minister may make a "brief statement" or ask for time to make a statement at a later hour or date.

(2) "There shall be no debate on such statement at the time it is made."

Now, therefore there shall be no debate· The practice, and precedent and the way in which the Rule is understood so far and enforced is that only those Members who have given the Call Attention Motion alone will be allowed to put a question by way of clarification, and other Members will not be allowed to put any question· Othewise it turns into a Question Hour.

Sri C.V·K.Rao:— In that case the Rules.....

Mr Speaker:— We may discuss to amend these Rules, that is a different matter. You give a notice for that. But now no more questions will be allowed.

Sri C.V.K. Rao:-There are discretionary powers with the Hon· Speaker. Where there is an emergent matter of public importance, and where the minds of members are agitated, you can exercise your discretionary powers.

On previous occasions it was so used. For a privilege motion you were kind enough to give opportunity to the ones who were not singatories to the Privillege Motion.

Mr. Speaker: - So far this has been the practice. If the Hon'ble Members want that this Rule should be revised, that can be done. Even in Parliament I think, if 15-20 Members give notice to a Call Attention, the number has been restricted, for the time to be used for other items.

Sri. C.V.K. Rao: - You may kindly verify whether or not, in Parliament such as those Members are also allowed who are not signatory to a Call Attention Motion.

Mr. Speaker:— I will get it done, and let the House know, if there is any such provision.

Sri C. V. K Rao: — Your predecessor had ruled that the Minister's statement would be an elaborate one.

Mr Speaker : – No, no, the Rule says, "The Minister may make a brief statement" not an elaborate one. It has to be brief,

Sri C.V.K. Rao: - Another point Sir, your predecessor had ordered to give us a typed copy of the statement which he was going to make.

Mr. Speaker:— I will examine all these things and see that these are made effective.

శ్రీ వి నాగేశ్వరరావు (నందిగామ) :—ఇది అత్యవసర ప్రజాప్రాముఖ్యం గలిగిన విషయం కాబట్టి. యీ క్లారిఫికేషన్సుకు సమాధానం చెప్పడానికి అవకాశం లేదు అంటున్నారు. అట్లా అయితే కనీసం ఒక గంట దీనిపై డిబేటుకు అవకాశం యివ్వవలసినదిగా నేను కోరుతున్నాను.

Mr. Speaker:—That is a different aspect.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మీరు చెప్పింది కరక్టు. బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ముందుగా యిస్తే మెంబర్సు సప్లిమెంటరీస్ అడగడానికి అవకాశం వుంటుందని అనుకున్నాం.

Mr. Speaker—It will be very difficult for me to exercise.

శ్రీ ఎ. శ్రీరాములు :—మంత్రిగారు సమాధానం చెబుతూ మధ్యలో ఆగిపోయినారు. రెండున్నర ఎకరాలు, రెండెకరాల అరపై పెంట్లు అన్న విషయం చెబుతూ మధ్యలో ఆగిపోయినారు. తరువాత చెప్పమనండి.

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—ఇప్పుడు ఎగ్జంప్షన్ ఏమీ లేదు.

మిస్టర్ స్పీకర్ :—వారు ఎగ్జంప్షన్ గురించి ఎగ్జామిన్ చేయమన్నారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—తమరు ఇక్కడనే ఒక నిర్ణయం తీసుకోవచ్చు ఒక గంట డిస్కషన్ దీనిపై జరపడానికి అవకాశం యివ్వాలి. ఇది అందరికీ సంబంధించిన అతిముఖ్యమైన విషయం, మంత్రిగారు ఒప్పుకుంటే మనం రేపో, ఎల్లుండో పెట్టుకోవచ్చు.

Mr. Speaker:—We will examine denovo and may recast the Rules.

శ్రీమతి డి. భానుతిలకం (కొత్తపేట):—అధ్యక్షా, మేం మా కాన్‌స్టిట్యూయెన్సీస్‌కువెళ్ళి తలెత్తుకుని తిరగలేకపోతున్నాం. ఈ విషయంపై ప్రజలు వూరుకునేటట్లులేరు. దీనిపై మేము రెండుగంటలయినా డిస్కస్ చేయడానికి మీరు అవకాశం ఇవ్వాలి. ప్రభుత్వం వారు ఖచ్చితంగా ఒక ప్రకటన చేయాలి. రెండు మూడుగంటలయినా అవకాశం యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—నాకు అభ్యంతరం లేదు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:—టైము చెప్పమనండి.

శ్రీ వి. శ్రీకృష్ణ: దీనికి నోటీసు యివ్వడం, బిజినెస్ అడ్వయిజరీకమిటీలో ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది.

re: Increased mosquito menace in the state (Postponed to 7.2.75)

Mr. Speaker:—This Call Attention is postponed to 7-2-1975. It seems the Health Minister has sustained some minor injury. He sought my permission for postponement and granted.

re: Abolition of Cotton Marketing Yard at Guntur.

శ్రీ ఎన్. వెంకటరత్నం:— అధ్యక్షా, మన రాష్ట్రంలో యీ ప్రత్తి ఉత్పత్తి చాలా పెరిగింది—అనేటటువంటి విషయం అందరికి తెలిసినదే మన ముఖ్యమంత్రి గారు కూడా అంగీకరించారు, ప్రత్తి ఉత్పత్తి చాలా పెరిగింది. ఈ ఉత్పత్తి నుంచి మనంచాలా విదేశీ మారకద్రవ్యం కూడా వచ్చే అవకాశం కూడా వుంది. మన ముఖ్యమంత్రిగారు ఇక్కడ హైదరాబాదులోనే ఒక మీటింగులో మాట్లాడేటప్పుడు—ఆలిండియా ఫెడరేషన్ అఫ్ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు—ఆ మీటింగులో వారు మనవిజేసినదేమంటే—108 మిలియన్ కెజీస్ మనకు అవసరంవుంటే యీనాడు మన రాష్ట్రం ప్రొడ్యూస్ చేసిన ... 27 మిలియన్స్‌మాత్రమే అని మనవి జేశాడు. అదేగాకుండా, యీనాడు యీ ప్రత్తి పండించడానికి రైతులు పడుతున్న బాధ ఎంతో వుంది, పెస్టిసైడ్స్ దొరకడంలేదు, సరియైన విత్తనం దొరకడం లేదు. వరలక్ష్మి కావాలంటే ఎక్కడనుంచో — మైసూరు కూడా వెళ్ళి వస్తున్నారు, అది కూడా నకిలి విత్తనం వస్తున్నది. ఇన్ని బాధలు అధిగమించి రైతులు ప్రత్తి పండిస్తున్నారు, ఈ ప్రత్తి ఉత్పత్తి అయితే పెరుగుతున్నది గాని, దానికి సరియైన మార్కెట్ మాత్రం రావడం లేదు. పోయిన సంవత్సరం కూడా ఈ విషయంపై సరైన ధర రావడం లేదని 10-40 a.m.
ఆందోళన జరిగింది. తరువాత కాటన్ కార్పొరేషన్ అఫ్ ఇండియా వారు తరువాత ఫీల్డ్ లోనికి వచ్చి కొంత ధర నిలబెట్టారు. పొగాకు, ప్రత్తికి ఒకరకమైన సామ్యం ఉంది. రాష్ట్రం మొత్తం మీద పొగాకు కొనుగోలు అంతా అరడజను కంపెనీల చేతులలో ఉంది. వారందరూ కలిసి ధరను తగ్గించవచ్చు. పెంచనూ వచ్చు. అట్లాగే

ప్రత్తి విషయం కూడా తయారైనది. ఇది కమిషన్ ఏజెంట్ల చేతులలో ఉంది వారందరూ ఏకం అవుతారు. ధర నిలబెట్టాలంటే నిలబెడతారు. లేకపోతే పడగొడ తారు. మార్కెటులో స్లంప్ వచ్చిందని గుంటూరులో ప్రత్తి ఉత్పత్తిదారుల మహా సభ జరిగింది. రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రులు అనేక మంది వచ్చి హామీలు ఇచ్చారు. ధరను ఏదో రకంగా నిలబెడతామని అన్నారు. నిన్ననో మొన్ననో చిల కలూరిపేటలో ప్రత్తి ఉత్పత్తిదారుల మహా సభ జరిగింది. రఘురామయ్య గారు, షిందే గారు వచ్చి పాల్గొన్నారు ప్రత్తి ధర పడిపోతున్నదని ఆందోళన చేసే సమ యంలో గుంటూరులో కాటన్ మార్కెటింగ్ యార్డు పెట్టారు. ఇటు వంటివి విదేశాలలో బాగా పనిచేస్తే చేయవచ్చును కాని వీటిలో మనం ఫెయిల్ ఐనాం. గుంటురులో మిర్చి యార్డు ఉంది. దానికి సరైన ప్రొటెక్షన్ లేదు ఒక సంవత్సరం వరదలు వచ్చి కొట్టుకుపోతే రైతులకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. మరొక సంవత్సరం యార్డు తగలబడిపోయింది ఎవరికి ఏమీ రాలేదు. ఎటువంటి రక్షణ లేని పరిస్థితి అక్కడ ఉంది రైతులకు ఏమీ ఉపయోగం లేకుండా ఉంది. అంతా మొనాపలీ సిస్టం, మిరప కాయలు ఏరుకునేవాడినుంచి కమిషన్ ఏజెంటు వరకు అంతా మొనాపలీ సిస్టం. అటు వంటి సిస్టం మిర్చి యార్డులో ఉంది దానితోనే రైతులు బాధ పడుతున్నారు. ఇప్పుడు ప్రత్తికి కూడా యార్డు పెట్టారు. కొనుక్కున్నా, లీజ్ మీద ఐనప్పటికి కమిషన్ ఏజెంటు తీసుకుంటాడు. సరుకు తెచ్చి యార్డులో పెడితే ఆక్షన్ జరుగుతుంది వేరెవ్వరూ రావ డానికి లేదు. సరుకు తెచ్చి కమిషన్ ఏజెంటుకు ఇస్తారు. తీసుకువెళ్లి అక్కడ పెడతారు. రేటు కోసం రైతు ఎదురు చూస్తుంటాడు. రేటు రాలేదు కనుక అమ్మను అని కమీషన్ ఏజెంటు పెట్టుకొని కూర్చుంటాడు. అవసరానికి ఏదైనా రైతు తీసుకుంటే రు. 2-3 ల వడ్డీతో చేర్చి తీసుకుంటాడు. ధర పడుతుందని అనుకోండి. ఈ రోజున ధర పడితే కమిషన్ ఏజెంటు నెల, రెండు నెలలు త్రిప్పి కాని రైతుకు డబ్బు ఇవ్వడు ఇటువంటి కమిషన్ ఏజెంట్లు చేతులలో యార్డు ఉంటుంది. మిర్చి యార్డుకు ఉన్న సౌకర్యం కూడా ప్రత్తి యార్డుకు లేదు. బిల్డింగ్ లేదు. ఓపన్ షెడ్‌లో పెట్టాలి అన్నారు. ప్రత్తి అంటే అగ్ని ప్రమాదానికి గురి అయ్యే అవకాశం చాలా ఉంది ఎటువంటి ఇన్‌ష్యూరెన్స్ లేదు. రక్షణ లేదు ఇటువంటిది 25 మైళ్ల లోపల ఎక్స్‌పెరిమెంటల్‌గా పెడుతున్నామని జి.వో. ఇచ్చారు. అక్కడ తప్ప మరొక చోట అమ్మడానికి లేదు. రైతు ఎవరైనా అమ్మితే వారిని పనిష్ చేస్తామని అన్నారు. ఇదివరలో రైతులు ప్రత్తిని ఇంట్లో పెట్టినట్లయితే అక్కడకు వచ్చి కొనుక్కుపోయేవారు. రు. 400ల వరకు రేటు వచ్చేది. ప్రత్తి యార్డు పెట్టిన తరు వాత రు 325 లకు దిగజారిపోయింది కమీషన్ ఏజెంట్ల చేతులలో సరుకు పెట్ట డానికి రైతులకు ఇష్టంలేదు. వారు నానా తిప్పలు పెడతారు. రైతులు ఆందోళనచేస్తు న్నారు. గుంటూరులో మార్కెటింగ్ కమిటీ ఒకటి పెట్టారు. దానికి ఛైర్మెన్ గారు ఉన్నారు. ఆయనే కమిషన్ ఏజెంటు ఆయన ట్రేడరుగా పోటీ చేసి ఓడిపోతే నేను బిజినెస్ మానుకున్నానని చెప్పి గ్రోయర్‌గా ఎలక్ట్ అయి వచ్చి ఛైర్మెన్ ఐనారు ఆయనే కమిషన్ ఏజెంటు. ఇట్లాగే కొంతమంది ఉన్నారు. ఈయార్డు వల్ల కమిషన్ ఏజెంటు బాగుపడటమే కాని రైతు బాగుపడడంలేదు, 29 వ తారీఖున రైతుల

కలెక్టరు గారి వద్దకు పోయి మెమొరాండం ఇచ్చారు. యార్డు మాకు అక్కర లేదని ఫ్రీగా అమ్ముకోడానికి అనుమతి ఇవ్వాలని అడిగారు. మార్కెటింగ్ యార్డును ఏ పర్పస్ కోసం పెట్టారో అదైనా చేయాలి. లేదా రైతులు వ్యాపారస్థులకు అమ్ముకోడానికి అవకాశమైనా ఇవ్వాలి. రెండూ లేకుండ ఈ రకంగా చేయడం ఏజెంట్లకు లాభం చేయడం తప్ప మరేమి కాదు. ఇటీవల జిల్లా పరిషత్తు జనరల్ బాడి మీటింగ్ బడ్జెటు సమావేశంలో యార్డును ఎత్తివేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసారు. ఇది ప్రజాభిప్రాయం కనుక ప్రభుత్వం వెంటనే యార్డును ఎబాలిష్ చేయడం అవసరమని భావిస్తున్నాను.

The Minister for Marketing (Sri P. Mahendranath) :—Sir, Cotton is a notified commodity under the provisions of Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act. There fore, its purchase and sales are to be effected through the regulated market.

Cotton is grown extensively in Guntur and Ongole Districts. In order to intensify the buying activities and thereby to stabilise the prices. The Agricultural Market Committee, Guntur passed a resolution and introduced compulsory auction sales, after providing the basic amenities like storage godowns, auction platforms, internally roads, ryots rest house, drinking water facilities in the market yard.

In order to avert the slump in cotton market, the Secretary, Food and Agriculture Department convened a meeting on 8-11-1974 with the representatives of Cotton Corporation of India for entering the market. The Cotton Corporation of India had agreed to purchase through regulated market yard.

As a result of sale of cotton kappas in the Market yard, producers could secure competative prices, besides availing the advantages of correct weighment, prompt payment and dispensing with the need for payment of brokerage charges.

Compulsory sales of cotton in regulated market at Guntur was therefore, introduced only with the object of benefitting the producer-sellers. The allegation that there are no rudimenting facilities available at the market yard is not correct. It is also not a fact that the sale of cotton in the Market yard was introduced for the benefit of commission agents since the sales are effected by the market committee directly without the media of commission agents.

The resolution said to have been passed by the Zilla Parishad, Guntur was not received either by the Market Committee or by the Director of Marketing. As regards the mass procession to the Collector, so far no report has been received from him.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్—ప్రత్తిని గుంటూరు మార్కెటింగ్ యార్డు పర్వ్యూలోనుంచి తప్పిస్తూ ప్రకటించారు. నిన్ననే చిలకలూరిపేటలో ప్రత్తి ఉత్పత్తిదారుల మహా సభ జరిగింది మంత్రిగారు ప్రత్తి ఆ మార్కెటు యార్డు పర్వ్యూలో ఉందని అంటున్నారు.

Mr. Speaker ;—That is not a point of order. The point of order must refer to violation of a rule.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి : —మంత్రి గారి స్టేటుమెంటు తప్పు. ఉంది అంటున్నారు. అక్కడ లేదు. రెండూ కాంట్రడిక్టరీ.

Mr. Speaker ;—That is not a point of order.

శ్రీ ఎస్. వెంకటరత్నం :—రైతులు విపరీతంగా ఆందోళన పడి చస్తుంటే మంత్రిగారు వ్రాసుకుని వచ్చిన మాటర్ చదువుతున్నారు. అక్కడి రైతుల ఆందోళన అర్థం చేసుకోవాలి జిల్లా పరిషత్తు ఏకగ్రీవంగా తీర్మానం చేసారు. తీసివేసామని వారు ప్రకటనలు చేస్తుంటే రైతుల లాభం కోసం చేసామని మంత్రిగారు అంటున్నారు. The allegation that there are no rudimentary facilities available at the market yard is not correct, he said. ఇక్కడ మంచి హౌస్ కమిటీని పంపండి, అక్కడ రూడిమెంటరీ ఫెసిలిటీస్ ఉన్నాయో లేదో పరిశీలించండి, తెలుస్తుంది. అక్కడ ప్రజల వత్తిడికి తట్టుకోలేక తీసివేస్తామని అక్కడ చెప్పి ఇక్కడ ఉద్యోగులు వ్రాసి ఇచ్చిన కాగితం చదివితే ఎట్లా? డైరెక్టరు వ్రాసి ఇచ్చిన సమాధానం మా ముఖాన పారవేస్తారా? కేంద్ర ప్రభుత్వ పాలసీ అవడం సరైనది కాదు. కాటన్ సేల్స్‌ను రెగ్యులేట్ చేయడానికి అంటున్నారు. ధరలు తగ్గించడమే రెగ్యులేట్ చేయడమైతే చెప్పేది లేదు. యార్డు వచ్చిన తరువాత ధర పడిపోయింది. కమిషన్ ఏజెంట్లు లేకుండా చేస్తున్నాం అన్నారు. అది సరైనది కాదు అక్కడ లీజ్ తీసుకున్నా, కొనుక్కున్నా, కమిషన్ ఏజెంట్లే చేస్తున్నారు. సరుకును అక్కడకు తీసుకువెళ్లి పెట్టాలి. మంత్రిగారి స్టేటుమెంటును తమరు పర్మిట్ చేస్తే తప్పులు తడకగాను అబద్ధాలుగాను ఉంది తప్ప నిజమైన పరిస్థితి తెలపడం లేదు. తమరు మంత్రిని ఆదేశించాలని కోరుతున్నాను.

(Sri M. Yellappa in the Chair)

10 50 a. m. శ్రీ పి. మహేంద్రనాథ్ (అచ్చంపేట):— సభ్యులు పొరపాటు పడుతున్నారు. కాటన్ మార్కెట్ కొరకు ఏర్పాటు చేయబడిన యార్డులో స్టోరేజి ఫెసిలిటీ ఉంది. నాలుగు గోదాములు ఉన్నవి. అందులో మూడు గోదాములలో ఒక వేయి బేళ్లు పెట్టే వసతి కాక అక్షను ప్లాట్‌ఫారము, రోడ్సు, రైతులకు రెస్ట్ హౌసెస్, వాటర్ ఫెసిలిటీస్ ఉన్నాయి. అయినప్పటికి ఫెసిలిటీస్ లేవని చెప్పడం సమంజసంకాదు. మరొక మాట చెప్పారు. ఇది కమిషన్ ఏజెంట్సు లాభం కొరకు ఉద్దేశించబడినదని, యిది సరియైనది కాదు. ఇప్పుడు వచ్చిన ఆందోళనే కమిషను ఏజెంట్సుకి అందులో పాల్గొనే అవకాశం కల్పించనందువల్లనే ఆందోళనే వస్తున్నదని నాకు అందిన సమాచారంలో

ఉంది. అయినప్పటికి యిందులో సరియైన సమాచారం అందచేయలేదని చెబుతున్నారు' అటువంటిది ఏదైనా ఉంటే తిరిగి రిపోర్టు తెప్పించి చూస్తాను.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—రద్దు చేశారా లేదా చెప్పండి కరెక్టు యిన్ఫర్మేషను రద్దు చేశారో లేదో ప్రకటించాలి. చొక్కారావుగారు మీటింగులో చెప్పినప్పుడు నేను అక్కడే ఉన్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—నాకు తెలియదు.

శ్రీ ఎస్. వెంకటరత్నం :—కేటగారికల్‌గా చిలకలూరిపేటలో యిచ్చిన హామీ గురించి చెబుతున్నాను. ఇప్పుడైనా మంత్రిగారు హామీ యిస్తారా ? కనీసం పునరాలోచన చేస్తామని చెప్పండి అక్కరలేదని జిల్లాపరిషత్తు జనరల్‌బాడీ యునానిమస్‌గా రిజల్యూషను పాస్ చేసింది. రైతులు కలెక్టరుగారికి చెప్పారు. గుంటూరు సభలో వ్యవసాయశాఖ మంత్రిగారిని నిలబెట్టి అడిగారు అక్కడి ప్రజలు. ఈ విధముగా ఆందోళన జరుగుతూంటే ఫెసిలిటీస్ ఉన్నవంటున్నారు. వారు చెప్పిన ఫెసిలిటీస్ అక్కడ ఉన్న మిర్చి యార్డులో కొంత భాగం ఫెసిలిటీస్ ఉన్నవి. కాటన్ యార్డులో ఫెసిలిటీస్ లేవు. ఈ యదార్థాన్ని మంత్రిగారు స్వయంగా వచ్చినా ఎవరిని పంపించినా ఏకుర్రవానిని అడిగినా చూపిస్తాడు. యదార్థం ఈ విధముగా ఉండగా సదుపాయాలు చేశామనకుండా ప్రజల అభిప్రాయాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఆలోచన చేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : —గౌరవసభ్యుల మనస్సులో ఒక దురభిప్రాయం పోవాలి. మార్కెట్టు యార్డు పెట్టడంలో కాటను క్రయవిక్రయాలు జరిగించాలని రైతులకు ఎక్కువ లాభం కల్పించాలనే ఉద్దేశ్యం ఉంది కనుకనే కమీషను ఏజెంటులు ఎలాంటి భాగస్వాములు కాకండా ఏర్పాటు చేయబడినది. అయినప్పటికి వారుఏదో న్యాయం జరగడం లేదని సరియైన యిన్ఫర్మేషను యివ్వాలని అంటున్నారు. దీని పైన తిరుగ ఏమైనా గౌరవసభ్యులు చెప్పేదానిలో వాస్తవం ఉందేమోనని కనుక్కొని దీనికి సంబంధించిన అధికారులకు చెప్పి సమాచారం అందిన తరువాత ఆ విషయం చర్చించడానికి వీలుండాలి.

శ్రీ ఎస్. వెంకటరత్నం : — మంత్రిగారు ఒకసారి వస్తే అక్కడ చూపిస్తాం.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ప్రత్తిలో మాంద్యం ఉన్న కారణంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ యిండియా పాల్గొని రైతులకు న్యాయం చేకూర్చండి అని అడిగితే రెగ్యులేటెడ్ మార్కెట్ పెడితేనే తప్ప ప్రవేశించమనే మాట చెప్పడం జరిగింది. ఆ తరువాత మార్కెట్ కమిటీవారు తీర్మానం చేసి అందులో గ్రోయర్సు ఉన్నారు. ట్రేడర్సు ఉన్నారు, వారు కలిసి తీర్మానం చేసిన తరువాత గవర్నమెంటు కాటన్ మార్కెటబుల్ కమోడిటీగా నోటిఫై చేయడం జరిగింది దానిని అపార్థం చేసుకోవడం సరియైన మాట కాదు

Coming to Co-operative institutions, Sir, perhaps that is the centre where the highest level of mismanagement prevails, and where a lot of money is swindled. According to the recent statement of our own Chief Minister Co-operative institutions in the State have incurred a total loss of Rs. 10 crores. What efforts have been taken by the Government to see that the persons responsible for this loss are hauled up? Government is not prepared to do it because the Government depends upon the patronage of those men who are responsible for this fraud and swindling. While this was so, the Government has given a guarantee so that the Co-operative can borrow to the tune of Rs. 25.61 crores. Here, it will be the Government that will ultimately shell down the funds from its exchequer and not the Co-operative institutions. This is financial mis-management. I am only quoting one or two illustrative examples. There are hundreds of cases of corruption, bungling, swindling, terrible mis-management in regard to scarce money that the ordinary people of the State are contributing to the exchequer of the State. This Government has a special bias in favour of rich people. That is evident in this Bill.

In regard to taxation, the basic concept, the first basic concept is that there must be equity and equitable distribution of the tax burden. This Government never thinks of equitable distribution of tax burden and have special bias in favour of rich. I will quote one or two examples. One is Sir Silk. The Government has given a loan of Rs. 2 crores and 8 lakhs to Sir Silk. If interest is to be calculated according to the terms of the agreement, it comes to Rs. 178 lakhs. According to the agreement, for every 6 months, if the Company does not pay interest, you will have to compound the interest and interest will have to be calculated once in every 6 months with compound interest. Our

Government is very liberal and magnanimous and shown concession to this Sir Silk. They have not complied with that particular clause of compounding interest.

Second thing is Ferrow Alloys. There is a House Committee Report that is placed on the Table. Nearly to the tune of Rs. 2 crores, they said 'No' to Government. Perhaps they have got instruments like, Courts, Politicians, Administrators. All these people, they go to the assistance and aid such big monopolist concerns.

Finally, I quote a very telling example of the bias of this Government towards top. That is regarding betting tax. We have got a Race Club. Few days ago, our Chief Minister was answering a question whether the Government has an idea to abolish these race courses. Government would not have any such idea. Government is very much interested. Most of the people in Government have delight and take pride in running the Race Club. This Race Club collected on behalf of the Government betting tax, something like a sales tax. I shall read an observation made by the Accountant General—"Under the provisions of the Constitutions of India all revenue received by State should form part of the Consolidated Fund of the State and expenditure therefrom should be authorised by the Legislature.

Totalisator and betting tax Rs. 40,15,000

Betting tax Rs. 35,73,000

Totalisator tax Rs, 4,41,000

The taxes collected by Race Club on behalf of the Government between 1961-71 were not credited to the Consolidated fund of the State. In respect of these years, without authorisation from the Legislature, the betting tax collections retained by the Club were treated under an exective order as loan granted to the Club carrying no interest."

The tax collected by Race Club should immediately be credited to the Government. If at all the Government want to donate or give a charity, Government is at liberty to do so but that should go in the form of expenditure. This Race Club is a super Government. Most of the men of the Government will be there enjoying the facilities provided by this Race Club. For the retention of the collections with the Club, perhaps the Government had so much consideration for this poor concern for holding weaker sections, for upliftment of Harijans, Scheduled Castes and Scheduled Tribes and all those wonderful platitudes and phrases that are being talked day in and day out. This is a fitting example for mis-use of authority, bias in favour of the rich, and luxurious way in which the Government continues to have its financial affairs. That is why people resent this particular taxation measure,

That is why enlightened public opinion of the State is against the arbitrary imposition of ordinance and the way in which the taxes have been collected without fairly explaining the position.

Coming to land revenue, the most ancient and most anachronistic tax system in India, I have not come across anybody supporting the land revenue structure in India. So many Economists they gone into this question. Even Prof. Kaldor, who was specially invited to examine our tax structure said - -" This is highly regrossive measure". I do not know how our Government is looking into it. This Government does not take any interest in it.

Just few minutes ago, a Minister said that estimate of expenditure connot be done now. It cannot be done for all times. It will not be done because there is no interest. Nobody asks for to do it. That is the indifferent, callous and irresponsible manner in which they have been managing.

Land revenue is decades old, if not centuries old. I must say it is centuries old also; Land revenue is decided after settlement operations. Soil is tested, soil is classified and after classification of soils, its fertility is decided and similar lands are grouped. After doing grouping, experiments are conducted to estimate the out-turn of particular crop. Mostly, in regard to wet lands, paddy is adopted as standard grain. You estimate out-turn of particular group or particular classification of soil in a particular area and to convert that total out-turn into money value, you take the average of prices of the preceding 25 years. Our Government may say prices have terribaly raisen and after all what is that the agriculturists can pay. To convert this grain value into money value, you have to take average of prices that were prevailing during the past 25 years, preceding that particular date or time of settlement, taking the rainfall, nearness to the town, marketing facilities, roads and other factors into consideration. While fixing the cost of the produce, you will have to deduct 25% towards transport and merchants' profit. You have to allow cultivation expenses. Then, final share of the Government in that produce has to be decided. This system of settlement of land revenue has been done in the years 1890 and 1910 and the rates of settlement can be revised after 20 or 25 years, by doing re-settlement. This is the principle involved in fixing the land revenue on any land either wet or dry land. Unfortunately, there has been no re-settlement at all after 1910. Later, when the first Congress Ministry came in to office, in 1937-39, it came to the conclusion that land revenue should be altogether abolished atleast to the extent of 10 acres. Since they have an idea of abolition of land revenue on small holdings they did not think of any resettlement

operations. Just as my friend Srikrishna says, several election manifestoes were given and we cannot even remember the Election Manifesto of 1955. In 1962 in our State, an arbitrary Bill was passed doubling the land revenue on both wet and dry land. That was challenged in the Supreme Court. The Bill which was passed by this House was strucked down by the Supreme Court on some points. Again in 1967 another Act has been passed. It means in 1967 the land revenue has been increased by 100% and within a short period of 6 to 7 years our Ministry is coming with a proposal to increase wet assessment by 100%. It does not matter. You can increase. I am not opposed to taxation. Let not Government think that I am opposed to taxation. You will have to impose taxes. But the incidence of taxes should be equitable. There will be a man who can afford to pay and a man who cannot afford to pay. You have to make a distinction. Prof. Shaw says like this on the Indian tax system:-- " Richer classes escape relatively with much lower burden even though their ability to bear or evade such burden is much greater while the poorer classes who cannot escape from such burdens have to bear the lion's share of the burden with less than the lamb's capacity to shoulder them." This is the observation made by Mr. Shaw.

Dr. K. N. Raj, doyen of Indian Economics made the following observation on the land taxation system in India: -- "In devising the system of direct taxation of agriculture, it is necessary to ensure that relatively better of sections pay proportionately more out of their income and wealth so that there is a reasonable degree of progression in the tax. The principle of progression has not governed the land revenue and taxes on agriculture. Since there is no perceptible Progression in the incidence of surveys and land revennes and since other taxes levied on agriculture are relatively light, income earners belonging to the higher strata pay less than those incomparable strata deriving their income from non-agricultural sources." This is very scientific and modern observation made by Dr. K.N. Raj and in this Bill there is absolutely no element of progression. Small farmers owning 50 cents or 1 acre or 2 acres will have to pay double assessment while a man of 8 to 10 acres also pays double assessment This is most irrational, illogical and unscientific levy on wet assessment that has been contemplated. I only wish to give one Suggestion to the Government. if the Government is prepared to receive it in the spirit in which it is being offered, it would be alright. A garland maker does not destroy the flower plants while a charcoal maker destroys the trees. I want to know whether our Ministry wants to play the role of garland maker or the charcoal maker. If they are prepared to push through this particular Bill in this present form, they will be prepared to play that

role of char-coal maker destroying the small peasentry owning less than 5 acres of land. So, I am now appealing to this House to accept my Resolution disapproving this Ordinance. If only the Party does not issue a whip, I am sure, my resolution will be carried. Unfortunately, in our democratic set up, even on such vital matters like this, whip will be served. If it is left to the conscience of Members, I am sure, my resolution will be approved. So, I appeal to the conscience of Members of this House to see justness of this particular Resolution arbitrary character of this Ordinance and also illogical, unscientific way in which the taxation has been conceived.

Thank you, Sir.

శ్రీ సి.వి.కె. రావు :—అధ్యక్షా, డెమొక్రాటిక్ ప్రొసీజరును అంతటినీ కూడా 12-20 p.m. కాలదన్ని ప్రభుత్వం అతి నిరంకుశంగా గవర్నరుచేత ఈ ఆర్డినెన్సు జారీ చేయించిన కారణంగా దీనిని నేను ముఖ్యంగా వ్యతిరేకిస్తున్నాను. వారికి అంత తొందర ఏమి వచ్చింది ? ప్రభుత్వం తొందరగా ప్రజల రక్తమాంసాలను పీల్చుకోవడం తప్ప యిందులో తొందర ఏమీ లేదు. నూటికి నూరుపాళ్లు పన్నులు చెల్లించే రైతాంగాన్ని అదనంగా పీల్చాలి, వారికి టైము యివ్వకూడదు. ఎన్నుకోబడిన శాసన సభ్యులకు టైము యివ్వకూడదు, దీనికోసం ప్రజాభిప్రాయం చూరగొననక్కరలేదు. ఏమీ అక్కరలేకుండా యీ బిల్లును పాస్ చేయడమే తన ప్రధానోద్దేశంగా ప్రభుత్వం పెట్టుకోకపోతే గవర్నరుచేత యీ ఆర్డినెన్సు జారీచేయించే వుండేవారు కాదు. అసలు యీ ఆర్డినెన్స్‌ను ఎందుకు దఖలుపరచవలసి వచ్చింది ? ఇంగ్లీషువారు రాజ్యాధికారాన్ని కాంగ్రెసువారికి యిచ్చారుకదా. ఇంగ్లీషువారి నుంచి పాఠం నేర్చుకొని, ఇంగ్లీషు పార్లమెంటరీ సిస్టం ప్రకారం ఆర్డినెన్స్ ప్రొమాల్గేట్ చేశారు. రాజ్యాంగం ప్రకారం ఆర్డినెన్స్ యివ్వవచ్చు. కానీ ఏ పరిస్థితులలో యివ్వాలి ? శాసనసభ లేనప్పుడు, ప్రజలకు ప్రత్యేకంగా భయంకరమైన పరిస్థితులు వస్తున్నప్పుడు, శాసనసభను సమావేశ పరచడానికి టైము లేనప్పుడు, చేతకానివారు అధికారంలో వున్నప్పుడు గవర్నరు కాళ్ళమీద పడి ఆర్డినెన్సు యిస్యూ చేయమని అడగాలి. ఇక్కడ ఒక సంవత్సరం నుంచి రాష్ట్రాన్ని ఉద్ధరిస్తున్నామని చెప్పుకుంటూ, నాయకులను సృష్టించుకొని, ఉప నాయకులు కూడా బయలుదేరి—యీ నాయకునికి గవర్నరు ఒక బంటు అనుకున్నారా? అట్లా అనుకొని బంటుచేత—ఒక శాసనం చేశామంటే. అది మంచికోసం చేస్తే నేను ప్రశ్నించను. నా జోటివారు ప్రశ్నించినప్పటికీ విలువ వుండదు. ప్రజలపైన వంద శాతం పన్ను పెంచాలనే ఉద్దేశంతో యిట్లా చేశారు. ఇక్కడ ఎన్నుకోబడివున్న 287 మంది శాసనసభ్యులు లెక్కలో లేరా ? ఇది డిక్టెటోరియల్ టెండెన్సీలో పోతున్నది. ప్రభుత్వానికి మెజారిటీ వున్నది. ఏది అవసరమని భావిస్తే అది పాస్ చేసుకోవచ్చు. కొందరు గగ్గోలు పెట్టేటట్లయితే—ఎవ్వరికి ఎన్ని మంత్రి పదవులు కావాలి అన్నది తప్ప అంతకంటే ఏమి ఉండదు. ఇంకా బలం కావాలంటే మనుషులను కొనుక్కుంటారు. ఈ నీ బలం వున్నప్పుడు ఎందుచేత యీ ఆర్డినెన్సు తెచ్చిపెట్టారు ? ఇది డెమొక్రాటిక్ ప్రిన్సిపుల్‌కు విరుద్ధమైనదని హెచ్చరిస్తున్నాను. గత శాసనసభలో

బిల్లు పెట్టి, ఆ బిల్లుకు ప్రాణం పోయలేని పరిస్థితి వస్తే యీ కాలంలో గొప్పలు చెప్పుకోడానికి, ఉత్తరకుమార ప్రగల్భాలు చెప్పుకోడానికి టైము లేకపోతే గవర్నరు చేత ముద్ర వేయించుకున్నాము అనుకోవచ్చు. కానీ యీ లోగా శాసనసభ సమావేశం ముందు సెలెక్టు కమిటీ వున్నదికదా. సెలెక్టు కమిటీలో చర్చిస్తున్నారు కదా, అది 23వ తేదీన సమాప్తమైంది కదా, అటువంటప్పుడు డిసెంబరు 10న గవర్నరుచేత ఎందుకు జారీ చేయించవలసి వచ్చింది? ఈ లోపుగా అసెంబ్లీ సమావేశం జరుపుకోడానికి అడ్డు ఏమి వచ్చింది? జ్ఞానం లోపించిందా? ప్రభుత్వం దివాళాకోరు ప్రభుత్వం కనుక, నిరంకుశ ప్రభుత్వం కనుక, ప్రభుత్వ విధానమంతా కూడా ప్రజలను లెక్క చేయకూడదనే సిద్ధాంతం కనుక యీ నాడు ఆర్డినెన్సు తెచ్చిపెట్టింది అంటున్నాను. ఆర్డినెన్సు తేవడానికి మాకు వ్యతిరేకత లేదు. కానీ ఆర్డినెన్సు పర్పస్ ఏమిటి? లెజిస్లేషనుకు, ఆర్డినెన్సుకూ పర్పస్ వుంటుంది కదా? దీని పర్పస్ ఏమిటి? ఈ నాడు నూరు శాతం పన్ను వేయాలనేది పర్పస్. దీనినుంచి ధనికులు ఎట్లాగూ తప్పించుకుంటారు. ఈ నాడు కలెక్టర్లు అంతా పట్టణాలలోనూ, జిల్లాలలోనూ వున్న ధనికులు, గుత్తాధిపతుల చేతిలోని కీలుబొమ్మలని నేను పదే పదే హెచ్చరిస్తున్నాను. 12-30 p.m. పైకి నాటకం. మేడిపండు వంటి ప్రజాస్వామికాన్ని చూపించి పరిపాలనా యంత్రాంగం మాత్రం ధనిక భూస్వాములు, పెత్తనదారులు, వారి ఏజెంట్లు, స్వప్రయోజన పరుల చేతులలో ఉంది. వారు ఎట్లాగు తప్పించుకుంటారు. పేద వారు మాత్రం బ్రతికడానికి వీలు లేదు. సంక్షోభానికి గురి అవుతారు. కనుక తిరిగి మీ వద్దకు అప్పులకు వస్తారు. అందుకే కదా ఈ బిల్లు తెచ్చినది. చిన్న వానినుంచి కొద్దిగా భూమి ఉన్న వానినుంచి నూటికి నూరుపాళ్ళు వెట్ ఎసెస్మెంటు క్రింద తీసుకుంటామనే కదా ఈ బిల్లు. పోనీ డబ్బు సంపాదించారా? లేదు, అమలు చేయలేదు. అమలు చేయాలని నేను అనడంలేదు. మరి ఎందుకు చేసినట్లు? పాలక వర్గం తమ డిక్టేటరుషిప్‌ను ప్రకటించడానికి తమ నిరంకుశత్వాన్ని ప్రదర్శించడానికి శాసన సభను లెక్క చేయవలసిన అవసరం లేదని చెప్పడానికి దీనిని చేశారు తప్ప మరేమీ కాదు. ఇంగిత జ్ఞానం ఉన్న మనిషి ఎవరైనా ఈ విధానాన్ని బలపరుస్తారా? దేశంలో ఫాసిజం చెలరేగుతున్నదని పెద్ద ప్రచారం చేస్తున్నారు. దీనిని మించిన ఫాసిజం ఏమి ఉందని అడుగుతున్నాను. ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకుని పేదవాణ్ని పీల్చి మెజార్టీ ఉన్నప్పటికి ఉపయోగించడం చేతకాని మనుష్యులు ఉన్నప్పుడు దీనిని మించిన ఫాసిజం ఏమి ఉందని అడుగుతున్నాను. ఇది ఘోరమైన పరిస్థితి. రాబోయే రెండు సంవత్సరాలు ఇట్లాగే జరుపుతుంటూ పోతే నా దేశ ప్రజలు, నా రాష్ట్ర ప్రజల స్థితిగతులు ఊహించడానికి కూడా నేను భయపడుతున్నాను. ప్రభుత్వానికి తమ అధికారాన్ని చూపించుకోడం మినహా మరొకటి లేనేలేదు. వారికి అడ్డు ఏమి ఉంది? దీనిని గౌరవ సభ్యులు సంపూర్ణంగా వ్యతిరేకించాలని కోరుతున్నాను. ఇది తీసుకురాకపోతే ప్రభుత్వం పడిపోతుందా అని అడుగుతున్నాను. గౌరవ సభ్యులు తమ విజ్ఞానాన్ని కుశలతను ఉపయోగించి న్యాయం, ధర్మం నిలబెట్టి ప్రజాస్వామికాన్ని రక్షించడానికి పూనుకోవాలి. ఈ మాత్రం ఇంగిత జ్ఞానం లేనివాడెవడూ కూడా ఈ దేశంలో ప్రజల ప్రతినిధిగా

ఉండడానికి వీలు లేదు నేను ఎక్కువగా చెప్పను కాని అధికార పక్షంలోని సభ్యులను కోరేది ఏమిటంటే — ఇది లేకపోతే మీ ప్రభుత్వం పడిపోదు, దీనివల్ల మీ ప్రభుత్వం పడిపోతే పోనీ ఏమైనా అనుకోవచ్చు, వచ్చేసారి మీకు టికెట్ ఇస్తారో లేదో ఎట్లాగు నమ్మకం లేదు, చాల మందికి టికెట్లు ఎట్లాగు రావు. అందువల్ల —

శ్రీ పి. నరసారెడ్డి :—లాండ్ ఎసెస్మెంటు బిల్లుమీద ఇదంతా ఎందుకు ?

శ్రీ సి వి కె రావు :—నరసారెడ్డిగారు సమయానికే చెబుతున్నారు. దీనిని సభవారు వ్యతిరేకించాలని కోరుతున్నాను. అందుకు నాకు వోట్లు కావాలి కదా. ఎక్కువ మంది ఆ వైపున ఉన్నారు. అందువల్ల ఆ గౌరవ సభ్యులందరూ దీనిని వ్యతిరేకించాలని కోరుతున్నాను. ఒక సంవత్సరంలో రాష్ట్రానికి చాలా మేలు చేసామని పొగడుకుంటున్నారు కదా. నాకు అభ్యంతరం లేదు. చేసిన మేలు ఇదా — నూటికి నూరుపాళ్లు పన్ను వేయడమా ? ఇది బాగాలేదని వారి గుడ్ సెన్స్‌కు అప్పీల్ చేస్తున్నాను. నా తీర్మానాన్ని బలపరచాలని కోరుతున్నాను. మరొక విషయం ఏమిటంటే — మనకు ఎడ్వకేటు జనరలుగారు ఉన్నారు. వారికి కేటాయించిన సీటులోనే నేను ఇప్పుడు కూర్చున్నాను. అనుమానం ఉంటే వారిని ఇక్కడకు పిలిపించి తెలుసుకోవచ్చును కదా. ఏమి తొందర వచ్చింది ? తీసుకు వచ్చినా మీరు అమలు చేయలేదంటే ఏమిటి, ఎందుకు తెచ్చినట్లు ? పేదవారిని భయభ్రాంతులుగా చేయడానికా ? లీగల్ విషయం చర్చించడానికి ఎడ్వకేటు జనరలుగారిని ఇక్కడకు పిలిపించాలి లేని పక్షంలో ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరచాలని కోరుతున్నాను.

*Sri M. Narayana Reddy (Bodhan):—Speaker, Sir, I would like to bring some of the Clauses to the notice of the Hon. Members for clarifications without going into other controversies.

In Clause 2, there is an Explanation which reads like this. "Explanation —The expression 'rain-fed tank' means a tank which derives supply of water from a source other than a river." But the word 'river' was not defined either in the Act or in the Rules. Therefore there is a need for defining this word "river".

In Clause 2(c), of the Bill it is mentioned like this—"Government source of irrigation" means any source of irrigation which is owned or controlled by the Government or constructed or maintained by them but does not include a rain-fed tank which ordinarily supplies water for a period of less than eight months in a fasli year;" So far as Telangana region is concerned, there is no record to say very clearly as to which tank supplied water for less than 8 months. A clarification has to be given as to how this word is going to be interpreted as far as Telangana region is concerned.

I would invite your attention to clause 3 sub clause (1), which reads as follows:—"In respect of every wet land in the State held

by a pattadar and served by a Government source of irrigation, there shall be levied and collected by the Government from the pattadar for every fasli year commencing on the first day of July, 1974..." The Government has issued ordinance on 10th of December, 1974. It is not even 30 days from the date of enforcement of the Ordinance if the period today is reckoned up to this it is being implemented in Telangana for collection of double wet assessment. Thus there is needless hardship to the people. There is a provision that within 30 days of publication of the lists, objections can be filled by aggreived cultivators. Even this 30 days period not yet over the collections were started. There should have been postponement in Telangana area. If you refer to clause 9, you will know about it. There are two aspects. (1) pre-
12-40 p. m. paration of the list and 2, publication under sub clauses 1 and 2 within 30 days. Under clause 9, a notification is to be issued by the Revenue Board with regard to Government irrigation sources. These two things have not yet been done. Yet collection is being made. I have already drawn the attention of the Hon'ble Minister to this aspect that double the wet assessment is being collected in Nizamabad district in violation of these specific provisions of the Act. Even if there is a publication of the list there is an opportunity for the aggrevied person to file objections within 30 days and also file appeal before the Revenue Divisional Officer and then the Collector. Therefore, any hasty collection of land revenue, not only go against the provisions of the Act, but would also result in the hardship. Since I have already mentioned that there is no proper record maintained with respect to Government irrigation sources providing irrigation for less than 8 months. Therefore, the Hon'ble Minister may kindly clarify as to how this is going to be determined by the Revenue Board and what guidelines are being issued by the Government in this respect? About the publication of lists etc. We must notice that since it has not been made clear that the publication of the list is very important. Because the moment the lists are published, it is taken to be true and binding on the cultivators. Therefore, it is to be published in such a manner as to give sufficient notice to all the cultivators in the village. It is also necessary that it should be published in Telugu language and the lists have to be displayed in the Panchayat office and Chavadi and in such other places as to give sufficient notice to the cultivators. Therefore mode and manner of publication of the list has to be clarified. The Hon'ble Minister may kindly clarify about the word river, publication of list of sources providing less than 8 months of supply of water in Telangana region and the modes and manner and publication of lists by Thasildars and other matter mentioned by me.

Thank you.

శ్రీ ఎం నాగిరెడ్డి:— అధ్యక్షా, ఈ అడిషనల్ వెట్ అసెస్మెంటు బిల్లు మీద మాట్లాడే ముందుగా నాకు ముందు కొందరు గౌరవసభ్యులు మాట్లాడినట్లుగానే శాసన సభలో బిల్లు ప్రవేశపెట్టిన తరువాత ఈ సెలెక్టు కమిటీ ముందు ఉన్న సందర్భంలోనే శాసన సభ సమావేశాన్ని సమావేశపరచి సెలెక్టు కమిటీ రిపోర్టు దృష్ట్యా బిల్లును ఆమోదించడానికి బదులుగా నిరంకుశముగా ఆర్డినెన్సు రూపంలో తీసుకుని రావడం నిరంకుశ పద్ధతులకు దారి తీస్తుంది తప్ప శాసనసభను ఓవర్‌లుక్ చేయడం తప్ప మారొకటి కాదు. ఇకముందైనా అలాంటి చర్యలకు పూనుకోకుండా మంత్రివర్గం తగినటువంటి పద్ధతులను అవలంబిస్తుందని ఆశిద్దాం. ఇప్పుడున్న శిస్తు విధానమే చాలా లోపభూయిష్టంగా ఉందని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ప్రభుత్వం ఆదాయం ఒనరులు పెంచుకొ. డానికి ఏ రకమైన పన్నులూ విధించరాదని మాపార్టీ అభిప్రాయం కాదు. ఇప్పుడు ప్రభుత్వం ఆదాయం పెంచుకొనడానికి దేశంలో నీటి వనరులు కల్పించడానికి రైతాంగానికి అనేక సదుపాయాలు కలిగించడానికి మరికొన్ని పన్నులు విధించవలసినదే. అది కూడా ఎవరి మీద విధించవలె ఏ తరగతి రైతాంగం మీద విధించాలనేటటువంటిది ప్రభుత్వ దృష్టిలో పెట్టుకోకుండా విధించడం అనేది మొదటి విషయం. అంతేకాకుండా శిస్తు విధానంలో పదే పదే చెబుతున్నట్లుగా అనేక రకాల పన్నులు రైతాంగం అర్థం చేసుకొనడానికి వీలులేకుండా గజిబిజిగా ఉండిపోయాయి. ఒకవైపు 20 సంవత్సరాల క్రితం లాండు పన్ను విధింపు జరిగితే ఈ 20 సంవత్సరాలలో అనేక మార్పులు వచ్చినవి దానికి అనుగుణంగా రీ-సెటల్మెంటు చేయడం జరగలేదు. జరగకుండా ఎప్పటికప్పుడు 15-20 ఎన్నో రకాల పన్నులు వేస్తున్నారు. అవి అర్థం అయే పరిస్థితి కాని సంపూర్ణంగా వసూలు చేసుకునే పరిస్థితి లేదు. ఒక సారి శిస్తు పెంపుదల అన్నారు. మరొకసారి సెస్సు పెంపుదల అన్నారు. ఆ సెస్సు 87 పైసలలో ఎడ్యుకేషను సెస్సు, లాండ్ సెస్సు పంచాయత్ రాజ్ పంచాయతులకు పంచాయతి సమితులకు జిల్లాపరిషత్తులకు భాగాలు. ఒకసారి నీటితీరువ పెంపుదల, ఒకసారి అదనపు వ్యాపార పంటల పన్ను. వ్యాపారపంటల పన్నులను రద్దుచేసి ఈరోజున మళ్లీ వ్యాపార పంటల పన్నులు వేయాలని తీసుకొని రావడం. నీటి తీరువ పెంపుదల, ఈరకంగా అనేక రకాల పన్నులు తీసుకొనిరావడం ద్వారా ఎప్పటికప్పుడు సెస్సులు పెరగడంద్వారా రైతాంగానికి ఎంత చెల్లించాలో సక్రమంగా తెలియకుండా అయోమయ పరిస్థితిలో ఉండడం ఒక బాధ. రెండవ భాగానికి వచ్చినప్పుడు యివ్వాళ నిజమే, వాస్తవానికి కొన్ని వనరులు కల్పించిన తరువాత నాగార్జునసాగర్ ప్రాజెక్టు, కడెం ప్రాజెక్టు, యిరిగేషను ప్రాజెక్టుల ప్రారంభించిన తరువాత అదనపు ఆదాయం సేకరించుకోవలసి వచ్చినప్పుడు ఈ ప్రాజెక్టుల నిర్మాణం జరిగిన తరువాత ప్రభుత్వం కలిగించే సదుపాయాలన్నీ, క్రెడిట్ ఫెసిలిటస్, ఫెర్టిలైజరు ఫెసిలిటీస్ వినియోగించుకుని గ్రామీణ వ్యవస్థలో ఒక సెక్షన్ ఆఫ్ న్యూ రిచ్ యివాల్వ్ అయినది. క్రొత్త ధనిక వర్గం యివాల్వ్ అయినది. పెరిగిన రేట్లును ప్రభుత్వం యిచ్చే సహాకారం వినియోగించుకుని ఒక క్రొత్త సెక్షను, న్యూ రిచ్ సెక్షను యివాల్వ్ అయిఉన్నప్పుడు ఆ క్లాస్ ఆఫ్ పీపుల్ మీద అదనంగా శిస్తులు అదనపు పన్నులు విధించి ప్రభుత్వానికి రావలసిన ఆదాయం సమీకరించుకున్నట్లైతే బదులు

ఫ్లాట్ రేట్ వేసి ఏ పన్ను పెంచినప్పటికి ఎకరం ఉన్నా అర ఎకరం ఉన్నా రెండు సెంట్సు ఉన్నా వాడి మొదలు వంద ఎకరాలు పెద్ద పెద్ద వ్యవసాయ క్షేత్రాలు పెట్టి ఆధునాతన ట్రాక్టర్సు ద్వారా లక్షలాది రూపాయలు సంపాదించే పెద్ద పెద్ద భూస్వాముల వరకు ప్రతి ఎకరానికి యిదేరేటు చొప్పున పన్నులు వేస్తామనేటటువంటి తప్పుడు విధానాన్ని కమ్యూనిస్టు పార్టీగా వ్యతిరేకిస్తున్నాను. కాబట్టి క్రొత్తగా తయారై అధిక ధరలను ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా ప్రభుత్వం యిచ్చే సహకారం వినియోగించుకుని అదనపు లాభాలు సంపాదించిన భూస్వామ్య వర్గాల క్రొత్తగా తయారైన న్యూరిచ్ క్లాస్ మీద వేయవలసిన పన్నులు సామాన్యమైన రైతుల దగ్గరనుంచి సోషలిజంలో అట్టడుగున పడి ఉన్న దళిత జాతులను అభివృద్ధిలోకి తీసుకువస్తారని ప్రకటించే విధానాల ప్రకారం ఏ అర ఎకరం పాతిక సెంట్లు బంజరు సాగుదారు మొదలు ప్రతివాడి మీది ఎకరానికి యింత వేస్తామనే తప్పుడు విధానాన్ని స్పష్టంగా వ్యతిరేకించవలసి ఉంటుంది. అందుకని ఈ రేటు న్యాయబద్ధముగా లేదు. దీనికి పదే పదే శాసనసభలో పార్లమెంటులో జరిగిన చర్చల పర్యవసానంగా రాజ్ కమిటీని వేసినారు. రాజ్ కమిటీ పరిస్థితులను పరిశీలించి ఆధునిక పద్ధతులలో సైంటిఫిక్ శిస్తు విధానంలో మార్పులు రావాలి. భరించగలిగిన వారిమీదనే పన్ను పడాలి, అగ్రికల్చరల్ యిన్కంటాక్సు ఆదాయం వచ్చే వారిమీద తగినటువంటి విధముగా పన్ను వేయాలి, గ్రేడెడ్ టాక్సు రూపంలో రావాలి అని అనేకరకాల శాస్త్రీయ పద్ధతులలో శిస్తు విధానంలో మార్పురావాలని సూచనలు చేసినప్పటికి ఆ సూచనలను గమనంలోకి తీసుకోకుండా యివ్వాళ మంత్రివర్గం ఒకే కారణం చెప్పారు. గుంటూరు కాన్ఫరెన్సులో వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు విచిత్రమైన వాదనను తీసుకుని వచ్చినారు. కమ్యూనిస్టు పార్టీ అగ్రికల్చరు యిన్కంటాక్సు పేరుతో పన్ను వేయాలంటున్నారు మీరంతా రైతులు బాధపడతారు. లెక్కలు ఎక్కడ తయారు చేస్తారు. లంచగొండి ఆఫీసర్సు లెక్కలు ఎక్కడ తయారుచేసి యివ్వగలరు అన్నారు. లాండ్ సీలింగ్ ఆక్టుక్రింద ఎట్లా లెక్కలు వేశారు ? భూ సంస్కరణలకు ఎంత భూమి ఉందనేది లెక్కలు తేల్చేసి పరిష్కరించగలిగారు. రైతు నుంచి శిస్తు వసూలుకు పన్నుల వసూలుకు లెక్కలున్నపుడు ఏ రైతుక్రింద ఎంత భూమి ఉంది ఎంత ఆదాయం వస్తుందని లెక్కలు తయారు చేయకలిగిన పరిస్థితిలో లేరా ? లాండు సీలింగు ఆక్టు క్రింద రైతులు 10 ఎకరాల మొదలు లెక్కలు యివ్వాలంటే యివ్వాల్సిన ఆవసరం ఏర్పడదం లేదా ? కమర్షియల్ క్రాప్స్ అసెస్మెంటు వేస్తే ఏ రకమైన వ్యాపార పంటలు వేశారో రైతులు లెక్క యివ్వాలంటే యివ్వవలసినట్టి పరిస్థితి ఏర్పడదం లేదా ?

(Sri K. Ramanadnam in the Chair)

12-50 p.m, ప్రభుత్వము యిచ్చిన వనరులను వినియోగించుకొని లాభాలను సంపాదించుకొనే వారినుంచి ప్రభుత్వానికి కావలసిన వనరులను సేకరించడానికి బదులు సమానత్వము అనే పేరుతో సోషలిజమ్ వున్నా లేకపోయినా అందరిపైన పన్నులు ఎకరానికి ఇంత అని వేస్తామనే పద్ధతిని గర్హిస్తున్నాము. రాజ్ కమిటీ సూచనలను దృష్టిలో పెట్టుకొని మార్పు చేయాలి. ఈ శిస్తులు వెట్ అసెస్మెంటు అవి. కమర్షియల్ క్రాప్స్

అసెస్‌మెంటు అని, బెటర్‌మెంటు అని అనేక రకాలు లేకుండా ఎకరానికి మాగాణి ఒక కారు అయితే యింత, రెండు కార్లు అయితే యింత, అరుదడి అయితే యింత, మెట్ట అయితే ఇంత అని కన్సాలిడేటెడ్ అమౌంటుగా పెట్టి దానిలో లోకల్‌బాడీస్‌కి, పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి 25 శాతమో, 30 శాతమో యిచ్చే ఏర్పాటు వుండాలి. శిస్తు రు. 15 00 లు వుంటే 5.10 అణాలు సెస్సులు వుంటాయి ఆ రెండు కలిపితే రు. 20.10 అణాలు అవుతుంది. దానిని రౌండ్ ఆఫ్ చేసి కరణము, మునసబులు 21 రూపాయలు వసూలు చేస్తారు. అందువల్ల శాస్త్రీయ పద్ధతిలో పన్ను వేసే విధానం వుండాలి రైతుకు కావలసిన గిట్టుబాటు ధరను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము ఏమి చేస్తున్నది ? ప్రత్తి పండించే రైతుకు కనీసపు రేటు నిర్ణయించగలిగిన స్థితిలో వున్నారా ? ఆహార ధాన్యాలు కాని, వ్యాపారపు పంటలుకాని పంటలు వచ్చినపుడు తక్కువ ధర వుంటున్నది. రైతునుంచి వెళ్లిన 2, 3 నెలల్లోనే ధరలు విపరీతముగా పెరిగి మధ్య తరగతి ప్రజానీకము, పేదవారు హెచ్చు ధరకు కొనుక్కొనే పరిస్థితి ఏర్పడుతున్నది ప్రత్తి పండించే రైతులు దివాళా ఎత్తే పరిస్థితిలో వున్నారు అంటే ఆశ్చర్యమేమీ లేదు. ఎకరానికి 3000 రూ లు ఖర్చు పెడితే క్వింటాల్ 250, 350 రూ.లు రేటు అంటె రైతుకు ఏమి గిట్టుబాటు అవుతుంది ? ఎకరానికి 8 క్వింటాల్స్ ఉత్పత్తి వుంటుంది ప్రత్తి పండించే రైతులు ఎంతో ఆందోళన చెందుతున్నారు. ప్రత్తి రైతుల మహాసభలో ముఖ్యమంత్రిగారికి, కేంద్ర మంత్రులు రఘురామయ్యగారికి, షిండేగారికి రిప్రజెంటు చేసుకొనడము జరిగింది వేరుసెనగ, పసుపు, పొగాకు ఇవన్నీ పోయిన సంవత్సరపు నిల్వలు విడుదల చేయడం లేదు. వ్యాపారస్థుడు కాని, ఇంకొకరు గాని ఏ పరిశ్రమ అయినా పెడతాము అంటె అప్పు యిస్తారు. ఇంజన్ బిగించగానే అప్పు యిస్తారు రైతు పండించిన పంటను ప్రభుత్వము దగ్గర వుంచుకొని ఏ 50 శాతమో డబ్బు యివ్వాలంటె దొరకదు. అటువంటి దానికి ప్రభుత్వము ఏమి ఏర్పాటు చేస్తున్నది అని అడుగుతున్నాను. కాటన్ కార్పొరేషన్ మార్కెటులో సరుకు కొనడానికి ఏమి చేస్తున్నారు ? క్రెడిట్ ఫెసిలిటీస్ సమితులు, పరిషత్తులు అధీనములో వున్నవారికి అందుతున్నవి. ఇక ఎరువుల విషయము పదేపదే వస్తున్నవి. రైతుకు కావలసిన ఎరువులు, పనిముట్లు, పరపతి సౌకర్యాలు కల్గించలేనపుడు, రైతుకు గిట్టుబాటు ధర ఏర్పాటు చేసే పరిస్థితి లేనపుడు రైతుకు ప్రోత్సాహం ఎట్లా వుంటుంది ?, రాజ్ కమిటీ సూచనలను దృష్టిలో పెట్టుకొని గ్రేడెడ్ టాక్సేషన్‌ని ప్రవేశపెడుతూ బిల్లును తీసుకు వచ్చినపుడే మా పార్టీ బలపరచగలుగుతుంది. కాని ఈ రకముగా వున్నవారిమీద, చిన్న రైతాంగము మీద ఒకే రకమైన పన్ను విధానము వుండడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము ఈ బిల్లును మా పార్టీ తరపున వ్యతిరేకిస్తూ దీనికి సవరణ తీసుకురావాలని కోరుతూ ముగిస్తున్నాను.

Mr. Speaker:-Now the Members may move their amendments.

Sri C. V. K. Rao:—Sir, I beg to move:

"That the Bill be circulated for the purpose of eliciting opinion thereon."

CLAUSE 2

Sri N. Venkataratnam:—Sir I beg to move:

In sub-clause (c) of Clause 2 delete the following:

which ordinarily supplies water for a period of less than eight months in a fasli year.

CLAUSE 3

Sri M. Omkar —Sir, I beg to move:

In sub-clause (1) of clause 3 add the following after the words "from the pattadar."

"who owns more than 5 acres."

Sri P. Janardhan Reddy:—Sir, I beg to move:

In sub-clause (1) of clause 3 for the words "one hundred per-cent" substitute the words "fifty per cent."

Sri P. Janardhan Reddy:—Sir, I beg to move.

Add the following at the end of sub-clause (2) of clause 3.

"Collection of additional land revenue will be collected after re-survey and settlement of the land."

CLAUSE 11

Sri N. Venkataratnam:—Sir, I beg to move:

Add the following at the end of Clause 11.

"Unless gross injustice is done either on question of law or fact."

Mr. Chairman:—Amendments moved.

శ్రీ పి. పుల్లారెడ్డి :— అధ్యక్షా, మాగాణి భూమిపైన ప్రభుత్వము పన్నును వసూలు చేస్తున్నది. ఇప్పుడు వసూలు చేసే పన్నుపైన సెంట్ పర్సెంటు అంటే డబుల్ చేయడము ఈ బిల్లులో నిర్దేశించబడినది. ఆంధ్ర ఏరియాలోను, తెలంగాణా ఏరియాలోను ఒకే రకమైన చట్టాలు లేనందువల్ల ఈ పన్నులో అక్కడకు ఇక్కడకు ఎంత వ్యత్యాసము వున్నది మనవిచేస్తాను. తక్కువ పంట పండించే రైతుకు ఎంత కష్టమవుతుంది అనేది మనవిచేస్తాను ఆంధ్ర ఏరియాలో ఏవరేజిన రూ. 18.44 పైసలు వసూలు చేస్తున్నారు. అదే విధంగా తెలంగాణాలో ఎకరానికి వెట్ అసెస్మెంటు రూ. 12 89 పైసలు.

శ్రీ కె. రంగదాసు :— వారు చెప్పే లెక్కలు ఏ చెరువు క్రింద భూములకు?

శ్రీ పి. పుల్లారెడ్డి :—నేను చెప్పే లెక్కలు నేను చెబుతున్నాను వినండి. తప్పు వుంటే తరువాత చెప్పండి.

శ్రీ కె రంగదాసు :—ఆ అసెస్‌మెంటు ఎక్కడ వుంది తెలంగాణా మొత్తముమీద అంటున్నారా ? లేక ప్రాజక్టుల క్రింద భూములకు అంటున్నారా ?

శ్రీ పి. పుల్లారెడ్డి :—తెలంగాణాలో కొన్నిచోట్ల ఎక్కువగా వుంది. కొన్నిచోట్ల తక్కువగా వుంది. ఏవరేజ్‌న మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రంగదాసు :—ఇంత తక్కువ పన్ను కుంటల క్రింద కూడ లేదు

శ్రీ పి. పుల్లారెడ్డి :—ఈ ఫిగర్స్ కరెక్టు అని మనవిచేస్తున్నాను ప్రాజక్టుల క్రింద వున్న భూములకే వెట్ అసెస్‌మెంటు వసూలు చేస్తారు. అగ్రగేట్‌ని ఆంధ్ర ఏరియాలో రూ 13.44 పైసలు ఎకరానికి, తెలంగాణాలో రూ. 12.89 పైసలు వుంది. ఆంధ్ర తెలంగాణా వ్యత్యాసము ఆలోచించక స్టేటు మొత్తముమీద అగ్రగేట్ ఆలోచిస్తే రూ. 13.42 పైసలు అవుతుందని మనవిచేస్తున్నాను

అయితే ఈ బిల్లు ప్రకారం వంద పర్సెంటు ఎక్కువ చేయడం జరుగుతున్నది అంటే డబుల్ చేయడం జరుగుతున్నదని మనవిచేస్తునాను ఆంధ్ర ఏరియాలో 28-88 ఎగ్రిగేట్ అవుతుంది, తెలంగాణాలో 24-84 ఎగ్రిగేట్ అవుతుంది. అంటే 25-75 ఇంపాక్టు వుంటుంది. పరిసర స్టేట్స్‌తో పోలిస్తే ఇది ఎక్కువగా లేదని, ఇంచుమించు సమానంగా వుందని మనవిచేస్తున్నాను. గుజరాత్‌లో 24 నుండి 33 రూపాయలు వుంది. మహారాష్ట్రలో 15 నుండి మొదలవుతున్నది. కర్నాటకలో ఇప్పుడు 20 రూపాయలు వుంది. మద్రాసులో 16 నుండి 20 రూపాయల వరకూ వుంది. కనుక మన పరిసర రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఎసెస్‌మెంటు ఇంపాక్టు రైతులమీద ఎక్కువగా లేదని మనవిచేస్తున్నాను. ఎకరానికి 13-42 పైసలు యావరేజ్‌గా వున్నదానిని డబుల్ చేస్తే 2[illegible]-78 పైసలు ఇంపాక్టు ఎంత వుంటుందంటే తరిపై ఎంత వసూలు చేస్తున్నారో అంతకు డబుల్ వుంటుంది. తరి భూములపై రెవెన్యూ డిపార్టుమెంటులో వున్న ఫిగర్స్‌బట్టి 4 కోట్లు వసూలు చేస్తున్నారని మనవిచేస్తున్నాను. నాలుగు కోట్లను డబుల్ చేస్తే ఇంకో నాలుగు కోట్ల ఇంపాక్టు మన రైతులమీద వుంటుంది, ప్రభుత్వానికి నాలుగు కోట్ల రూపాయలు వస్తుందని మనవిచేస్తున్నాను ఈ ఇంపాక్టు ఏ రైతులమీద వుంటుందనేది రెండు సెక్షన్స్‌లో క్లియర్‌గా చెప్పబడింది. మొత్తం బేసిస్ ఆఫ్ ఎసెస్‌మెంట్ వ్యక్తిబట్టి కాని, భూమిబట్టి కాని, హోల్డింగ్‌బట్టి కాని లేదు, ఇదంతా డ్యురేషన్ ఆఫ్ వాటర్‌బట్టి వుంటుంది తరి ఎలా పండుతుందంటే సక్రమంగా నీరు ఇస్తే అయిదారు మాసాలలో వరి పండుతుంది. 8 మాసాలు నీరు ఇస్తే పెరినియల్ క్రాప్ వస్తుంది. కనీసం 8 మాసాలు నీరు ఇవ్వగల్గిన శక్తిగల్గిన ఏ ప్రాజెక్టు క్రింద భూమి వున్నా దానికి ఇది వర్తిస్తుందని మనవిచేస్తున్నాను. గవర్నమెంట్ సోర్స్ ఆఫ్ ఇరిగేషన్‌కు క్లియర్ డెఫినిషన్ ఇవ్వబడింది. "Government source of irrigation means any source of irrigation which is owned or controlled by the Government or constructed or 1-00 p. m.

maintained by them but does not include rain-fed tank which ordinarily supplies water for a period of less than 8 months........" కృష్ణ, తుంగభద్ర, గోదావరి మొదలైన పెద్దపెద్ద జీవనదులు వున్నాయి. వాటిపై బ్రహ్మాండమైన ప్రాజెక్టులు కట్టి నీరు ఇస్తున్నారు. ఆ నీరు ఆగిపోతుంది, నిలిచి పోతుంది అనేది లేదు, సప్లయి కాదు అనేదిలేదు. అన్‌ఫోర్‌సీన్ పరిస్థితులు వచ్చి నీరు ఎండిపోయి, నీరు సప్లయి లేని పరిస్థితులు వస్తే రెమిషన్ ఇవ్వటానికి క్లాజు వుంది. 8 మాసాలకంటే తక్కువవుండే భూములకు వర్తించదు. మహబూబ్ నగర్ జిల్లాలో రాజోలిబండ, కోయిలసాగర్, ఊకచెట్టివాగు క్రింద వున్న భూములకు మాత్రం వర్తిస్తుంది కాని మిగిలిన భూములకు వర్తించదు అన్నారు.

శ్రీ కె. రంగదాస్ :— ఆ హామీని మీరు ఇస్తారా ?

శ్రీ పి. పుల్లారెడ్డి :—హామీ కావాలంటే మంత్రిగారు ఇస్తారు. రంగదాసు గారు అనవసరంగా నన్ను మంత్రి అనుకొని హామీ అడుగుతున్నారు.

శ్రీ కె. రంగదాసు :— మీరు ఎన్ని అబద్ధాలు చెప్పినా మంత్రి కాలేరు. ఈ ప్రోవిజన్ క్రింద తప్ప ఇంకేమీ రావని గవర్నమెంటు నుంచి హామీ ఇప్పించండి.

శ్రీ పి. పుల్లారెడ్డి :— అధ్యక్షా, నాకు తోచిన విషయాలు చెబుతున్నాను. రంగదాసుగారు అభ్యంతరంపెట్టకూడదని మనవిచేస్తున్నాను. వెట్‌లాండ్ అంటేఏమిటి? "Wet land" means land registered as wet, single crop wet, or double crop wet or compounded double crop wet or special rate wet land in the land revenue accounts of the Government or assessed as such but does not include a wet land which is registered in the land revenue accounts of the Government as being irrigated under any well, spring channel, etc. అంటే ఇది కొన్ని భూములకు వర్తిస్తుందని చాలా క్లియర్‌గా చెప్పబడింది. ఏవైతే 8 మాసాలు ఎస్యూర్డ్ వాటర్ సప్లయి కలిగి వున్నవో ఆ భూములకు మాత్రమే వర్తిస్తుంది. ఫలానా ఫలానా ప్రాజెక్టుల క్రింద 8 మాసాలు నీరు వుంటుందని గవర్నమెంటు గెజిట్ నోటిఫికేషన్ చేస్తారు. ఒకవేళ ఆ నోటిఫికేషన్‌లో పొరపాటు వుంటే కలెక్టరు, రెవెన్యూబోర్డు విచారణ చేసి రివైజ్ చేసి వెట్ రేట్ చేసే ప్రొవిజన్స్ కూడా వున్నాయని మనవిచేస్తున్నాను. 1967 లో మనం వెట్ ఎసెస్‌మెంట్ రివైజ్ చేశాము దాని ప్రకారం స్టేట్ యావరేజ్ 13.42 పైసలు వుంది. ఇన్ క్వాంటిటి లెక్కచేస్తే నాలుగోవంతు క్వింటాల్ ప్యాడి అవుతుంది. అది ఈరోజు ధరకు చూస్తే 27, 50 పైసలకు సరిపోతుంది. ఇన్ క్యాష్ వసూలు చేయకుండా ఇన్‌కైండ్ వసూలు చేస్తే 67లో నాలుగోవంతు క్వింటాల్‌కు ఈనాటిది సరిపోతుందని మనవిచేస్తున్నాను. టాక్స్ ఇంపాక్టు అధికంగా వుంది. ఆ రోజు నాలుగోవంతు వడ్లు ఇస్తే ఈనాడు అంతే అవుతున్నదని. వాటిపై ఇంపాక్టు పడదని చెబుతున్నాను. అపోజిషన్ మెంబర్సు ఏదో చెప్పాలని చెప్పారు కాని ఏమీలేదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి : - అధ్యక్షా, పుల్లారెడ్డిగారు మాట్లాడిన తరువాత తప్పకుండా మాట్లాడాలనే అభిప్రాయం కలిగినది. వారు తప్పుడు అంకెలు చెప్పారు. ముఖ్యమంత్రిగారు సభలో లేనప్పుడు వారు ఇంత పెయిన్స్ ఎందుకు తీసుకున్నారో.

తెలియకుండా వుంది. గవర్నమెంట్ సోర్సెస్ డిఫైన్ చేశారు పేజి 14 ఎక్స్ప్లనేషన్ రెండులో The expression 'irrigated' means irrigated from any source whether Government or private— అని వుంది. అన్నీ తప్పుల బొంతగా చిత్రించడం వారికి చిన్నప్పటినుండి అలవాటుగా తోస్తున్నది. అది చాలా పొరపాటు. ప్రైవేటు సోర్స్‌కు ప్రభుత్వ సోర్స్‌కు ఒకే టాక్స్ 1-10 p.m. వేయడం జరుగుతున్నది. దానికి వున్న సైంటిఫిక్ బేసిస్ ఏమిటో అర్థం కాకుండా వుంది పుల్లారెడ్డిగారు పావు క్వింటాలు 67 లో యిచ్చింది యిస్తే సరిపోతుంది అన్నారు. నేను ఛాలెంజి చేసి చెబుతున్నాను. జపాన్‌లో ఒక శేరు ధాన్యానికి అయిదు శేర్ల ఫర్టిలైజరు దొరుకుతుంది. ఈ దేశములో ఏమి దొరుకుతుంది? దుబ్బుధూళి దొరుకుతుంది. ఏదోమిస్మరీజం చేసి చెబుతారు.

శ్రీ పి. నర్సారెడ్డి :—కమర్శియల్ క్రాప్స్‌కు డిఫినిషన్ చెబుతూ యిది దేనికి తెస్తున్నారు, కరీంనగరమువారు అందరు తెలివైనవారు వుంటారు.

శ్రీ బి. యెల్లారెడ్డి :—అది అందరికి వర్తిస్తుందా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—పోతే దీనికి ఐడియాలాజికల్ బేసిస్ ఏమీ లేదు. సైంటిఫిక్ బేసిస్ అంతకంటే లేదు. నాగిరెడ్డిగారు రాములుగారు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తీర్మానము ప్రకారము 5 ఎకరాల లోపు వుండేవారి మీద టాక్స్ వేయకూడదు. యు. పి. లో బహుగుణ టాక్స్ వేస్తే అక్కడ దానికి సంబంధించిన మినిస్టరు రాజీనామా యిచ్చాడు. ఐడియాలాజికల్ బేసిస్ వున్న నాయకత్వములో అలా వుంటుంది యిక్కడ ఎన్ని టాక్సులు వేసినా వేయాలి వేయాలి అంటున్నారు. ప్రజలు ఏమి అంటున్నారు, పార్టీ ఏమి అంటున్నది అనే ఆలోచించే నాయకత్వం మన ఆంధ్ర దేశానికి దిక్కు లేకుండాపోతున్నది నారాయణరెడ్డిగారు చెప్పారు. ఇక్కడ మనము పాసు చేయలేదు, ఆర్డినెన్సు వచ్చిందని అప్పుడే అక్కడ టాక్సులు వసూలు చేస్తున్నారు. తహసిల్దారు లిస్టు తయారు చేయాలి, చావిట్లో పెట్టాలి. రైతులు అపీలు చేసుకుంటారు. అవి అన్ని చేయకుండానే వెంటనే వారినుండి గోళ్ళూడగొట్టి వసూలు చేస్తున్నారు. రెవిన్యూ మినిస్టరుగారికి తెలుసు. స్నాప్ పోల్ లేనేలేదు. యింత తొందరపడి ఎందుకు వసూలు చేస్తున్నారో అర్థము కావడం లేదు. శ్రీరాములుగారు పబ్లిక్ సెక్టరులో కోఆపరేటివ్ సెక్టరులో డబ్బు ఎట్లా దుర్వినియోగము అవుతున్నదో చెప్పారు. పబ్లిక్ నుండి యివి అన్ని కలక్టు చేసి దుర్వినియోగము చేయడానికా అని సవాలు చేస్తున్నాను. ఇంకా రెండు ఏండ్లకు వచ్చే ఎలక్షన్స్ కొరకు యిప్పుడే జమ చేసుకుంటున్నారా? చాలా పొరపాటు. నెల్లూరు జిల్లాలో గూడూరులో ఏలూరు ట్యాంక్ వుంది. ఆరున్నర మైళ్ళ పొడవు వుంది. 9 స్లూయిస్ వున్నవి. 1270 ఎకరాల కాస్తు అవుతుంది. దానికి 1946 లో, 56 లో, 61 లో, 69 లో, 73 లో బ్రీచెస్ వచ్చినవి. వాటిని బాగు చేయడానికి 4 లక్షలు ఖర్చుపెట్టారు ప్రతి సంవత్సరం రిమిషన్ దొరుకుతుంది. అది మేజరు ట్యాంకు క్రింద వస్తుంది దాని సోర్స్ ఎక్కడ? వారి దగ్గర సోర్సెస్ లిస్టు లేదు! తెలంగాణాలోని ప్రికేరియస్ సోర్సెస్ లిస్టు ఎక్కడ వుంది?

వారివద్ద లిస్టు లేనిదే టాక్సు వసూలు చేస్తున్నారు, వంద శాతం పెంచడములో ఏ మాత్రం న్యాయం లేదు. ఆల్ యిండియాలో స్టడీ జరిగింది, రాజ్ కమిటీ రిపోర్టు వచ్చింది, అందరు పార్టీ నాయకులతో మాట్లాడడం జరిగింది. గ్రేడెడ్ సిస్టం ఒప్పుకుంటే బాగుండేది. చిన్న రైతులను పెద్ద రైతులను చూడడంలేదు, సోషలిజం అని జపం మాత్రం చేస్తున్నారు, ఏ మంత్రిని చూసినా సోషలిజం అంటాడు. ఎక్కడ వుంది సోషలిజం? ఈ ఫార్స్ ఎందుకు? ఆర్డినెన్సు ఎందుకు తెచ్చారు? యిది ఫాసిస్టు రాజ్యంగా మారిపోతున్నది. శ్రీరాములుగారు తెచ్చిన రెజొల్యూషన్‌ను బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ యం. వి. సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల): —అధ్యక్షా, ఈ ఎడిషనల్ ల్యాండ్ ఎసెస్‌మెంటు శరి భూములపైన వేయడం సమంజసమైనటువంటిది. కారణం ఏమంటే పన్నుల విధానము ద్వారా దేశములో అభివృద్ధికరమైనటువంటి పనులు కొనసాగుతున్నటువంటి సందర్భములో ఏ సెక్టారుకు చెందిన ప్రజలైతే దీని మూలంగా ప్రతిఫలం పొందుతున్నారో వారు ఆ పన్నులు భరించడం అనేది న్యాయంగా వుంటుందని అభిప్రాయపడుతున్నాను. ఈ పన్నుల విధానము కూడా నిర్దాక్షిణ్యంగా లేదని మనవిచేస్తున్నాను. కారణం ఏమంటే సంపూర్ణంగా సంవత్సరము పొడుగునా నీటి పారుదల సౌకర్యాలు వున్నటువంటి భూములపైన మాత్రమే నూటికి నూరుపాళ్లు విధించడం జరుగుతున్నది. రెండవ కేటగరీ దానిలో 50 శాతం విధించాలని, అంతకు తక్కువ వుండే ప్రాంతాలలో 30 శాతం మాత్రం విధించాలని చెబుతున్నాను. మరి క్షామ ప్రాంతాలలో సక్రమంగా నీటి పారుదల లేనటువంటి ప్రాంతాలలో సంపూర్ణంగా మినహాయించాలని, యీ విధంగా ఔదార్యమైన పద్ధతిలో విధించుతూ పోతే సంపూర్ణంగా బలపరచవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. దేశములో అనేక సెక్టర్సుమీద విధించినటువంటి పన్నులతో పోల్చిచూస్తే వ్యవసాయ రంగములో విధించినటువంటి పన్నుల విధానము అన్నింటికంటే తక్కువగా వుందని కేంద్ర ప్రభుత్వముచేత నియమించబడిన రాజ్ కమీషన్ నివేదికనుబట్టి స్పష్టంగా తెలుస్తున్నది. నీటి పారుదల వసతులు కల్పించిన ప్రాంతాలలో విధించిన పన్నులు చెల్లించడానికి రైతులు ఏ మాత్రం సంకోచించరు, ఏ మాత్రము బాధపడరు. వారికి ఏమి ఆవేదన లేదని రైతుగా నేను మనవి చేస్తున్నాను. భూమిని అభివృద్ధి చేసుకోవాలని తమ ధనమును వినియోగించి ఎంతో శ్రమపడేది ఆలోచిస్తే యిది ఎక్నామికల్‌గా వుంటుంది. ప్రభుత్వం నీటి పారుదల సౌకర్యం కల్పిస్తున్నప్పుడు యిది వారికి ఎంతో స్వల్ప రేటుకు గిట్టినట్లు అవుతుంది. వారే డబ్బు ఖర్చు పెట్టుకొని ఎస్యూర్డు వాటరు సప్లయి చేసుకోవాలంటే సాధ్యం అయ్యేది గాదని అనుభవపూర్వకంగా చెబుతున్నాను. ఎకరానికి వేయి, రెండు వేలు ఖర్చు పెట్టి బావులు త్రవ్వుకొని యిరిగేషన్ చేసుకోవాలని చూస్తుంటే ఏవో వరదలు వచ్చి ఆ బావులు పూడిపోయి నానారకాలైన బాధలకు రైతులు లోను అవుతున్నారు. అలాంటి సందర్భములో ప్రభుత్వముచేతనే ఎస్యూర్డు వాటరు సప్లయి వున్నట్టి సందర్భములో యిది విధించడములో నష్టం గాని కష్టం గాని లేదని మనవిచేస్తున్నాను. అన్‌ఎక్నామికల్ హోల్డింగ్సుకు, ఆర్థికంగా స్వయంపోషకత్వం లేనటువంటి రెండు

ఎకరాలు మూడు ఎకరాలకు మినహాయించడములో న్యాయం ఎంతైనా వుంది. అన్ని మినహాయించినట్లయితే అసలు ప్రభుత్వానికి రెవిన్యూ రాదు, ప్రస్తుతం 4 కోట్లు విధించబడింది దానిని రెండింతలు చేస్తే 8 కోట్లు అవుతుంది. ఈ 8 కోట్లను తగ్గించనవసరము లేకుండా ఒక సూచన చేస్తున్నాను. ఒక స్లాబ్ సిస్టం పెట్టండి. స్వయంపోషకత్వం లేనటువంటి పేద రైతుల మీద తక్కువగా విధిస్తూ హెచ్చుగా వున్నవారి మీద ఎక్కువగా విధిస్తూ, ఆ విధంగా గ్రేడెడ్ పద్ధతిలో విధించడం న్యాయసమ్మతంగా వుంటుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, నేను యీ రిజల్యూషను సపోర్టు 1.20 p.m చేస్తున్నాను. ప్రభుత్వమునకు ఏమీ కష్టంగా ఉన్నట్లుగా లేదు. ఇంతమంది మాట్లాడినప్పటికి ప్రభుత్వముకు ఏమీ అనిపించడం లేదు. వోట్లు అడగడానికి ప్రజలముందుకువెళ్లినప్పుడు యీ కాంగ్రెసు నాయకులు టాక్సులువేయము ఏమీ వేయము అంటూ చెబుతారు. యీ హవుస్ లోకి రాగానే ఆ వాగ్దానాలన్నీ మరచిపోతారు. యీ విధానం చూస్తుంటే నాకు ఒక కథ జ్ఞాపకంవస్తోంది. ఒకప్పుడు ఒక ఋషి కన్యను ఒక రాజు ప్రేమించాడు. ఆ రాజుపేరు జ్ఞాపకంలేదు. దుష్యంతుడు అనుకుంటాను. ఆమె తండ్రి ఇంటి వద్దలేరు. అప్పుడు వారు ఇద్దరూ గాంధర్వవివాహము చేసుకున్నారు. ఆ రాజు తనరాజ్యముకు పోతుంటె భార్యకూడా వెంటవస్తానంది. అప్పుడు ఆ రాజు మా రాజలాంచనాలతో మా రాజ్యానికి తీసుకునివెడతాను తరువాత అన్నాడు. ఆమెకు ఒక బిడ్డకూడా కలిగాడు. ఎంతకూ ఆ రాజు రాకపోయే సరికి ఆమె కుమారుని వెంటపెట్టుకుని ఆ రాజ్యానికి పోయింది. అప్పుడు నేను ఫలానా అని రాజుకు చెబితే ఆ రాజు నాకు జ్ఞాపకంలేదు అన్నాడు. మన కాంగ్రెసునాయకుల పద్ధతిఅలాగ ఉంది. వోటు కావలసివచ్చినప్పుడు చెప్పిన మాటలన్నీ ఇక్కడకు రాగానే మరచిపోతారు. వోట్లు కావలసినప్పుడు మాత్రము ప్రజలను బుజ్జగిస్తారు, డబ్బులిస్తారు, తరువాత ఏమీచేయరు వీరిని డిసీవర్స్ అని వాడినా తక్కువే. న్యాయం, దయ అనేవివుండాలి. తెలంగాణా సంగతి తమకు తెలుసు. మంత్రికూడా తెలంగాణా వారే. మా స్థితిగతులు వారికి బాగాతెలుసు. మాకు పెద్ద ప్రాజెక్టులు లేవు. బావులపయి , చెరువులపయి వ్యవసాయము ఆధారపడి ఉంది. ఆ చెరువులు బావులుకూడా ఎండిపోతూంటాయి తహశీలుదారు ఫోర్సుగా వసూలుచేస్తున్నారు. ఆర్డర్సు ఉన్నాయని అంటున్నారు. ఎలాగ ఆర్డర్సు వారికి వసూలుచేయమని ఇచ్చారో తెలియదు. ఎడ్లను, పసువులను అమ్మించి డబ్బులు పేదలనుంచి వసూలుచేస్తున్నట్లుగా పేదలు నాతో చెప్పారు అన్యాయాలు చేస్తున్నారు. జాయింటుసెలక్టుకమిటీకి ఇది పంపించారు రిపోర్టువచ్చి తరువాత ఇది చూడవచ్చు ననిచెప్పారు. పేదలపయిన మాత్రము ఏమి భారము వేయవద్దు. ఉన్నవారిపయిన వేయండి. సేల్సుటాక్సు డిపార్టుమెంటువారు లక్షల డబ్బు సంపాదించుకున్నారు. కల్లుపయిన ఒక్కొక్క ఎక్సయిజు పోలీసు అధికారి లక్షలు అర్జించారు వారిని ఏమీ చేయడంలేదు. ఊరికే పెద్ద ఉపన్యాలిస్తారు. అయిదెకరాలవారికి ఏమీ లేదంటారు. అది దొంగమాట. ఇక్కడున్న మన కాంగ్రెసునాయకులు అక్కడ కేంద్రం కూడా దొంగమాటలు చెబుతున్నారు.

శ్రీ జె. వెంగళరావు:— మనిషిని బట్టిఆలాగ కనిపిస్తుంది. దొంగమాటలు చెప్పేవారికి దొంగమాటలుగానే కనిపిస్తాయి.

శ్రీమతి జె ఈశ్వరీబాయి: - గరీబీ హటావో అంటారు. యీనాడు చౌక డిపోలలో - బియ్యంలేవు ఎలక్షన్సు వస్తాయని ఇప్పటినుంచే కాంగ్రెసు వారు డబ్బులు పోగుచేస్తున్నారు. ఆ డబ్బు బ్లాక్ మార్కెటీర్సు నుంచి దొంగవ్యాపారుల నుంచి వసూలు చేస్తారు కాబట్టి వారిని ఏమీ అనరు. ముఖ్యమంత్రిగారు నేను చెప్పిన కథ వినలేదు ఇప్పుడేవచ్చారు.

శ్రీ జె. వెంగళరావు:— నేను విన్నాను, అసలు విషయం చెప్పండి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి: — టాక్సు వేయండి. అభ్యంతరంలేదు. ధనవంతుల పయిన వేయండి. చిన్న వారిపయిన రెండు, మూడు ఎకరాలు సాగుచేసుకుంటున్న వారి పయిన టాక్సు వేయడం బాగుండలేదు ఉన్న వారి నుంచి వసూలు చేయండి మేము కూడా సహకారం ఇస్తాము.

శ్రీ పి శ్రీరామమూర్తి:— అధ్యక్షా, యీ లాండు రెవిన్యు అడిషనల్ వెట్ అసెస్‌మెంటు తాలూకు బిల్లు ప్రతిపాదించారు. రయితుకు తీరని అన్యాయం జరుగుతుంది రయితుకు కావలసిన సదుపాయాలు ఏమీ చేయడంలేదు. ఎరువుల విషయంలో మాటికి 200 శాతము 74-75లో మన ప్రభుత్వం వారు పెంచారు. 19వ శతాబ్దంలో తయారు చేసిన రికార్డుచూస్తే రెవిన్యు రికార్డులలో ఉన్నవి ఆలోచించాలి రయితులకు పాస్ పుస్తకాలు ఇస్తామని వాగ్దానాలుచేశారు, రెవిన్యు మంత్రిగారు చాలా చెప్పారు అప్పుడు ఆ పాస్ బుక్కు సదుపాయంకూడా ఇప్పటివరకూ లేదు. బ్లాక్‌మార్కెటీర్సు అవినీతి పరులు రయితు చాలా బాగా ఉన్నాడని స్లోగన్సు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశంవల్ల ఇది ఇప్పుడు తీసుకువచ్చారు పరులు అభివృద్ధి చేసి మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని పోవాలి. టాక్సులు బస్సుల పయిన ఎంటర్‌టయిన్‌మెంటు పయిన వేశారంటే అది న్యాయము, కాని రయితుకు ఫెసిలిటీస్ ఏమీ చేయకుండా రైతుపయిన భారంవేయడం మంచిది కాదు. ఆక్టులో చెప్పారు. చెరువుల క్రింద ఉన్నవాటికి ఎనిమిది నెలలు నీరు సప్లయి చేసిన వాటికే అన్నారు. మన ప్రభుత్వం వచ్చి 28 సంవత్సరాలయింది. మా శ్రీకాకుళం జిల్లాలో 25 వేల టాంకులు ఉన్నాయి, వెయ్యి టాంకులకు కూడా రెస్టోరేషను కాలేదు. ఎనిమిది మాసములు నీరు సప్లయిచేయగల బావులున్నాయి. ఎనిమిది మాసములు వాటరు సప్లయిచేస్తున్నవి ఉన్నాయి.

శ్రీ జె. వెంగళరావు:— నీరు ఇచ్చే చెరువులు లేవు. శ్రీకాకుళం జిల్లాకు టాక్సు పడనివాడివి నీవు ఎందుకుఆలాగ చెబుతావు

శ్రీ పి. శ్రీరామమూర్తి:— జనరల్ గా చెబుతున్నాను.

శ్రీ ఎ. శ్రీరాములు:— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, ఇక్కడున్న సభ్యులు ఒక కానిస్టిట్యుయన్సి వారేనా లేక రాష్ట్రంమొత్తం అంతానా?

శ్రీ జె. వెంగళరావు:— ఎనిమిది మాసములు నీరు ఉందంటున్నారు, ఒక నాగావళి నారాయణపురం చెరువులకే పడుతుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డరు సర్. ముఖ్యమంత్రి గారు నీకు అది అన్వేషిస్తుందా అంటున్నారు. నీవు నీవు అని సంబోధించడం సభా గౌరవానికి భంగం కాదా? 1-30 p.m.

శ్రీ జె. వెంగళరావు:— ఆయనకు నాకు ఉన్న పరిచయాన్నిబట్టి నేను ఆ విధంగా అంటిని.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:— మీ ఇద్దరికి పరిచయం ఉంటే సభ బయట మాట్లాడుకోవాలి కాని సభలో ఆ విధంగా సంబోధించడం మంచిది కాదు.

Mr. Chairman:— The House now stands adjourned to meet again at 8.30 A.M. to-morrow.

(The House then adjourned to meet at 8-30 A.M. on Thursday, the 6th February, 1975) 1-33 p.m.